# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

**విలేకరులు కావలెను**

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 349, | పేజీలు -12 | గురువారం - 23 - అక్టోబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## భారీ వర్షాలతో తమిళనాడు అతలాకుతలం.. ఇద్దరు మహిళలు మృతి.. ఏపీలో ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్



బంగాళాఖాతంలో అల్పపీడనం..

తమిళనాడు, దక్షిణ ఏపీకి రెడ్ అలర్ట్

కడలూరులో భారీ వర్షాలకు ఇల్లు కూలి ఇద్దరు మహిళల మృతి

సహాయక చర్యలపై సీఎం స్టాలిన్ సమీక్ష, ప్రత్యేక అధికారుల నియామకం

## కూరుకుపోయిన హెలికాప్టర్.. ద్రౌపది ముర్ముకు తప్పిన ప్రమాదం..



కేరళ పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ప్రమాదం

కొచ్చి స్టేడియంలో బురదలో కూరుకుపోయిన హెలికాప్టర్

నాలుగు రోజుల పర్యటనలో భాగంగా జరిగిన ఘటన

అతి కష్టం మీద పక్కకు నెట్టిన భద్రతా సిబ్బంది

శబరిమల దర్శనానికి వెళ్తుండగా ఘటన

ఢిల్లీ: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కేరళ పర్యటనలో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది.

## దీపావళి ఎఫెక్ట్: ఢిల్లీని కమ్మేసిన విషపు పొగ.. ఊపిరాడక ఉక్కిరిబిక్కిరి!

దీపావళి తర్వాత ఢిల్లీని కమ్మేసిన దట్టమైన పొగమంచు



'చాలా ప్రమాదకరం' కేటగిరీకి పడిపోయిన వాయు నాణ్యత

ఢిల్లీ: దీపావళి పండగ ముగిసి రెండు రోజులు గడిచినా, దాని ప్రభావం దేశ రాజధాని ఢిల్లీని ఇంకా వీడలేదు. నగరాన్ని దట్టమైన పొగమంచు కప్పేయడంతో ప్రజలు ఊపిరి పీల్చుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.




## స్థానిక ఎన్నికల్లో 30 ఏళ్ల నిబంధనకు స్వస్తి.. ఇద్దరు పిల్లల నిబంధన రద్దుకు రంగం సిద్ధం

స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపునకు వేగంగా అడుగులు

నేటి కేబినెట్ సమావేశంలో తుది నిర్ణయానికి అవకాశం

ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణ చేయనున్న తెలంగాణ ప్రభుత్వం

గవర్నర్ ఆమోదిస్తే రానున్న పంచాయతీ ఎన్నికల్లోనే అమలు

## జూబ్లీహిల్స్ కోసం బీజేపీ భారీ వ్యూహం.. ప్రచారానికి కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి!

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బీజేపీ ప్రత్యేక దృష్టి
- 40 మందితో స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల
- ప్రచార బరిలోకి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్
- రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ కూడా ప్రచారానికి
- జాబితాలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్
- పొరుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులకు కూడా చోటు



హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికను భారతీయ జనతా పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఎన్నికల ప్రచారం కోసం ఏకంగా 40 మందితో కూడిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసి, తమ పూర్తిస్థాయి శక్తిని ప్రదర్శించేందుకు సిద్ధమైంది. ఈ జాబితాలో కేంద్ర మంత్రులు, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి సహా పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి అగ్రనేతలకు చోటు కల్పించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ప్రిస్టేజియస్..

## ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి కావాల్సిందే

## డెడ్ లైన్ పెట్టిన రేవంత్

- ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై ముఖ్యమంత్రి గారు ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్ష
- నిర్మాణాలపై 24×7 ఆ అధికారి పర్యవేక్షించేలా పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించారు
- అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలి
- వచ్చే జూన్ నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు
- ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



హైదరాబాద్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై ముఖ్యమంత్రి గారు ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలని, ఇందుకు సంబంధించి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలనిఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో మిగతా..2లో

## తేజస్వి యాదవ్‌కు కాంగ్రెస్ జై?.. బీహార్ రాజకీయాల్లో కీలక పరిణామం

- బీహార్ మహాకూటమిలో సీట్ల పంపకాలపై తీవ్ర వివాదం
- మిత్రపక్షాల మధ్య స్నేహపూర్వక పోటీ తప్పదనే ఆందోళన
- విభేదాల పరిష్కారానికి రంగంలోకి కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గెహ్లాత్
- ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌తో గెహ్లాత్ కీలక చర్చలు

ఢిల్లీ: బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతిపక్ష 'మహాకూటమి'లో సంక్షోభం ముదిరింది. కీలక మిత్రపక్షాలైన కాంగ్రెస్, రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) మధ్య సీట్ల పంపకాల వివాదం తీవ్రస్థాయికి చేరడంతో, పరిస్థితిని చక్కదిద్దేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం రంగంలోకి దిగింది.





## చెక్ పోస్టులను తక్షణం మూసివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ

## రంగంలోకి దిగిన కేసీఆర్... నేడు ముఖ్య నేతలతో కీలక సమావేశం



- జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై దృష్టి సారించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- నేడు ఫామ్‌హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం
- ఎన్నికల ప్రచారంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్న గులాబీ బాస్
- సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ పట్టుదల
- క్షేత్రస్థాయిలో కేసీఆర్ ప్రచారంపై కొనసాగుతున్న సందిగ్ధత

## స్పోర్ట్స్ హబ్ దిశగా ఏపీ.. ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ సంస్థతో మంత్రి లోకేశ్ భేటీ



బ్రిస్బేన్‌లో పాపులస్ సంస్థ ప్రతినిధులతో మంత్రి నారా లోకేశ్ భేటీ

ఏపీని స్పోర్ట్స్ హబ్‌గా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్న లోకేశ్

ప్రపంచ ప్రఖ్యాత స్టేడియాల నిర్మాణంలో పాపులస్ సంస్థకు ప్రత్యేక గుర్తింపు

# ఏపీలో జీతాలు,పెన్షన్లపై ఆర్థిక శాఖ కీలక ఆదేశం

## -డీఏ జీవో సవరణ వేళ..!

- ఏపీలో ఉద్యోగులు, పెన్షనర్లకు ఒక డీఏ బకాయిల్ని విడుదల చేస్తూ ప్రభుత్వం తాజాగా నిర్ణయం
- జనవరి 1 నుంచి వర్తింపచేస్తూ తాజాగా ఉత్తర్వులు
- ఆర్థికశాఖ ట్రెజరీలకు మరో ఉత్తర్వు జారీ చేసింది






అమరావతి: ఏపీలో ఉద్యోగులు, పెన్షనర్లకు ఒక డీఏ బకాయిల్ని విడుదల చేస్తూ ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. దీన్ని గతేడాది జనవరి 1 నుంచి వర్తింపచేస్తూ తాజాగా ఉత్తర్వులు కూడా ఇచ్చింది. డీఏ బకాయిల్ని రిటైర్మెంట్ తర్వాత ఇచ్చే ప్రయోజనాలతో కలిపి ఇచ్చేలా జీవో జారీ చేసింది. దీనిపై ఉద్యోగుల నుంచి అభ్యంతరాలు రావడంతో జీవోలో మార్పులు చేసి మరో కొత్త జీవో జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆర్థికశాఖ ట్రెజరీలకు మరో ఉత్తర్వు జారీ చేసింది. తాజాగా ప్రభుత్వం రిటైర్ మెంట్ సమయంలో డీఏ బకాయిలు చెల్లించాలని ఇచ్చిన ఉత్తర్వుల స్థానంలో సవరించిన జీవో ఇచ్చారు. ఇందులో డీఏ బకాయిల్లో 10 శాతం వచ్చే ఏడాది ఏప్రిల్ లో చెల్లిస్తామని, మిగిలిన 90 శాతం బకాయిలు 3 వాయిదాల్లో చెల్లిస్తామని ఇందులో హామీ ఇచ్చింది. అలాగే ఓపీఎస్ ఉద్యోగుల డీఏ బకాయిల్ని జీపీఎఫ్ ఖాతాకు జమ చేయాలని, సీపీఎస్, పీటీడీ ఉద్యోగులకు 90 శాతం బకాయిలు నగదు రూపంలో ఇస్తామని తెలిపింది.

## ఉగ్రవాదంపై కలిసి పోరాడదాం ట్రంప్‌కు ప్రధాని మోదీ జవాబు



- వైట్‌హౌస్‌లో దీపావళి వేడుకలు జరిపిన ట్రంప్
- ప్రధాని మోదీతో ఫోన్‌లో మాట్లాడానన్న అమెరికా అధ్యక్షుడు
- రష్యా నుంచి చమురు కొనుగోళ్లు తగ్గిస్తామని మోదీ హామీ ఇచ్చారని వెల్లడి
- భారత్-పాక్ యుద్ధాన్ని ఆపింది తానేనని మరోసారి వ్యాఖ్య

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీతో తాను ఫోన్‌లో మాట్లాడానని, పలు కీలక అంశాలపై ఆయన హామీ ఇచ్చారని ట్రంప్ ప్రకటించగా,

## ఏపీకి వాయుగుండం ముప్పు... అతి భారీ వర్షాల నేపథ్యంలో హోంమంత్రి అనిత కీలక హెచ్చరిక



- వాయుగుండంగా మారనున్న తీవ్ర అల్పపీడనం
- దక్షిణ కోస్తా, రాయలసీమకు అతి భారీ వర్షాల హెచ్చరిక
- అధికారులతో హోంమంత్రి వంగలపూడి అనిత ఉన్నతస్థాయి సమీక్ష

## భారీ వర్షాలతో తమిళనాడు అతలాకుతలం.. ఇద్దరు మహిళలు మృతి.. ఏపీలో ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్

ఢిల్లీ: తమిళనాడును భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. కడలూరు జిల్లాలో కుండపోత వానకు ఓ నివాసం కూలిపోవడంతో ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం రాబోయే 24 గంటల్లో తీరం దాటే అవకాశం ఉండటంతో తమిళనాడుతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ కోస్తా జిల్లాల్లోనూ అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. వాతావరణ శాఖ తమిళనాడులోని చెంగల్‌పట్టు, విల్లుపురం, కడలూరు, మైలాడుతురై జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, కడప జిల్లాలకు కూడా రెడ్ అలర్ట్ ప్రకటించింది. కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. 24 గంటల వ్యవధిలో 20 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వర్షాల నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ రెడ్ అలర్ట్ జారీ అయిన జిల్లాలకు 12 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను పర్యవేక్షకులుగా నియమించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, సహాయక శిబిరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. చెంగల్‌పట్టు కలెక్టర్ డి. స్నేహ మాట్లాడుతూ, "వర్షాలకు ముందే పూడికతీత పనులు పూర్తి చేశాం. నీటిని తోడే పంపులు, సహాయక కేంద్రాలు, కమ్యూనిటీ కిచెన్లు సిద్ధంగా ఉన్నాయి" అని తెలిపారు. భారీ వర్షాల కారణంగా తమిళనాడులోని 13 జిల్లాల్లో పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు ప్రకటించారు. తూత్తుకుడి, తిరువారూర్ జిల్లాల్లోని పలు లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. నాగపట్నం, తిరువారూర్ జిల్లాల్లో వేలాది ఎకరాల్లో వరి పొలాలు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జేసీబీలు, బోట్లు, చెట్లను తొలగించే యంత్రాలతో పాటు జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) బృందాలను సిద్ధంగా ఉంచారు.

## కూరుకుపోయిన హెలికాప్టర్.. ద్రౌపది ముర్ముకు తప్పిన ప్రమాదం..

ఢిల్లీ: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కేరళ పర్యటనలో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. ఆమె ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ల్యాండింగ్ సమయంలో బురదలో కూరుకుపోవడంతో కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అయితే, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తేవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నాలుగు రోజుల పర్యటన నిమిత్తం కేరళలో ఉన్నారు. ఈ పర్యటనలో భాగంగా ఇవాళ ఆమె శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకోవాల్సి ఉంది. ఇందుకోసం కొచ్చిలోని ప్రమదం స్టేడియానికి హెలికాప్టర్‌లో చేరుకున్నారు. అయితే, హెలికాప్టర్ ల్యాండ్ అయిన సమయంలో దాని టైర్లు ఒకవైపు బురదలో పూర్తిగా దిగబడిపోయాయి. దీంతో అక్కడ ఉన్న భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయంతో హెలికాప్టర్‌ను అతి కష్టం మీద బురద నుంచి బయటకు నెట్టి సురక్షిత ప్రదేశానికి చేర్చారు. ఈ అనూహ్య ఘటనతో షెడ్యూల్ కొద్దిసేపు నిలిచిపోయింది. అనంతరం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అక్కడి నుంచి శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరి వెళ్లారు. ఈ ఘటనతో అధికారులు భద్రతా ఏర్పాట్లపై సమీక్ష చేపట్టారు.

## దీపావళి ఎఫెక్ట్: ఢిల్లీని కమ్మేసిన విషపు పొగ.. ఊపిరాడక ఉక్కిరిబిక్కిరి!

ఢిల్లీ: దీపావళి పండగ ముగిసి రెండు రోజులు గడిచినా, దాని ప్రభావం దేశ రాజధాని ఢిల్లీని ఇంకా వీడలేదు. నగరాన్ని దట్టమైన పొగమంచు కప్పేయడంతో ప్రజలు ఊపిరి పీల్చుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరడంతో ఢిల్లీ గాలి నాణ్యత నేడు 'చాలా ప్రమాదకరం' కేటగిరీకి పడిపోయింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) వెల్లడించిన వివరాల ప్రకారం, బుధవారం నగరం సగటు వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 345గా నమోదైంది. ఉదయం 6:15 గంటల సమయంలో అశోక్ విహార్, బవానా, దిల్షాద్ గార్డెన్ వంటి ప్రాంతాల్లో ఏక్యూఐ 380కి చేరి పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. డీటీయూ, ఐజీఐ ఎయిర్‌పోర్ట్, లోధీ రోడ్ వంటి కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఏక్యూఐ 300 లోపు ఉండి 'ప్రమాదకరం' కేటగిరీలో ఉంది. నిన్ననే ద్వారక (417), వజీర్‌పూర్ (423), ఆనంద్ విహార్ (404), అశోక్ విహార్ (404) సహా నాలుగు ప్రాంతాల్లో వాయు నాణ్యత 'తీవ్రమైన' స్థాయికి పడిపోయినట్లు సీపీసీబీకి చెందిన 'సమీర్' యాప్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ (ఐఐటీఎం) అంచనాల మేరకు ఢిల్లీ-ఎన్సీఆర్ పరిధిలో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) రెండో దశను అమలులోకి తెచ్చారు. ఢిల్లీ కాలుష్యానికి కేవలం బాణసంచా మాత్రమే కారణం కాదని, ఇతర అంశాలు కూడా దోహదపడుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. సోమవారం నాటి కాలుష్యంలో వాహనాల నుంచి వెలువడిన పొగ వాటా 15.6% కాగా, పరిశ్రమలు, ఇతర వనరుల వాటా 23.3%గా ఉందని డెసిషన్ సపోర్ట్ సిస్టమ్ (డీఎస్ఎస్) తెలిపింది. ఈ కాలుష్యం వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, కళ్ల మంటలు వంటి ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఈ కాలుష్యం ఈరోజు కొత్తగా వచ్చింది కాదు, ఏళ్లుగా పెరుగుతూనే ఉంది. అందరూ రాజకీయ నాయకులను నిందిస్తారు, కానీ ప్రజల బాధ్యత కూడా ఉంది. టపాసులు కాల్చడం మన ఇష్టమే కదా, ఆ తర్వాత ప్రభుత్వం ఏమీ చేయడం లేదని ఫిర్యాదు చేస్తారు" అని సాగర్ అనే స్థానిక నివాసి తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. సుప్రీంకోర్టు గ్రీన్ క్రాకర్స్‌కు మాత్రమే అనుమతి ఇచ్చినప్పటికీ, పరిస్థితి తీవ్రంగా ఉండటం గమనార్హం.

## స్థానిక ఎన్నికల్లో 30 ఏళ్ల నిబంధనకు స్వస్తి.. ఇద్దరు పిల్లల నిబంధన రద్దుకు రంగం సిద్ధం




హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారికి ప్రభుత్వం శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు అనర్హులు అనే 30 ఏళ్ల నాటి నిబంధనను తొలగించేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు గురువారం జరగనున్న కేబినెట్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుని, ఆర్డినెన్స్ జారీ చేయాలని భావిస్తోంది. ఈ ప్రక్రియ పూర్తయితే, రానున్న పంచాయతీ ఎన్నికల నుంచే ఈ కొత్త విధానం అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు ప్రస్తుతం జరగడం లేదు. ఈ నేపథ్యంలో చట్టసవరణను ఆర్డినెన్స్ రూపంలో తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. పంచాయతీరాజ్, పురపాలక శాఖలు ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేశాయి. మంత్రి సీతక్క ఈ ఫైల్‌పై సంతకం చేయగా, సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం తర్వాత దీనిని కేబినెట్ ముందుకు తీసుకురానున్నారు. మంత్రివర్గం ఆమోదించిన వెంటనే, ముసాయిదా ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదానికి పంపిస్తారు. గవర్నర్ ఆమోద ముద్ర వేస్తే, పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్నవారు కూడా పోటీ చేసేందుకు మార్గం సుగమం అవుతుంది. కుటుంబ నియంత్రణను ప్రోత్సహించే లక్ష్యంతో ఉమ్మడి ఏపీలో 1995లో ఈ నిబంధనను ప్రవేశపెట్టారు. దాదాపు మూడు దశాబ్దాలుగా ఇది అమల్లో ఉంది. అయితే, రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు, కుటుంబ నియంత్రణపై ప్రజల్లో పెరిగిన అవగాహన, ప్రజల నుంచి వస్తున్న వినతులను పరిగణనలోకి తీసుకుని ఈ నిబంధనను ఎత్తివేయాలని ప్రభుత్వం భావిస్తోంది. గత సంవత్సరం ఏపీలో కూడా ఇదే తరహా చట్టసవరణ చేశారు. ఈనెల 16న జరిగిన మంత్రివర్గ సమావేశంలో సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం, ఇప్పుడు దానిని ఆచరణలో పెట్టేందుకు కసరత్తు పూర్తి చేసింది.

## జూబ్లీహిల్స్ కోసం బీజేపీ భారీ వ్యూహం.. ప్రచారానికి కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి!

మొదటి పేజీ తరువాయి



ఈ జాబితాలో కేంద్ర మంత్రులు, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి సహా పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి అగ్రనేతలకు చోటు కల్పించడం ప్రాధాన్యం సంతరించుకుంది. జూబ్లీహిల్స్ ప్రచార బాధ్యతలను మోసే వారిలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ వంటి కీలక నేతలు ఉన్నారు. ఈ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా బీజేపీ అధిష్ఠానం జాతీయ స్థాయి నాయకులను రంగంలోకి దించుతోంది. తెలంగాణ నుంచి కూడా పార్టీ ముఖ్య నేతలందరినీ ఈ జాబితాలో చేర్చింది. కేంద్ర మంత్రులు, సికింద్రాబాద్ ఎంపీ జి. కిషన్ రెడ్డి, కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌లతో పాటు తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కూడా ప్రచారంలో పాల్గొననున్నారు. వీరితో పాటు మాజీ మంత్రులు ఈటల రాజేందర్, డీకే అరుణ, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు వంటి ప్రముఖులు సైతం ప్రచార సారథులుగా వ్యవహరించనున్నారు. ఈ జాబితాలో బీజేపీ యువమోర్చా జాతీయ అధ్యక్షుడు తేజస్వి సూర్య, ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె. అన్నామలై వంటి పొరుగు రాష్ట్రాల నేతలకు కూడా స్థానం కల్పించారు. వీరితో పాటు డాక్టర్ కె. లక్ష్మణ్, ధర్మపురి అరవింద్, సుజనా చౌదరి, బూర నర్సయ్య గౌడ్, పొంగులేటి సుధాకర్ రెడ్డి, గరికపాటి మోహన్ రావు సహా మొత్తం 40 మంది నేతలు జూబ్లీహిల్స్‌లో పార్టీ అభ్యర్థి తరపున ప్రచారం చేయనున్నారు.

## తేజస్వి యాదవ్‌కు కాంగ్రెస్ జై?.. బీహార్ రాజకీయాల్లో కీలక పరిణామం



మొదటి పేజీ తరువాయి

పరిస్థితిని చక్కదిద్దేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం రంగంలోకి దిగింది. పార్టీ సీనియర్ నేత, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాత్‌ను హుటాహుటిన పాట్నాకు పంపింది. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌తో చర్చలు జరిపి కూటమిలో తలెత్తిన విభేదాలను పరిష్కరించే బాధ్యతను ఆయనకు అప్పగించింది. సీట్ల సర్దుబాటులో కాంగ్రెస్, ఆర్జేడీ పట్టువీడకపోవడంతో పలు నియోజకవర్గాల్లో 'స్నేహపూర్వక పోటీ' తప్పేలా కనిపించడం లేదు. అంటే, కూటమిలోని పార్టీలే ఒకరిపై ఒకరు పోటీ పడతాయి. ఇది ప్రతిపక్ష ఓట్లను చీల్చి, అధికార ఎన్డీయే కూటమికి లాభం చేకూర్చే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఈ నష్టాన్ని నివారించేందుకే గెహ్లాత్ రంగప్రవేశం చేశారు. చర్చలు సఫలమైతే, పలువురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకునే అవకాశం ఉంది. బీహార్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ పరిశీలకుడిగా ఉన్న గెహ్లాత్ పాట్నా బయలుదేరే ముందు మీడియాతో మాట్లాడారు. "కొన్ని సీట్లలో స్నేహపూర్వక పోటీ ఉండొచ్చు. కానీ చర్చల ప్రక్రియ ముందుకు సాగుతోంది. త్వరలోనే మీడియా సమావేశం ఏర్పాటు చేసి అన్ని విషయాలు వెల్లడిస్తాం. ఎలాంటి గందరగోళం ఉండదు. మహాకూటమి బలంగా ఎన్నికల్లో పోటీ చేస్తుంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం సీట్ల పంపకాల విషయంలో బేరసారాల కోసమే కాంగ్రెస్ ఇప్పటివరకు తేజస్వి యాదవ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా అధికారికంగా ప్రకటించలేదు. తాజా చర్చల అనంతరం, కూటమి ఐక్యతను చాటుతూ కాంగ్రెస్ పార్టీ తేజస్వి అభ్యర్థిత్వానికి మద్దతు ప్రకటించవచ్చని తెలుస్తోంది. ఈ పరిణామాలపై తేజస్వి యాదవ్‌ను ప్రశ్నించగా "ఎలాంటి వివాదం లేదు. రేపు మీకు అన్ని ప్రశ్నలకూ సమాధానాలు లభిస్తాయి" అని క్లుప్తంగా బదులిచ్చారు. బీహార్‌లో నవంబర్ 6, 11 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, జేడీయూ, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్), హిందుస్థానీ అవామ్ మోర్చా (సెక్యులర్), రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలతో కూడిన ఎన్డీయే కూటమి అధికారంలో ఉంది. వీరిని ఎదుర్కొనేందుకు ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీలు 'మహాకూటమి'గా ఏర్పడ్డాయి. మరోవైపు, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ 'జన్ సురాజ్' పార్టీ మూడో కూటమిగా బరిలోకి దిగుతోంది.

## చెక్ పోస్టులను తక్షణం మూసివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రవాణా శాఖకు సంబంధించిన అన్ని చెక్ పోస్టులను తక్షణం మూసివేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు రవాణా కమిషనర్ గారు డీటీఓలకు ఆదేశాలు విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా రవాణా అధికారులు (డీటీఓ) స్వయంగా చెక్ పోస్టుల వద్ద ప్రస్తుతం ఉన్న బోర్డులను, బారికేడ్లను తొలగించే కార్యక్రమాన్ని పర్యవేక్షించి, చెక్ పోస్టులు మూసి వేయబడినట్టుగా కొత్త బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. చెక్ పోస్టుల వద్ద విధుల్లో సిబ్బంది ఎవరూ లేకుండా తక్షణమే ఉపసంహరించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో చెక్ పోస్టులను సూచిస్తూ ఉన్న బోర్డులు, బారికేడ్లను తక్షణం తొలగించాలని డీటీఓలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ తొలగింపు ప్రక్రియను మొత్తం వీడియో తీసి దాన్ని భద్రపరచాలని చెప్పారు. చెక్ పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, ఫర్నీచర్, ఇతర సామగ్రి, కంప్యూటర్లు, ఇతర వస్తువులను తక్షణం డీటీఓ కార్యాలయాలకు తరలించాలని, అలాగే పరిపాలనకు సంబంధించిన రికార్డులు, క్యాష్ బుక్స్, రిసిప్టులు, చాలాన్లను అన్నింటినీ డీటీవో కార్యాలయంలో భద్రపరచాలని ఆదేశించారు. ఇంతకాలం చెక్ పోస్టులు నిర్వహించిన స్థలాల్లో వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టంగా పేర్కొన్నారు. చెక్ పోస్టులను మూసివేసినట్టుగా, సిబ్బందిని రీడిప్లాయ్ చేసినట్టు, రికార్డులను భద్రపరిచిన విషయాలన్నింటిపైనా ఈరోజు సాయంత్రం 5 గంటలలోపు నివేదిక అందించాలని డీటీఓలను ఆదేశిస్తూ రవాణా శాఖ కమిషనర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ప్రిస్టేజియస్.. ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి కావాల్సిందే



మొదటి పేజీ తరువాయి

అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల వేగవంతానికి వైద్య ఆరోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ అధికారులతో వెంటనే ఒక సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రతి పది రోజులకోకసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యాక అక్కడి బందోబస్తు, ట్రాఫిక్ విధుల నిర్వహణకు సంబంధించి ముందుస్తుగానే తగిన ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రికి వివిధ రహదారులను అనుసంధానించే ప్రణాళికలు ఇప్పటి నుంచే రూపొందించాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రులు, మెడికల్ కళాశాలల నిర్మాణానికి సంబంధించి ప్రతి నిర్మాణానికి ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. నిర్మాణాలపై 24×7 ఆ అధికారి పర్యవేక్షించేలా పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించాలని చెప్పారు. వచ్చే జూన్ నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు.

## రంగంలోకి దిగిన కేసీఆర్... నేడు ముఖ్య నేతలతో కీలక సమావేశం

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికను బీఆర్ఎస్ పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. పార్టీ అధినేత కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగి, ఎన్నికల వ్యూహరచనపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా రేపు తన ఫామ్‌హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో ఆయన కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఈ భేటీలో ఉపఎన్నిక ప్రచార సరళిపై చర్చించి, నాయకులకు స్పష్టమైన దిశానిర్దేశం చేయనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది. ఈ సిట్టింగ్ స్థానాన్ని తిరిగి కైవసం చేసుకోవాలని బీఆర్ఎస్ పట్టుదలగా ఉంది. ఇప్పటికే ఆ పార్టీ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ అర్ధాంగి మాగంటి సునీతను ప్రకటించింది. ఆమె నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు 40 మంది స్టార్ క్యాంపెయినర్ల బృందం కూడా ప్రచారంలో చురుగ్గా పాల్గొంటోంది. అయితే, కేసీఆర్ స్వయంగా ప్రచారంలో పాల్గొంటారా? లేదా? అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. మరోవైపు, ఈ ఉపఎన్నికను కాంగ్రెస్, బీజేపీలు కూడా సవాలుగా తీసుకున్నాయి. కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి బరిలో నిలిచి తమ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. మూడు ప్రధాన పార్టీలు ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తుండటంతో జూబ్లీహిల్స్‌లో రాజకీయ వేడి తారస్థాయికి చేరింది. ప్రధాన పార్టీలన్నీ ముమ్మర ప్రచారం నిర్వహిస్తుండటంతో నియోజకవర్గ ప్రజలు ఎవరికి పట్టం కడతారనేది ఆసక్తికరంగా మారింది.

## స్పోర్ట్స్ హబ్ దిశగా ఏపీ.. ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ సంస్థతో మంత్రి లోకేశ్ భేటీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో ప్రపంచ ప్రఖ్యాత ఆర్కిటెక్చర్ సంస్థ 'పాపులస్' ప్రతినిధులతో సమావేశమయ్యారు. ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన క్రీడా మైదానాలకు రూపకల్పన చేసిన ఈ సంస్థ సహకారంతో ఏపీలో అంతర్జాతీయ స్థాయి క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. పాపులస్ సంస్థ సీనియర్ ప్రిన్సిపల్ ఆర్కిటెక్ట్ షాన్ గల్లఘర్, ఆసియా పసిఫిక్ బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ ఎలిజిబెత్ డిసిల్వాలతో మంత్రి లోకేశ్ చర్చలు జరిపారు. 40 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న పాపులస్ సంస్థ.. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ (సర్దార్ పటేల్) స్టేడియం, లండన్ ఒలింపిక్ స్టేడియం, న్యూయార్క్‌లోని యాంకీ స్టేడియం వంటి 3,500కు పైగా ప్రాజెక్టులను డిజైన్ చేసింది. ప్రస్తుతం భారత్‌లో ఎల్ అండ్ టీ సంస్థతో కలిసి పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై పనిచేస్తోంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ఏపీలో క్రీడారంగాన్ని బలోపేతం చేసేందుకు సహకరించాలని కోరారు. "రాష్ట్రంలో అత్యాధునిక స్పోర్ట్స్ స్టేడియంలు, శిక్షణా కేంద్రాల నిర్మాణానికి మీ డిజైన్ సహకారం అందించండి. పర్యావరణ హితమైన, ఇంధన సామర్థ్యం గల క్రీడా, వినోద వేదికల నిర్మాణంలో ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి" అని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు కమ్యూనిటీ క్రీడా సముదాయాలు, పర్యాటకాన్ని, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేలా ఇంటిగ్రేటెడ్ ఈవెంట్ స్పేస్‌ల రూపకల్పనలో కూడా భాగస్వాములు కావాలని ఆయన ఆహ్వానించారు.

## ఏపీకి వాయుగుండం ముప్పు... అతి భారీ వర్షాల నేపథ్యంలో హోంమంత్రి అనిత కీలక హెచ్చరిక

అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం రానున్న 12 గంటల్లో వాయుగుండంగా బలపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ వాయుగుండం ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర తీరాల వైపు కదులుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులతో బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, వాయుగుండం ప్రభావంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "అత్యవసరమైతే తప్ప ఎవరూ ప్రయాణాలు చేయవద్దు. ప్రాణనష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం" అని ఆమె స్పష్టం చేశారు. సహాయక చర్యల కోసం జాతీయ, రాష్ట్ర విపత్తు స్పందన దళాలు (ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్), పోలీసు, అగ్నిమాపక సిబ్బందిని సర్వసన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లను 24 గంటలూ పనిచేసేలా చూడాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులపై హెచ్చరిక సందేశాలు పంపాలని అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర సహాయం కోసం ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్లను అందుబాటులోకి తెచ్చిందని, ప్రజలు 112, 1070, లేదా 18004250101 నెంబర్లను సంప్రదించాలని హోంమంత్రి విజ్ఞప్తి చేశారు.

## ఉగ్రవాదంపై కలిసి పోరాడదాం ట్రంప్‌కు ప్రధాని మోదీ జవాబు

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీతో తాను ఫోన్‌లో మాట్లాడానని, పలు కీలక అంశాలపై ఆయన హామీ ఇచ్చారని ట్రంప్ ప్రకటించగా, అలాంటి ఫోన్ కాల్ ఏదీ జరగలేదని భారత ప్రభుత్వం స్పష్టం చేయడంతో గందరగోళం నెలకొంది. వైట్‌హౌస్‌లో జరిగిన దీపావళి వేడుకల సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, "నేను ఈరోజే మీ ప్రధానమంత్రితో మాట్లాడాను. మా మధ్య గొప్ప సంభాషణ జరిగింది. వాణిజ్యంతో పాటు అనేక విషయాలు చర్చించాం" అని విలేకరులతో అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ గణనీయంగా తగ్గిస్తుందని మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ పునరుద్ఘాటించారు. అంతేకాకుండా, గతంలో భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తాను ఆపగలిగానని మరోసారి వ్యాఖ్యానించారు. అయితే, ట్రంప్ చేసిన ఈ ప్రకటనలను భారత ప్రభుత్వం తోసిపుచ్చింది. ప్రధాని మోదీకి, ట్రంప్‌కు మధ్య జరిగిన దీపావళి ఫోన్ సంభాషణలో ఇలాంటి అంశం ప్రస్తావనకు రాలేదని స్పష్టం చేసింది. ఇంధన దిగుమతులపై భారత్ తన ప్రయోజనాలను కాపాడుకుంటుందని, వినియోగదారుల ప్రయోజనాలే తమకు ముఖ్యమని పరోక్షంగా ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు, ప్రధాని నరేంద్ర మోదీ ఆన్‌లైన్‌లో ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దీపావళి శుభాకాంక్షలు తెలిపినందుకు ధన్యవాదాలు చెబుతూనే, ఆయన వ్యూహాత్మకంగా స్పందించారు. "మీ ఫోన్ కాల్, దీపావళి శుభాకాంక్షలకు ధన్యవాదాలు. ఈ వెలుగుల పండుగ సందర్భంగా మన రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాలు ప్రపంచానికి ఆశాకిరణంగా నిలవాలి. అన్ని రకాల ఉగ్రవాదంపై కలిసికట్టుగా పోరాడాలి" అని తన పోస్టులో పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరాటానికి ప్రాధాన్యం ఇస్తూ మోదీ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## ఏపీలో జీతాలు,పెన్షన్లపై ఆర్థిక శాఖ కీలక ఆదేశం

మొదటి పేజీ తరువాయి

సీపీఎస్, పీటీడీ ఉద్యోగులకు 90 శాతం బకాయిలు నగదు రూపంలో ఇస్తామని తెలిపింది. అయితే తాజా జీవో జారీకి ముందు పాత జీవో ప్రకారం ఉద్యోగుల జీతాల బిల్లుల్ని, పెన్షనర్ల పింఛన్ బిల్లుల్లో కొన్నింటిని ట్రెజరీలు ఆర్థిక శాఖకు సమర్పించాయి. ఇప్పుడు కొత్త జీవో జారీ కావడంతో దాని ప్రకారం తిరిగి ఆయా బిల్లులు మళ్లీ సమర్పించాలని ఆర్థికశాఖ ఇవాళ ట్రెజరీలకు ఆదేశాలు ఇచ్చింది. డీఏ విడుదలకు ముందే సబ్మిట్ చేసిన బిల్స్ రిటర్న్ చేసి.. మరల కొత్త డీఏతో జీతపు బిల్లులు సబ్మిట్ చేయాలనీ జిల్లా ట్రెజరీ అధికారులకు ఆర్థికశాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ట్రెజరీలు ఉద్యోగుల జీతాల బిల్లుల్ని, పెన్షనర్ల పెన్షన్ బిల్లుల్ని తిరిగి ఆర్థికశాఖకు సమర్పించేందుకు సిద్ధమవుతున్నాయి. డీఏ బకాయిల చెల్లింపు విషయంలో ప్రభుత్వం తొలుత జారీ చేసిన ఉత్తర్వులపై అసంతృప్తిగా ఉన్న ఉద్యోగులు తాజా జీవోపై మాత్రం సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు అనుగుణంగా ఆర్థికశాఖ చర్యల్ని వేగవంతం చేస్తుండటంతో వారికి త్వరలోనే ఈ ప్రయోజనం చేకూరనుంది.

## రాజయ్య పేటకు వైఎస్ జగన్



అమరావతి: బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు ప్రతిపాదనకు వ్యతిరేకంగా అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ పార్కును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ నేతలు గ్రామంలో పర్యటించారు. ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మత్స్యకారుల సమస్యలను విన్నారు. వారికి భరోసా ఇచ్చారు. త్వరలోనే మాజీ ముఖ్యమంత్రి జగన్ రాజయ్యపేటకు వస్తారని, పార్టీ మొత్తం మత్స్యకారులకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బల్క్ డ్రగ్ పార్క్‌ను రద్దు చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. హోంమంత్రి అనితకు పాలన చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోవాలని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల ముందు బల్క్ డ్రగ్ పార్క్ వల్ల క్యాన్సర్లు వస్తాయని చెప్పి, అధికారంలోకి వచ్చాక మాట మార్చారని వైసీపీ నేతలు ఆరోపించారు. వైసీపీ మొదటి నుంచి బల్క్ డ్రగ్ పార్క్‌కు వ్యతిరేకమని తెలిపారు.

## బీహార్‌కు పైసలిస్తారు.. విద్యార్థులకు లేవా?.. మంత్రులకు బండి హెచ్చరిక



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని అడిగితే విజిలెన్స్ దాడులంటూ బ్లాక్‌మెయిల్ చేస్తారా అని మండిపడ్డారు. బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోంది అని విమర్శలు చేశారు. హైదరాబాద్‌లోని నల్లకుంట పరిధిలోని ఉన్న శంకర్‌మఠ్‌కు బుధవారం ఉదయం బండి సంజయ్ వెళ్లారు. శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం, బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ..'ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా బ్లాక్ మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా?. కమీషన్లు రావనే సాకుతోనే సర్కార్ పెద్దలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడం లేదా?. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని కూడా కాలరాస్తారా?. పదేపదే ఇచ్చిన మాటను తప్పే వాళ్లను ఏమనాలి అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. బీహార్ ఎన్నికల కోసం తెలంగాణ నుంచే పైసలు పంపుతున్నారు కదా. మరి విద్యార్థుల భవిష్యత్తు కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేని దిన స్థితిలో ప్రభుత్వం ఉందా?. తక్షణమే బకాయిలు రూ.10 వేల కోట్లు చెల్లించాలి. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయి. విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి నిరసనలకు దిగుతాం. ఖబడ్దార్ మంత్రులను రోడ్లపై తిరగనీయబోమని హెచ్చరిస్తున్నాం. ఇదే సమయంలో కళాశాలల యజమాన్యాలు కూడా ప్రభుత్వానికి భయపడి సమ్మె విరమిస్తే అంతే సంగతులని అన్నారు. అలా చేస్తే.. భవిష్యత్తులో వారికి ఎవరూ అండగా నిలబడే పరిస్థితి ఉండదన్నారు. మరోవైపు ఆరోగ్యశ్రీ బకాయిలపైనా ప్రైవేటు ఆసుపత్రులు రోడ్డెక్కడం తథ్యమని అన్నారు. మంత్రులు ప్రతి పనికి కమీషన్లు వసూలు చేస్తున్నారని.. వచ్చిన సొమ్మును కాంగ్రెస్ హైకమాండ్‌కు కప్పం కడుతున్నారు అంటూ విమర్శలు చేశారు.

## 'దానం సపోర్ట్ చేస్తే తప్పేంటి?.. కొండా ఫ్యామిలీ వివాదం ముగిసింది'



హైదరాబాద్: తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దానం నాగేందర్ బహిరంగంగానే కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో కొండా సురేఖ, కొండా సుస్మిత వివాదం ముగిసిపోయిందని క్లారిటీ ఇచ్చారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ తాజాగా సాక్షితో మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో మా స్టార్ క్యాంపెయినర్ లిస్టులో దానం నాగేందర్ పేరు ఉంటే తప్పేంటి?. ముసుగులో గుద్దులాటలు అవసరం లేదు.. దానం నాగేందర్ సపోర్ట్ డైరెక్ట్ చేస్తున్నాడు. మా పార్టీకి మద్దతు ఇస్తే తప్పేంటి?. ఫిరాయింపుల అంశాన్ని స్పీకర్ చూసుకుంటారు. జీవన్ రెడ్డి చాలా రోజుల నుంచి అసంతృప్తితో ఉన్నారు. జీవన్ రెడ్డిని త్వరలోనే సెట్ చేస్తాం. కొండా సుస్మిత వ్యాఖ్యలపై కొండా దంపతులు విచారం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో మళ్ళీ ఇలాంటివి జరగవని కొండా దంపతులు ముఖ్యమంత్రితో చెప్పారు. కొండా సురేఖ వివాదం ముగిసింది. రెండు మూడు రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేను ఢిల్లీ వెళ్తాం. డీసీసీల ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తాం' అని చెప్పుకొచ్చారు.

# ముగిసిన టాస్ వన్ ఫైలేరియా వ్యాధి నిర్ధారణ సర్వే



లోకల్ గైడ్:ల క్షెట్టిపేట :లక్షెట్టిపేట మండలం లోని వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈనెల 13 నుండి చేస్తున్న ఫైలేరియా వ్యాధి నిర్ధారణ టాస్ వన్ సర్వే బుధవారం నాటితో ముగిసింది. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ.



..మండలంలోని ప్రజలందరికి 2021 నుండి 2023 వరకు వరుసగా మూడు సంవత్సరాల పాటు బోధకాలు నివారణ మాత్రలను అందజేయడం జరిగిందని నాలుగో విడుతలో బోధకాలు వ్యాధి ఎలిమినేషన్ లో భాగంగా వ్యాది వ్యాప్తి ఏవిధంగా వుందో తెలుసు కోవడానికి టాస్ వన్ సర్వే నిర్వహించామని డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. మండలం లోని వెంకట్రావుపేట, చందారం, మోదెల, ఇటిక్యాల నాలుగు గ్రామాలలో ఈ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ర్యాండమ్ గా 60 ఇళ్ళలోని 105 మందికి మొత్తం 240 ఇళ్ళలోని 420 మందికి ర్యాపిడ్ టెస్ట్ కిట్ ద్వారా ఫైలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి నివేదికలు ఉన్నతాధికారులకు పంపుతున్నామని సర్వే వివరాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్లు శోభ, మార్త, ల్యాబ్ టెక్నీషియన్ అజీజ్ ఖాన్, ఎంఎల్ హెచ్ పీ లు సుమలత, రజిత, స్రవంతి, హెల్త్ అసిస్టెంట్లు గఫూర్, ఇసాక్ అహ్మద్ వేణు , ఏఎన్ఎంలు తిరుమల, మంకుబాయి ,యేసువర , విజయదర్షిణి, చిలుకమ్మ, నర్సమ్మ, సారాజ్యోతి మరియు ఆయా గ్రామాల ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

# రూ.2 లక్షలు విరాళం అందించిన బండ్ల రాజశేఖర్ రెడ్డి



గద్వాల, లోకల్ గైడ్ :కేటి దొడ్డి మండలం శ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి అలివేలు మంగమ్మ కొత్త గుడి నిర్మాణానికి రమ్య ఇండస్ట్రీ అధినేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల శ్రీదేవి బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు రూ.2 లక్షలను విరాళంగా అందించారు. అందులో భాగంగా బుధవారం శ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి ఆలయంలో అలివేలు మంగమ్మ కొత్త గుడికి శంకుస్థాపన చేశారు. శ్రీ పా గుంట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్బంగా బండ్ల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగుడి నిర్మాణానికి నా వంతు కృషి చేశానన్నారు. స్వామి వారి కృప జిల్లా ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# రూ.25 లక్షలతో దాసంగాల మంటపం ప్రారంభం



గద్వాల, లోకల్ గైడ్:కేటీ దొడ్డి మండలం శ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి దాసంగాల మండపానికి వెంకటాపురం గ్రామానికి చెందిన మురళి బంధువు టి.శివకుమార్ హైదరాబాద్ మియాపూర్ నివాసి రూ.25 లక్షలతో దాసంగాల మంటపం కట్టించారు. బుధవారం శ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా విరాళం అందించిన టి. శివకుమార్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా రమ్య ఇండస్ట్రీ అధినేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గాజులపాడు శేషురెడ్డి, తిమ్మారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పద్మా రెడ్డి, నరేందర్ రెడ్డి, భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ కుటుంబానికి బీజేపీ పట్టణ అధ్యక్షుడు

-ఆనం కృష్ణారెడ్డి ఆర్థిక సహాయం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి ): బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీరప్ప బస్తికి చెందిన శంకర్ (వయస్సు19), 15 రోజుల క్రితం దుర్గా భవాని మాల ధరించి, తులజా భవాని అమ్మవారి దర్శనానికి వెళ్తూ ప్రమాదానికి గురై, ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. శంకర్ తండ్రి రమేష్ రోజువారీ కూలీగా పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ప్రస్తుతం వారిది పూట గడవడం కూడా కష్టమైన పరిస్థితి. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ పట్టణ అధ్యక్షుడు, బొల్లారం కేజేఆర్ ఆనం కృష్ణారెడ్డి ఆ కుటుంబాన్ని వ్యక్తిగతంగా పరామర్శించారు. గాయపడిన శంకర్‌ను, బాధలో ఉన్న తల్లిదండ్రులను ఓదార్చి, తనవంతు సహాయంగా పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ..మీరు జాగ్రత్తగా ఉండండి. మీకు ఎప్పుడైనా ఏ కష్టం వచ్చినా, ఒక కొడుకుగా మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని కుటుంబానికి భరోసా ఇచ్చారు.

# తారానగర్‌లో శ్రీ తుల్జా భవాని అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో

-ఘనంగా యాదవ సదర్ సమ్మేళనంలో..రవి యాదవ్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తారానగర్, లింగంపల్లి పరిధిలోని శ్రీ తుల్జా భవాని అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం యాదవ సదర్ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ..యాదవ సమాజం ఐక్యత, అభివృద్ధి, యువతలో సామాజిక చైతన్యం పెంపొందించడంలో ఇలాంటి సమ్మేళనాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సమాజానికి సేవ చేయడం అందరి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, వాకిటి శంకర్, వెంకట్ యాదవ్, మున్నా, శ్రీశైలం యాదవ్, జంగయ్య, ప్రేమ్, కె. రాజు చారి, శ్రీకాంత్ యాదవ్, సతీష్ గౌడ్ తదితర స్థానిక యాదవ సంఘ సభ్యులు, సామాజిక నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోలీస్ జాగృతి కార్యక్రమాలతో

# ప్రజల్లో చైతన్యం రావాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): పోలీస్ జాగృతి కళా బృందం నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకరావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.వరంగల్ పోలీస్ జాగృతి కళా బృందం సభ్యులతో కమిషనర్ తన కార్యాలయంలో ముచ్చటించారు. ఈ సందర్బంగా



జాగృతి కళా బృందం గ్రామాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఏ ఏ అంశాలపై ప్రజలకు అవగహన కల్పిస్తున్నారు.....? మొదలైన విషయాలను సీపీ కళా బృందం ఇంచార్జి ఏ.ఎస్.ఈ నాగమణి ని అడిగి తెలుకున్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రజలకు సైబర్ నేరాలు, రోడ్ సేఫ్టీ, మూఢ నమ్మకాలు,షీ టీం, డయల్ 100, మత్తు పదార్థాలపై అవగహన కల్పించే రీతిలో గ్రామీణ ప్రజలకు అర్ధమయ్యే రీతిలో కథాంశాలతో ప్రదర్శనలు ఇవ్వాలని. అదే విధంగా కేవలం కథాంశాలే కాకుండా గత మూడు సంత్సరాలు గా సంబంధించి పూర్తి వివరాలను ప్రజలకు వివరించడంతో పాటు జరిగిన నష్టలపై ప్రజలకు వివరించాలని అన్నారు, ముఖ్యంగా కార్యక్రమాల నిర్వహణ కోసం కళా బృందం సభ్యులు ఒక నెల ముందుగానే చక్కటి ప్రణాళిక ను రూపొందించుకోవడంతో పాటు, సంబంధిత అధికారుల నుండి పూర్తి సమాచాన్ని సేకరించుకోవాలని బృందం సభ్యులకు తెలపడంతో పాటు, కళా బృందం కార్యాచరణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా ఏసీపీ ఎస్. బి 2 జాన్ నర్సింహులుకు సీపీ సూచించారు. సీపీతో ముచ్చటించిన వారిలో హెడ్ కానిస్టేబుళ్ళు విలియమ్, రత్నయ్య, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ పూల్ సింగ్, తో పాటు హెూంగార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్ లో ఘనంగా సదర్ ఉత్సవాలు

## -ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు..రవి యాదవ్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్‌లో దీపావళి పండుగ సందర్భంగా ఘనంగా యాదవ సదర్ ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎర్రగుడ్ల మల్లేష్ యాదవ్, అనిల్ యాదవ్ (ఎస్‌కేవై టీం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భానికి గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. యాదవ సమాజ ఐక్యత, అభివృద్ధి, యువత భాగస్వామ్యంపై ఆయన ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో సాయి నందన్ ముదిరాజ్, పవన్, వెంకట్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ప్రేమ్, శ్రీకాంత్ యాదవ్, వెంకట్, స్థానిక యాదవ సంఘ సభ్యులు, సామాజిక నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై సదర్ ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# ఏకాగ్రతకు యోగా, ధ్యాన్యం అవశ్యం

## -క్లాసికల్ హఠయోగా గురువు శ్రీకాంత్ ఉద్బోధ



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): మెరుగైన ఏకాగ్రత, అంతర్గత సామరస్యం కోసం విద్యార్థులు, అధ్యాపకుల దైనందిన జీవితంలో యోగా, ధ్యానాన్ని అనుసంధా నించడం అవసరమని ఐఐటీ మద్రాసు పూర్వ విద్యార్థి, క్లాసికల్ హఠయోగా గురువు శ్రీకాంత్ అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్టూడెంట్ లైఫ్ సహకారంతో సాధన యోగా, ధ్యానం పరిచయ కార్యక్రమాన్ని బుధవారం రెండు సెషన్లుగా యోగా, ధ్యాన సంఘం నిర్వహించింది. సద్గురు జగ్గీ వాసుదేవ్ మార్గదర్శక వీడియో సూచనల మద్దతుతో సద్గురు గురుకులం వద్ద శిక్షణ పొందిన శ్రీకాంత్ ఈ కార్యక్రమాన్ని మధ్యాహ్నం 12.00 నుంచి 1.00 గంట వరకు, సాయంత్రం 3.00 నుంచి 4.00 గంటల వరకు రెండు సెషన్లుగా జరిపారు. వ్యక్తిగత శ్రేయస్సు, వృత్తిపర మైన ప్రభావాన్ని పెంచడానికి యోగా, ధ్యానాన్ని శక్తివంత మైన అభ్యాసాలుగా పరిచయం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. యోగా అనేది మనస్సు, శరీరం, శ్వాస ఏకం కావడానికి, అనుభవ పూర్వంగా రావడానికి ఒక మార్గంగా శ్రీకాంత్ అభివర్ణించారు. యోగాలో సమతుల్యత మొదటి అడుగన్నారు. శ్వాస, మనస్సు మధ్య లోతైన సంబంధాన్ని ఎలుగెత్తి చాటారు. ముక్కు ద్వారా శ్వాసించడం ద్వారా శరీర శక్తి మార్గాలను శుద్ధిచేసి, ప్రశాంతపరిచే నాడీ శుద్ధి ప్రాణాయామాన్ని సదస్యులతో చేయించారు. సద్గురు రికార్డు చేసిన సూచనలను అనుసరించి ఏడు నిమిషాల పాటు ధ్యానాన్ని సాధన చేయించారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది నుంచి ఉత్సాహభరితమైన స్పందన లభించింది. వీరిలో చాలామంది ఇటువంటి అభ్యాస కార్యక్రమాలకు క్రమం తప్పకుండా హాజరు కావడానికి సుముఖత వ్యక్తపరిచారు. స్టూడెంట్ లైఫ్ మేనేజర్ ఎస్.వెంకటేష్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బ్రాహ్మణ విద్యార్థినికి చెక్కు అందజేసిన పోచంపల్లి రమణారావు.....



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్))గడ్డం రమ్య పీజీ కాలేజీ గుంటూరులో ఉన్నత చదువులు చదువుకొనడం కొరకు ఫీజు నిమిత్తం రమ్య భర్త చిట్టెం శివకుమార్ కు 35 వేల రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది. శ్రీ వైష్ణవిచారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు ప్రధాన కార్యదర్శి శ్రీమతి మంత్రి లీల భాయ్ చెక్కు అందజేశారు.

## ఆదివాసీ జేఏసీ

# ఆధ్వర్యంలో కొమరం భీమ్ జయంతి వేడుకలు



చర్ల : లోకల్ గైడ్ :మండల కేంద్రంలో ఉన్న తుడుం దెబ్బ కార్యాలయం ప్రాంగణంలో ఘనంగా కొమురం భీం 125వ జయంతి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ తాటి రామకృష్ణ మాట్లాడుతూ గోండు బెబ్బులి ఆదివాసుల ఆరాధ్య దైవం కొమరం భీమ్ చేసిన నినాదంతో ఉద్యమాల కొనసాగాయని, కొమరం భీం స్ఫూర్తితో రాబోయే కాలంలో జరిగే ప్రతి ఒక ఉద్యమాన్ని యువత కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరైన నూగురు తాలూకా(చర్ల ) వ్యవసాయ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీను జెండా ఎగరేసి కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి కొమరం భీమ్ చేసిన పోరాటాన్ని తలుచుకుంటూ ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతి ఒక్క సమస్య ఉద్యమంతో సహకారం అవుతుందని, ఆదివాసి సంఘాలకు ఎప్పుడూ కూడా మా తోడ్పాటు ఉంటుందని అన్నారు. ఆదివాసి నాయక్ పోడ్ సంఘం రాష్ట్ర నాయకులు పున్నం రామకృష్ణ మాట్లాడుతూ ఆదివాసి 9 తెగలు ఒక తాటి పై కొచ్చి ఉద్యమం చేస్తుందంటే దానికి మూలం గోండు బెబ్బులి కొమరం భీమ్ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ మడకం పద్మ కొమరం భీమ్ జయంతికి హాజరై ఏజెన్సీలో ఆదివాసులకి పదవులు రావడానికి కొమరం భీమ్ అని గుర్తు చేశారు. ఆదివాసి హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు ఇర్ప రాజు హాజరై మాట్లాడుతూ ఇప్పుడు 5వ షెడ్యూల్ 6వ షెడ్యూల్ 1/59,1/70 చట్టాలు, పీసా చట్టం, ఆదివాసి రిజర్వేషన్లు, ఆదివాసి హక్కులు, అటవీ హక్కు చట్టాలు ఉన్నాయంటే దానికి మూలం స్వర్గస్తులైన కొమరం భీం దాదా అని అన్నారు. అదే విధంగా ఏజెన్సీలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లు అమలు చేయకూడదని అన్నారు. ఏజెన్సీలో ఆదివాసి హక్కులకై యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు గొంది లీలా ప్రసాద్, మాజీ ఎంపీటీసీ గొంది ముయ్యన్న, గోండ్ వాన సంక్షేమ పరిషత్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, తుడుం దెబ్బ మండల నాయకులు సోడి అనిల్, తాటి శ్రీను, కనితి శ్రీను, తిప్పాపురం మాజీ సర్పంచ్ కారం కన్నారావు, రాజ్ కుమార్, అనిల్ కుమార్, యాలం నరసింహారావు, వేల్పుల శివ ఆదివాసి అడ్వకేట్ ఫోరం పర్షిక సోమరాజు, సున్నం రమేష్, సీపీఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# చర్ల పీ హెచ్ సీలో డెంటల్ వైద్య సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిలో నందు నూతనంగా ఆపరేషన్లు చేయడం మొదలైన సందర్భంగా ఆసుపత్రిని సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితులను స్వయంగా వైద్యులను రోగులను వివరాలు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక డాక్టర్ గా మొదలైన అయన ప్రస్తావనం ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టి ఎమ్మెల్యేగా గెలిచి, చర్ల మండల కేంద్రంలో గిరిజనులకు, గిరిజ నేతరులకు ఆపరేషన్ల కొరకు భద్రాచలం వరకు రావాల్సి వచ్చేదని, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి చర్ల పీ హెచ్ సీ నిధులు కేటాయించి పరికరాలను, వైద్యులను, సిబ్బందిని ఏర్పాటు చేసి ఆపరేషన్ మొదలు పెట్టడం జరిగిందన్నారు. స్వయంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆసుపత్రిలో జరిగిన ఆపరేషన్ లో పాల్గొన్నారు. అనంతరం చర్ల పీ హెచ్ సీలో డెంటల్ వైద్య సేవలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ప్రారంభించారు. డెంటల్ సంబంధించిన సమస్యలు ఉంటే ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు.

# సైబరాబాద్‌లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు

-653 యూనిట్ల రక్తం సేకరణ,

సిపి అవినాష్ మొహంతీ స్వయంగా రక్తదానం



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ పోలీస్ అమరవీరుల దినోత్సవ వారం సందర్భంగా సైబరాబాద్ పోలీస్, ఎస్సీఎస్సీ (సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్) సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్స్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. "రక్త దానం చేయండి ప్రాణాలను కాపాడండి" అనే నినాదంతో నిర్వహించిన ఈ శిబిరంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మెడికోవర్ హాస్పిటల్స్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలు భాగస్వామ్యం అయ్యాయి. సైబరాబాద్ పోలీస్



కమిషనర్ అవినాష్ మొహంతీ శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా రక్తదానం చేశారు. ఆయనతో పాటు మేడ్చల్ డిసిపి ఎన్. కోటి రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు, పోలీసులు, ఎస్సీఎస్సీ వాలంటీర్లు, వైద్యులు, సిబ్బంది, పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మొహంతీ మాట్లాడుతూ.. థలసీమియా, రక్త క్యాన్సర్, హీమోఫీలియా, ప్రమాద బాధితుల ప్రాణ రక్షణలో రక్తదానం కీలకం. ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలలో భాగస్వాము లు కావాలి అని తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 653 యూనిట్ల రక్తం సేకరించారు. రక్తదాతలకు అభినందన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి డిసిపి లు సాయిశ్రీ, సృజనా కర్ణం, కార్ హెడ్‌క్వార్టర్స్ డిసిపి సంజీవ్, ఏడిడిసిపి లు షమీర్, హనుమంత్ రావు, ఏసిపి అరుణ్, సిటీసీ డాక్టర్లు సుకుమార్, సారిత తదితరులు పాల్గొన్నారు.

# నడుస్తున్న స్కూలు బస్సులో మంటలు... డ్రైవర్ అప్రమత్తతో తప్పిన పెను ప్రమాదం



రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): లక్ష్మీగూడా వాంబే కాలనీ సమీపంలో రోడ్డుపై వెళ్తున్న స్కూల్ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరిగాయి. బస్సులో అకస్మాత్తుగా పొగలు కమ్ముకోవడంతో అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే బస్సును పక్కకు ఆపాడు. అయితే బస్సులో విద్యార్థులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. డ్రైవర్ తో పాటు సహాయకుడు (క్లినర్ ) బస్సు దిగిపోయారు. నిమిషాల వ్యవధిలోనే బస్సు మొత్తం పూర్తిగా మంటల్లో చిక్కుకుంది. అయితే మంటలను ఆర్పేందుకు ఫైర్ స్టేషన్లకు ఆ బస్సు డ్రైవర్ హరి ప్రసాద్ ఫోన్ ద్వారా సమాచారం అందించిన సకాలంలో ఫైర్ ఇంజన్ రాలేకపోయాయి. దీంతో అరగంటలోపే బస్సు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు మైలార్దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు. వెంటనే సంఘటన చేరుకున్న పోలీసులు బస్సు ప్రమాదంపై డ్రైవర్ ను ఆరా తీశారు. నాదర్గుల్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కు చెందిన స్కూల్ బస్సు గా డ్రైవర్ హరి ప్రసాద్ పోలీసులకు తెలిపారు. బస్సు నడుస్తున్న సమయంలో ఇంజిన్ భాగం నుంచి పొగలు రావడంతో దీన్ని గమనించి బస్సును పక్కకు ఆపి ప్రాణులతో బయటపడ్డానని హరి ప్రసాద్ తెలిపారు . బస్సులో విద్యార్థులు ఎవరు లేకపోవడం వల్ల పెద్ద ప్రమాదమే తప్పిందని ఆందోళన వ్యక్తం చేశాడు. కొద్దిసేపటి తర్వాత సంఘటన స్థలానికి చేరుకున్న చంద్రయాన్ గుట్ట అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. కేసు నమోదు చేసుకున్న మలార్దేవ్ పల్లి పోలీసులు ఈ అగ్ని ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నారు.

# 24న తాండూర్ కు మంత్రి రాక

- ఏర్పాట్లన్ని పూర్తయినట్లు బీఎంఆర్ వెల్లడి.



లోకల్ గైడ్/తాండూర్: ఈ నెల 24న (శుక్రవారం) తాండూర్ కు మంత్రి రానున్నట్లు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉదయం 11:00 గంటలకు తాండూర్ పట్టణంలోని బైపాస్ రోడ్ సమీపంలో ముదిరాజ్ భవన శంకుస్థాపనకు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మూదిరాజ్ ముఖ్య అతిధిగా హాజరవుతున్నట్లు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు కోట్ పల్లి ప్రాజెక్ట్ లో చేప పిల్లలు విడుదల చేస్తారని అన్నారు. ఇదిలా ఉంటే మంత్రి పర్యటనకు సంబంధించి, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి స్థలాన్ని దగ్గరుండి క్షుణ్ణంగా పరిశీలించారు. కాగా ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు లోంక నర్సింలు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉత్తం చంద్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ మహిళా అధ్యక్షురాలు శోభరాణి,తాండూర్ నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ అనిల్, మండల యూత్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్, ఎల్ఎన్ఆర్ యువసేన సభ్యులు సురేష్, రామకృష్ణ, సంగమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ లో మహిళ ప్రసవం.

- తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు ఈఎంటీ వెల్లడి.
- పెద్దేముల్ మండలంలో ఘటన.



లోకల్ గైడ్/ తాండూర్: అంబులెన్స్ లో ఓ మహిళ ప్రసవించిన ఘటన పెద్దేముల్ మండలంలో బుధవారం చోటుచేసుకుంది. ఈఎంటీ నర్సింలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మండల పరిధిలోని ఊరెంట్టితండాకు చెందిన పూజ అనే మహిళకు అర్ధరాత్రి 12 :10 నిమిషాలకు పురిటి నొప్పులు వచ్చాయి. ఈ నేపథ్యంలో 108 కు కాల్ చేసిన వెంటనే గర్భిణీ ఇంటికి చేరుకొని ఆమెకు ప్రథమ చికిత్స అందిస్తూ ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గ మధ్యలో విపరీతమైన డెలివరీ పెయిన్స్ వచ్చాయి. ఈ క్రమంలో వైద్యుల సహాయం అనివార్యమైంది. ఈ మేరకు కుటుంబ సభ్యుల అనుమతితో గర్భిణీ స్త్రీకి డెలివరీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలో తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. వెంటనే గర్భిణీ స్త్రీని తాండూర్ లోని మాతా శిశు ఆసుపత్రికి తరలించినట్లు ఈఎంటి నర్సింహులు వెల్లడించారు.

# ప్రతి విద్యార్థి పరీక్షకు హాజరు కావాలి.

- మండల విద్యాధికారి నర్సింగ్ రావు.
- 24 నుంచి సమ్మేటీవ్ అసెస్మెంట్ వన్ పరీక్షలు.



లోకల్ గైడ్/తాండూర్: ఈనెల 24 నుంచి ప్రారంభమయ్యే సమ్మేటివ్ అసెస్మెంట్ వన్ పరీక్షకు ప్రతి విద్యార్థి హాజరు కావాలని మండల విద్యాధికారి నర్సింగరావు సూచించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు 24వ తేదీ నుంచి మొదలై... 26వరకు పరీక్షలు ఉంటాయని, అదేవిధంగా ఒకటవ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు 27 తేదీ నుంచి 31 వరకు 25 వరకు పరీక్షలు జరుగుతాయని స్పష్టం చేశారు. కావున విద్యార్థులందరూ సమ్మేటీవ్ అసెస్మెంట్ వన్ పరీక్షలకు తప్పకుండా హాజరు కావాలని మండల విద్యాధికారి నర్సింగ్ రావు తెలిపారు.

# మద్యం మత్తులో యువకుడు మృతి..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రానికి చెందిన షేక్ యాకూబ్ అనే యువకుడు మద్యం మత్తులో తీవ్ర మనస్థాపానికి గురై బుధవారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని నెన్నెల ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత కొద్ది రోజులుగా మద్యానికి బానిసయ్యాడని,అదేవిధంగా ఇంట్లో భార్యాభర్తలకు తరుచుగా గొడవలు జరుగుతున్నాయని తండ్రి ఫిర్యాదులో తెలిపారని ఎస్ఐ పేర్కొన్నారు.రోజులాగే ఈనెల 22న బుధవారం కూడా బయటకు వెళ్లిన మృతుడు తిరిగి ఇంటికి రాకపోయేసరికి బంధువులు గ్రామ పరిసరాలలో వెతకగా మామిడి తోటలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించినట్లు ఎస్ఐ తెలిపారు.మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# మారబోయి అనిల్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

-తెలిపిన..భేరి రామచందర్ యాదవ్



హైదరాబాదు, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారబోయి అనిల్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బేరి మాట్లాడుతూ..అనిల్ యాదవ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలు దక్కాలని భగవంతుని ప్రార్థించారు. సమాజ సేవలో మరింత అగ్రగామిగా నిలవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కే సాయన్న ముదిరాజ్, సిరిపురం హరి కృష్ణ చారి, శ్రీనివాస్ ముదిరాజ్, మనోజ్ ముదిరాజ్, కృష్ణ గౌడ్, పద్మశాలి సంఘం వెంకటేష్, కిషోర్, సాయిలు, మేదరి మహేంద్ర సంఘం కిషోర్, ఆసిఫ్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు. శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన అనిల్ యాదవ్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# డీఎస్పీ గా ఎన్నికైనా సుమాశ్రీ కి సన్మానం



వనపర్తి జిల్లా తెలంగాణ లోకల్ గ్రేడ్ అక్టోబర్ 22:వనపర్తి: వనపర్తి ఇటీవల వెలువడిన గ్రూప్ 1 ఫలితాలలో డీఎస్పీగా ఎన్నికైన సుమ శ్రీ కి ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల కమిటీ పక్షాన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వడ్డెమాన్ గోవింద్ మాదిగ మండల ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.... పేద దళిత కుటుంబం లో జన్మించి గ్రూప్ 1 ఫలితాలలో డిఎస్పి ఉద్యోగానికి ఎంపిక కావడం యావత్తు సమాజానికి ఆదర్శం అని పూల మొక్క తో శుభాకాంక్షలు తెలపడం జరిగింది. భవిష్యత్తు లో ఉన్నత అవకాశాలు పొందాలని ప్రభుత్వ ఉద్యోగి ప్రజల పట్ల సేవభావం తో ఉండాలన్నారు. సుమాశ్రీ విజయం ఎంతోమంది విద్యార్థులకు యువతకు స్ఫూర్తిదయాకం అన్నారు.ఈ కార్యక్రమం లో గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సమన్వయకర్త అనుబంధ సంఘాల జిల్లా సమన్వయకర్త గొర్ల అంజి చీమనగుంట పల్లి మాజీ ఉప సర్పంచ్ పానుగంటి బాలరాజు ఎమ్మార్పిఎస్ నాయకులు తరుణ్ మాదిగ అంజి మాదిగ సురేష్ మాదిగ మహేష్ మాదిగ రాజానగరం రాజేష్ మాదిగ మరియు కుటుంబ సభ్యులు బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సెంటర్లో 124వ కొమరం భీమ్ జయంతి వేడుక



చర్ల : లోకల్ గైడ్ :మండలం కేంద్రంలో ఉన్న అంబేద్కర్ సెంటర్లో 124వ కొమరం భీమ్ జయంతి వేడుక ఘనంగా ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాన్ని ఆదివాసి జేఏసీ చైర్మన్ కోరం సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది. కొమరం భీమ్ నిజం నవాబుల మీద దండయాత్ర చేసాడని, భూమి నాది, అడవి నాదే, భూమి శిస్తు పన్ను ఎందుకు కట్టాలి.? అన్ని ఎదురు తిరిగిన గుండు బొబ్బిలి కొమరం భీమ్ జల్, జంగిల్, జమీన్ అనే నినాదంతో ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ జోడేఘాట్ లో జన్మించాడని, ఆదివాసి హక్కుల కోసం నిరంతరం నిజం నవాబుల మీద పోరాడే యోధుడు మన్యం వీరుడని అన్నారు. ఆసిఫాబాద్ జోడేఘాట్ గుట్టలలో పోరాడి కుర్దు పటేల్ సమాచారంతో నిజం నవాబులుతో పోరాడి అసులు బాసినా వీరుడు1901 జన్మించి- 1940లో మరణించారని, అక్టోబర్ 22 కొమరం భీమ్ జయంతిగా చర్ల మండలంలో ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కేకే అభి, వైస్ చైర్మన్ కె నరేష్, సీపీఐ డివిజన్ నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి సోయం రాజారావు, మాజీ సర్పంచ్ కాపుల కృష్ణ, సీపీఐ నూప పోతయ్య, బిజెపి నూప రమేష్, శ్యామల రామారావు, కాక రాంబాబు, తోకల లక్ష్మీపతి, సోయం శేషు, పర్షిక రాజు, మొడియం విజయ్ రావు, తుర్రం వీరభద్ర రావు, కారం కృష్ణ మోహన్, సరియమ్ సమ్మయ్య, పద్దం బాబు, వజ్ర కృష్ణ, శ్యామల వీర్రాజు, అలవాల ఈశ్వర్, ఇరప అంజిబాబు, సోడి ప్రదీప్, తుర్రం రవి, కట్టం కన్నారావు, నీలం వెంకటరమణ, వనవాసి శోభన్, మాజీ ఎంపీపీ సోయం కృష్ణవేణి, దేశ ధనలక్ష్మి, పరిష్క అరుణ, స్వరూప రాణి, సరిత, మంగమ్మ, సుజాత, తుర్రం రాజు, సోయం నరసింహారావు, శ్యామల గోవిందు, కోరం రాజు తదితరులు కొమరం జయంతిలో పాల్గొన్నారు.

# కొమురం భీం ఆశయాలను సాధించేందుకు కృషి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)గిరిజనుల ఆశాజ్యోతి తెలంగాణ ముద్దుబిడ్డ కొమరం భీం ఆశయాల సాధనకు కృషి చేస్తామని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు.కొమురం భీమ్ జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారత స్వాతంత్ర ఉద్యమంలో గిరిజనుల పోరాటాల స్థానం ఎంతో కీలకమైందని అన్నారు.ఆదివాసీల ప్రగతి కోసం ఆయన చేసిన పోరాటాలు,కొన్ని శతాబ్దాల కాలం గడిచినా అధికారిక చరిత్రలో ఎక్కువగా చోటు పొందలేకపోయాయని అన్నారు.తెలంగాణలో కొమురం భీమ్ జీవితం,ఆయన నినాదం గిరిజనుల పోరాటానికి శాశ్వత చిహ్నంగా నిలిచిందని అన్నారు.ఆయన మాటల్లో జల్,జంగిల్,జమీన్ అనే మాటలు గిరిజనుల హక్కులు,స్వాభిమానాన్ని ప్రతిబింబిస్తాయని అన్నారు.భీమ్ జీవితం ఈ కాలంలో ప్రతి యువతకు మార్గదర్శకం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్,చేరాల వంశీ,రేగుంట క్రాంతికుమార్,వడ్లకొండ సంజయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జూరాల ప్రాజెక్టు వద్ద పోలీస్ అవుట్ పోస్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ:

రావుల గిరిధర్, ఐపీఎస్.,





వనపర్తి జిల్లా తెలంగాణ లోకల్ గ్రేడ్ అక్టోబర్ 22:ప్రజల భద్రత, సిబ్బంది సౌకర్యం ౧ రెండు లక్ష్యాలపై సమగ్ర దృష్టినిర్మాణం పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని ఆదేశించిన ఎస్పీ అమరచింత బుధవారం రోజు జూరాల ప్రాజెక్టు పరిసర ప్రాంతంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి, అక్కడ నిర్మాణంలో ఉన్న జూరాల ప్రాజెక్టు పోలీసు అవుట్ పోస్ట్ పనులను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్., స్వయంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జూరాల ప్రాజెక్టు వంటి వ్యూహాత్మక ప్రదేశాల్లో ప్రజల భద్రత మా ప్రధాన ధ్యేయం.ఈ అవుట్‌పోస్ట్ ప్రజలకు భరోసా చిహ్నం, పోలీసులకు సేవా కేంద్రం కావాలని నిర్మాణంలో నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండకూడదు.భవనం బలంగా, ఆధునిక సదుపాయాలతో, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని కాంట్రాక్టర్‌కి పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని ఎస్పీ సూచించారు.భవిష్యత్తులో ఈ అవుట్‌పోస్ట్ ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో పోలీసు సేవలు మరింత సమర్థవంతంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఎస్పీ పరిశీలన కార్యక్రమంలో ఆత్మకూర్ సీఐ, శివకుమార్, అమరచింత ఎస్సై, స్వాతి, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు ప్రజల ఆధ్వర్యంలో ఉస్మాన్ పాషాకు సన్మానం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తాజ్ బాబా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్మాన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన ప్రభుత్వం రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా తెలంగాణ కీర్తి అవార్డు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా 28వ వార్డు ప్రజలు ఉస్మాన్ పాషాను పూలమాలలు,శాలువాతో బుధవారం ఘనంగా సన్మానించారు.వార్డు ప్రజలు మాట్లాడుతు తాజ్ బాబా సేవ సమితి గత కొన్ని సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తు బెల్లంపల్లి పట్టణానికి కీర్తి పురస్కార్ అవార్డు దక్కింది అని అన్నారు.ఆయన చేస్తున్న సేవలకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని వారు పేర్కొన్నారు.

# నవంబర్ 2న షాద్ నగర్ లో “సదర్ సమ్మేళనం”

సదర్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం
- సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ (దంగు)

రాజకీయాలకతీతంగా సదర్ నిర్వహించి యాదవుల ఐక్యత చాటాలి..
- అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో వచ్చేనెల నవంబర్ 2వ తేదీ ఆదివారం రోజు సదర్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు షాద్ నగర్ సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ (దంగు) తెలిపారు. అఖిల భారత యాదవ మహాసభ తాలూకా అధ్యక్షులు షాబాద్ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం షాద్ నగర్ పట్టణంలోని వి కన్వెన్షన్ హాల్లో నియోజకవర్గంలోని ఆరు మండలాల యాదవ సంఘం నాయకులు, సభ్యులతో కలిసి సదర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తనను సదరు కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. యాదవుల సంస్కృతి సాంప్రదాయాలను, భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ అని, ప్రతి సంవత్సరం దీపావళి తర్వాత జరిగే ఈ సదర్ కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతుంది కాబట్టి ఈ సా%శీ%ప్రదాయాన్ని గత 15 సంవత్సరాలుగా షాద్ నగర్ పట్టణంలో నిర్వహిస్తున్నామని, ఈసారి సదర్ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సదర్ వేడుకలను గుర్తించి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఎంతో శుభ పరిణామం అని అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా యాదవులందరూ కలిసిమెలిసి ఐక్యతతో సదర్ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సదర్ వేడుకల్లో పార్టీలకతీతంగా ప్రతి ఒక్క యాదవుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. సదర్ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అందుకు తగిన సూచనలు సలహాలు తెలిపారు. అదేవిధంగా బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సదర్ శ్రీనివాస్ (కేశమోని శ్రీనివాస్ యాదవ్) ను శాలువా పూలమాలతో యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. బార్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన న్యాయవాది చీపిరి చంద్రశేఖర్ యాదవ్ ను శాలువా పూలమాలతో సన్మానించారు. మరియు షాద్నగర్ సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికైన నడికుడ ఆంజనేయులు యాదవులు ను కూడా శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సదరు కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన గడ్డం శ్రీనివాస్ యాదవ్ ను యాదవ సంఘం నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదర్ కమిటీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ యాదవ్, షాద్ నగర్ తాలూకా అధ్యక్షుడు షాబాద్ మల్లేష్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్, సదరు కమిటీ మాజీ అధ్యక్షులు నడికూడ యాదగిరి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడు నక్క బాల్ రాజ్ యాదవ్, కేశంపేట మండల అధ్యక్షుడు పసుల నర్సింలు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు పద్మారం వెంకటేష్ యాదవ్, తుమ్మల నర్సింలు యాదవ్, బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్, యువత జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, రిపోర్టర్ దోంద్ర ప్రవీణ్ యాదవ్, కొందుర్గు మండల అధ్యక్షులు బుయ్యని రవీందర్ యాదవ్, అడ్వకేట్ చీపిరి చంద్రశేఖర్ యాదవ్, అంజి యాదవ్, లింగం యాదవ్, దామోదర్ యాదవ్, నడికూడ అశోక్ యాదవ్, నక్క ఆంజనేయులు యాదవ్, అంజయ్య యాదవ్, చీపిరి శివరాములు యాదవ్, అనీల్ యాదవ్, లింగం యాదవ్, భువనగిరి రఘు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# డీసీహెచ్‌వోను ఘనంగా సన్మానించిన బీసీ జేఏసీ

అన్నిరకాల సేవలు కల్పించటంలో విశేష సేవలందిస్తున్నారని డీసీహెచ్‌వో శ్రీధర్‌ను కొనియాడారు

అన్ని పరీక్షలు, అన్ని రకముల విభాగాలకు సంబంధించినటువంటి

పెద్దపల్లి ,, అక్టోబర్ 22: (లోకల్ గైడ్)పెద్దపల్లి జిల్లా డీసీహెచ్‌వో శ్రీధర్‌ను బుధవారం బీసీ జేఏసీ నేతలు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా జిల్లా ఆసుపత్రి, మాత శిశు సంరక్షణ కేంద్రాల్లో రోగులకు మెరుగైన వైద్యం అందించటంతో పాటు, అన్నిరకాల సేవలు కల్పించటంలో విశేష సేవలందిస్తున్నారని డీసీహెచ్‌వో శ్రీధర్‌ను కొనియాడారు. దీంతో పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కార్పొరేట్ ఆసుపత్రుల్లో లభించే సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రధానంగా పెద్దపల్లిలో ప్రసూతి వైద్యం, డయాలసిస్, గుండెకు సంబంధించిన అన్ని పరీక్షలు, అన్ని రకముల విభాగాలకు సంబంధించినటువంటి ఓపి సేవలు మరియు ఇన్‌పేషెంట్ సేవలు అందిస్తున్నటువంటి పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లకు మరియు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్‌ను ఘనంగా సన్మానించిన బీసీ జేఏసీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బీసీ జేఏసీ ప్రధాన నాయకులు కొండి సతీష్, తాడూరి శ్రీమాన్, ఆకుల స్వామి వివేక్ పటేల్ కోమటిపల్లి రాజేందర్ నేత, రాజగోపాల్ , యాదవ చారిటబుల్ ట్రస్ట్ మారం తిరుపతి యాదవ్, శిలారపు పర్వతాలు, రాజు చారి, మొదలగు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జనహిత అన్నపూర్ణ ఆధ్వర్యంలో అన్నదానం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో పట్టణం కాంటా చౌరస్తా వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతు అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 2021న దాతల సహకారంతో ప్రారంభించినట్లు తెలిపారు.దాతల సహకారంతో ప్రతి బుధవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి 367వ సారి దాత కీర్తిశేషులు అడిచెర్ల రాంచెందర్ జయంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు యాచకులకి,నిరుపేదలు,కూలీలు,చిరువ్యాపారులు,బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమారు180మందికి భోజనం అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు,జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్,సహాయ కార్యదర్శి పంతంగి సంతోష్,కార్యవర్గ సభ్యులు నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఆర్‌పిఐ (ఏ) అభ్యర్థిగా -నామినేషన్ వేసిన డాక్టర్ దివ్య చందన




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) తరఫున ప్రముఖ సామాజిక సేవకురాలు డాక్టర్ దివ్య చందన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ రాష్ట్ర మంత్రి, ఆర్‌పిఐ (ఏ) జాతీయ అధ్యక్షుడు రామ్‌దాస్ అథవాలే, రాష్ట్ర కన్వీనర్ పెరమ్ శివ నాగేశ్వరరావు, హ్యాద్యస్ మీడియా సీఈఓ మాదిరెడ్డి జగన్నాథం, రిషీంద్ర కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంలో రామ్‌దాస్ అథవాలే మాట్లాడుతూ..డాక్టర్ దివ్య చందన ప్రజాసేవకు అంకితభావంతో కృషి చేస్తున్నారని, ఆమె విజయం జూబ్లీహిల్స్ ప్రజలకు కొత్త మార్పు తెస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రిపబ్లికన్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలలో బలంగా చాటగల నాయకురాలు డాక్టర్ దివ్య చందన అని ఆయన పేర్కొన్నారు. ఆనంతరం డాక్టర్ దివ్య చందన మాట్లాడుతూ..పార్టీ నాయకత్వం నాపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి, ముఖ్యంగా బలహీన వర్గాల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, రాబోయే ఉపఎన్నికల్లో ఆర్‌పిఐ (ఏ) విజయం సాధించేందుకు మద్దతు ప్రకటించారు.

## బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జిలతో సమావేశం

పాల్గొన్న మహబూబ్ నగర్

ఎమ్మెల్సి నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి

హాజరైన బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి సతీష్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో సోమాజిగూడ డివిజన్ లో మాగంటి సునీతమ్మ ను గెలిపించు కోవటానికి సామాజిక మాధ్యమాలలో నిర్వహిoచాల్సిన ప్రచార అంశాలపై దివంగత నేత మాగంటి గోపీనాథ్ క్యాంప్ ఆఫీస్ శ్రీనగర్ కాలనిలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశం లో ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సి నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి సతీష్,న్యాయవాది దీప్తి, భూత్ ఇంచార్జిలు,సోషల్ మీడియా ఆర్గనైసర్స్,స్థానిక నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## వికాస తరంగిణి ఖమ్మం వారి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామివారి 69వ తిరునక్షత్ర మహోత్సవము వేడుకలు

మహా అన్నదానం ,

పలు సేవా కార్యక్రమాలు , నగర సంకీర్తన (శోభాయాత్ర)




ఖమ్మం: లోకల్ గైడ్ :ఖమ్మం : శ్రీ శ్రీ శ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామివారి 69వ తిరునక్షత్ర మహోత్సవము సందర్భంగా జడ్పీ సెంటర్ పోలస్ నందు వికాస తరంగిణి ఖమ్మం వారి ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా వికాస తరంగిణి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు మాట్లాడుతూ అనాధాశ్రమలకు నిత్యవసర సరుకులు , సామాగ్రి పంపిణీ చేసామని అన్నారు. సుమారుగా ఈ అన్నదానం కార్యక్రమంలో 700 మంది దాకా పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. శ్రీ శ్రీ శ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామి వారు సమాజం కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.




పేదలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందించడం , అంద విద్యార్థులకు చదువు చెప్పించడం , అల్లంపల్లి ప్రాంతంలో ట్రైబల్స్ పిల్లల కోసం స్కూల్లు , కాలేజీలు కట్టించి ఉచిత విద్య వసతులు ఏర్పాటు చేయడం , వేదం నేర్చుకునే విద్యార్థులకు వేద పాఠశాలలు ఏర్పాటు చేయించడం అలాగే కొన్ని లక్షల మందికి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్యం అందించడం వంటి కార్యక్రమాలను స్వచ్ఛందంగా చేస్తున్న శ్రీ శ్రీ శ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామివారి జన్మదిన వేడుకలను మన ఖమ్మంలో జరుపుకోవడం మాకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా నగర సంకీర్తన (శోభాయాత్ర) కూడా నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది పోట్ల మాధవరావు, సిరం కృష్ణ ప్రసాద్, పారేపల్లి లక్ష్మీనారాయణ, అరవపల్లి మల్లికార్జున, ఉషా కన్య , రాధా , నాగమణి తదితరులు పాల్గొన్నారు .

## కేసీఆర్ చేసిన అభివృద్ధి సునీతమ్మ గెలుపుకు మలుపు

## ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

## ఎల్లారెడ్డి గూడలో మాజీ ఎమ్మెల్యే విష్ణు వర్ధన్ రెడ్డి ప్రచారం

పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )కేసీఆర్ హైదరాబాద్ నగర అభివృద్ధిలో తెచ్చిన మార్పును ప్రపంచమే గుర్తిచ్చిందని,కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి జూబ్లీహిల్స్ ప్రజలు మాగంటి సునీతమ్మను గెలిపించాలని సోమాజిగూడ డివిజన్లో ఎల్లారెడ్డిగూడలో పోలింగ్ భూత్ లలో మాగంటి సునీతమ్మ గెలుపు కొరకు మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్ రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మా రెడ్డి,కార్పొరేటర్స్ మాజీ కార్పొరేటర్లు,హేమ షామల, మహేష్ యాదవ్,శైజాన్ శేఖర్,దేవేందర్ రెడ్డి, ప్రభు దాస్ భూత్ ఇన్చార్జులు కోఆర్డినేటర్లు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి కొత్త సీసాలో పాత సారాయి!



**లోకల్ గైడ్ న్యూస్ కొందుర్గు**

**ఎనిమిదేళ్ళుగా ప్రజలను పీడిస్తున్న ధరణీ భూతం**

**అన్యాయపు ధరణి రైతులను ఆగం చేసింది**

**భూభారతితో న్యాయం జరుగుతుంది అనుకుంటే, కేవలం లోగో మారింది లోపాలు మారలేదు!**

**బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి తీవ్ర ఆగ్రహం**

**పైలెట్ ప్రాజెక్టుగా మండలాన్ని ఎంచుకున్నా, తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రజల ప్రదక్షిణలు తప్పడంలేదు!**

**కాంగ్రెస్ పాలనలో పైరవీకారులదే రాజ్యం!**

**ప్రజాపాలన సామాన్య ప్రజలకు అందని ద్రాక్షే!**

**రెండు ప్రభుత్వాలతో రైతులకు తీవ్ర అన్యాయం**

**మండలంలో భూ భారతి ద్వారా ఎన్ని దరఖాస్తులు వచ్చాయి?**

**ఎన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి.**

( లోకల్ గైడ్ షాద్ నగర్ )గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టాన్ని సమూలంగా సవరించి శాశ్వత భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టాన్ని తీసుకొస్తున్నామని, ఆగస్టు15, 2025 నాటికి రాష్ట్రంలో ఉన్న అన్ని భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లభించక భూభారతి చట్టాన్ని తుస్సుమనిపించిందని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి ఎద్దేవా చేశారు. ఈరోజు కొందుర్గు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భూభారతి చట్టం 'కొత్త సీసాలో పాత సారాయి' అని, గత ఎనిమిదేళ్లుగా రైతులను పట్టిపీడిస్తున్న ధరణి భూతాన్ని భూభారతితో వదిలించుకోవచ్చని భావించిన రైతులను తీవ్రం నిరాశకు గురిచేసిందని అన్నారు. భూభారతిలో కేవలం లోగో మారిందని, ధరణిలో ఉన్న లసుగులు, లోపాలు ఏమీ మారలేదని, అన్యాయపు ధరణి రైతులను ఆగం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలో కొందుర్గు మండలాన్ని భూభారతికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న మండలంలోని రైతులకు ఎలాంటి న్యాయం జరగలేదని అన్నారు. మండల తహసిల్దార్ కార్యాలయం దగ్గర ఏ వ్యక్తిని అడిగిన ధరణి కష్టాలను ఏకరువు పెడుతున్నాడని, భూ సమస్యలను పరిష్కరించే నాధుడే కరువయ్యాడని, ముడుపులు ముట్ట చెపితే తప్ప ఫైల్ ముందుకు కదలడం లేదని, కార్యాలయంలోని ద్వితీయ శ్రేణి అధికారి పాత రికార్డులను అందజేయడానికి ముక్కు పిండి వసూలు చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో పైరవీకారులదే రాజ్యమని, ప్రతిరోజు తహసీల్దార్ కార్యాలయంలో తిష్టవేసే కాంగ్రెస్ నాయకుల పనులు ఎలా అవుతున్నాయి? సామాన్య ప్రజల పనులు ఎందుకు కావడం లేదు? అని ప్రశ్నించారు. ప్రజాపాలన సామాన్య ప్రజలకు అందని ద్రాక్ష అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నాయకులు సభలలో మైకుల ముందు ఊదరగొట్టడం కాదు, మీరు తెచ్చిన చట్టాలు అట్టడుగు స్థాయిలో ఎలా అమలు అవుతున్నాయో దృష్టి సారించాలని సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టం ద్వారా రైతులు పీకల లోతుకు మునిగితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ భూభారతి నిండా ముంచి ప్రాణం తీసేలా ఉందని, రెండు ప్రభుత్వాలతో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకున్న కొందుర్గు మండలంలో భూ సమస్యల పరిష్కారానికి భూభారతి ద్వారా ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ఎన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయో ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతుల సత్వర భూ సమస్యలకు

శాశ్వత పరిష్కారం చూపకపోతే ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బోయ శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈసరి సత్యనారాయణ, నాయకులు బోయ అశోక్, యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి కార్తీక్ యాదవ్, మొడుసు యాదగిరి, శివకుమార్, నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట కార్యాచరణ అమలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

పట్టణాలలో ప్రధాన రోడ్ల గుంతలను పూడ్చి వేయాలి

వైరాలో రోడ్డుపై సీవరేజి రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి

పాఠశాలల వద్ద స్కూల్ జోన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు

ప్రమాదాల నియంత్రణకు ఎన్.హెచ్. పై బ్లాక్ స్పాట్స్ గుర్తించి అవసరమైన జాగ్రత్తలు తీసుక




ఖమ్మం : లోకల్ గైడ్ :రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 8వ జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని పట్టణ ప్రాంతాలలో స్థానిక మున్సిపాలిటీలు బాధ్యతలు తీసుకొని రోడ్ల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి రోడ్ల గుంతలను పూడ్చి వేయడం



జరిగిందని తెలిపారు. రోడ్ల గుంతలు పూడ్చివేత నాణ్యతతో జరగాలని, సాంకేతిక విలువను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. కల్లూరు, వైరా, సతుపల్లి, మధిర, ఏదులాపురం మున్సిపాలిటీల పరిధిలో ప్రధాన రోడ్లపై ఉన్న గుంతలను గుర్తించి 15 రోజులలో వాటిని పూడ్చి వేయాలని కలెక్టర్ ఆదేశించారు. నేషనల్ హైవే 365బిబి ఖమ్మం నగరానికి బైపాస్ సెక్షన్ గా ఉంటుందని, ఖమ్మం బైపాస్ వద్ద మరమ్మత్తు పనులు చేపట్టాలని, అక్కడ రోడ్డు భద్రత ప్రమాణాల క్రింద రంబుల్ స్ట్రిప్స్, రేడియం స్టిక్కర్, స్పీడ్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్స్ గుర్తించి అక్కడ ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. నేషనల్ హైవే పై ఉన్న జంక్షన్ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఖమ్మం -కోదాడ, వరంగల్ జంక్షన్ పరిధిలో ఉన్న స్ట్రెచ్ ను ఆర్ అండ్ బీ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. వైరా లో ఒక అపార్ట్ మెంట్ రోడ్డుపై సివరేజి వదలడం వల్ల చాలా ఇబ్బందులు ఎదురవు తున్నాయని తెలుసుకున్న కలెక్టర్ వెంటనే సంబంధిత యాజమాన్యాలకు నోటీస్ జారీ చేయాలని, 15 రోజులలో అక్కడ యాజమాన్యం సొంత డబ్బులతో ఇంకుడు గుంత నిర్మించి, రోడ్డుపై సీవరేజి రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపల్, ఎన్.హెచ్, రెవెన్యూ, పోలీస్, ఆర్ అండ్ బీ అధికారులు సంయుక్తంగా అక్టోబర్ 24న బైపాస్ నుంచి కలెక్టరేట్ వరకు ఫీల్డ్ విజిట్ చేపట్టి తీసుకోవాల్సిన చర్యలపై అక్టోబర్ 29 నాటికి రిపోర్ట్ అందించాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో పాఠశాలల వద్ద ఉన్న రోడ్లపై స్కూల్ జోన్, గో స్లో రేడియం స్టిక్కర్లతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్లపై వాహనాల వేగం తగ్గించేందుకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడి ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పాఠశాల గేట్ వద్ద వారి సిబ్బంది ఉంటూ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. నగరంలో ఉన్న బస్ బే లను ఆడిట్ చేసి పాదచారులకు ఉపయోగకరంగా తయారు చేయాలని అన్నారు. నగరంలో వాణిజ్య వ్యాపార సంస్థలను తనిఖీ చేసి అక్కడ ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతను వారికి అప్పగించాలని అన్నారు. ఏఐ సాంకేతికతను వాడుతూ రాంగ్ సైడ్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన సంఘటనలు గుర్తించి వారికి చట్టం ప్రకారం జరిమానాలు విధించాలని, ట్రాఫిక్ నిబంధనలు, ఏఐ సాంకేతిక వినియోగం పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారులకు సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లను బలోపేతం చేయడానికి అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రమాదాలు జరిగిన సమయంలో గోల్డెన్ అవర్ లో అవసరమైన చికిత్స వెంటనే అందించి మనుషుల ప్రాణాల సంరక్షణకు చర్యలు చేపట్టాలని అన్నారు.నేషనల్ హైవే పై ఉన్న జంక్షన్ వద్ద హై మాస్ లైట్లు తప్పకుండా వెలగాలని, నగర ప్రాంతంలో ఎక్కడ డార్క్ స్పాట్ ఉండడానికి వీలు లేదని అన్నారు. రోడ్లపై ఎక్కడ భారీ వాహనాలు పార్కింగ్ చేయడానికి వీలు లేదని, దీనికి సంబంధించి లారీ డ్రైవర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ రవాణా అధికారినీ ఆదేశించారు. దానవాయిగూడెం రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం కాకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే స్టార్ట్ చేసి త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. భారీ వాహనాల వల్ల జిల్లాలో 18 చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయని, వీటిలో మొదటి దశలో 5 రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు.హిట్ అండ్ రన్ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, జిల్లాలో 17 హిట్ అండ్ రన్ కేసులు జరిగాయని, వీరికి బీమా ప్రకారం పరిహారం అందేలా చూడాలని, మన దగ్గర ఎక్కడ పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు.పోలీసు కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ ఎన్.హెచ్. కనెక్టింగ్ రోడ్డు, టీ-జంక్షన్ వద్ద ఎన్.హెచ్. తరపున రంబుల్ స్ట్రిప్స్, ఆర్ అండ్ బి/ పంచాయతీ రోడ్ల పై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో పార్కింగ్ లేకుండా నూతన పాఠశాలలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఇవ్వవద్దని అన్నారు. ప్రతి ప్రైవేట్ పాఠశాల పార్కింగ్ స్పేస్ గుర్తించాలని లేని పక్షంలో భవిష్యత్తులో అనుమతుల రెన్యువల్ నిలిపివేయాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ నేషనల్ హైవే వద్ద జరిగిన ప్రమాదాల దృష్ట్యా బ్లాక్ స్పాట్స్ గుర్తించి వాటి సమీపంలో గల ఆసుపత్రు లకు మ్యాచ్ చేయాలని, అక్కడ ట్రామా సెంటర్ ప్రాథమిక సేవలు అందేలా చూడాలని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ వర్షాల అనంతరం నగర కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన రోడ్లపై ఏర్పడిన 470 గుంతలను గుర్తించి ఇప్పటి వరకు 350 పూడ్చి వేత పూర్తి చేశామని అన్నారు. 6 ప్యాకేజి లలో టెండర్లు ఫైనల్ చేసి పనులు చేపట్టామని, కోల్డ్ మిక్స్ సాంకేతికతో తాత్కాలికంగా రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేశామని అన్నారు. నగరంలోని 16 కిలోమీటర్లు ప్రధాన రోడ్లలో నేషనల్ హైవే తరహాలో లైన్ మార్కింగ్ , జిబ్రా క్రాసింగ్ వేయడం జరుగుతుందని, దీనికి టెండర్లు పిలిచామని రెండు నెలల్లో ఈ పని పూర్తి చేస్తామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు, విద్యా సంస్థల సమీపంలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఫుట్ పాత్ పై పాదచారులు ప్రయాణించేలా సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా రవాణా అధికారి వెంకట రమణ, నేషనల్ హై వే పిడి లు రామాంజనేయ రెడ్డి, దివ్య, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ఆర్టీఓ, పోలీసు, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమీషనరేట్



అక్టోబర్ లోకల్ గైడ్)గోదావరిఖని పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంసమాజాభివృద్ధికి , నేరా నియంత్రణ కి యువత పోలీస్ తో భాగస్వామ్యం కావాలి: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ,రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, ఏసీపీ గోదావరిఖని ఎం. రమేష్ గార్లతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... రక్తం అనేది జీవితాలను కాపాడడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అక్టోబర్ 21 పోలీసు వారోత్సవాల సందర్భంగా ప్రజల గురించి పోలీసు ఏ విధంగా పనిచేస్తుంది ఏ విధంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తు కలిసి పనిచేస్తున్నారు అనేది ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. ప్రాణాలు అరిప్పించిన వారి త్యాగాలను గుర్తు చేస్తూ రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు తమ విధి నిర్వహణలో ప్రజల రక్షణతో పాటు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా, పండగల సమయంలోనైనా ఎల్లవేళలా 24 గంటలు ప్రజల ధన మాన ప్రాణ రక్షణకై పోలీసులు విధులను నిర్వర్తిస్తారని దానితో పాటు ప్రజలకు అత్యవసర సమయంలో, ప్రమాద ఆపద సమయంలో ప్రాణాల రక్షణ కొరకు, తల సేమియా వ్యాధిగ్రస్తులకు అవసరమైన రక్తం కోసం ఇలాంటి కార్యక్రమంలను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు. భవిష్యత్తులో ఇక్కడున్న చాలామంది యువత పోలీస్ శాఖ లో పనిచేయడానికి ఇష్టం తో ఆసక్తి తో ప్రయత్నించే వారున్నారు. మీలాంటి యువతను ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత పోలీస్ తో కలిసి శాంతిభద్రత పరిరక్షణలో భాగస్వామ్యం అయ్యేలాగా అందరు కలిసి ఒక నిర్ణయం తీసుకోవాలని, అదేవిదంగా యువత ఎల్లప్పుడూ సమాజ శ్రేయస్సు, రక్షణ, నేరాల నియంత్రణ లో పోలీస్ కి సహకరిస్తూ సమాజాభివృద్ధికి బాధ్యతగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ గారు అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల లో భాగంగా కమీషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల ను స్ఫూర్తిగా తీసుకొని యువత బాధ్యత గా వ్యవహారిస్తూ ముందుకు వచ్చి పోలీస్ కి సహకరించాలని సూచించారు. ఈ రక్తదాన శిబిరం లో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి రమేష్, సిఐలు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్ఐ రమేష్, రామగుండం ఎస్ ఐ సంధ్యారాణి, పోలీస్ స్టేషన్ సిబ్బంది తో పాటు నగరానికి చెందిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువకులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా తల సేమియా వ్యాధిగ్రస్తులకు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఎస్సైలు రమేష్, అనూష, రామగుండం ఎస్సై సంధ్యారాణి అంతర్గం ఎస్ఐ వెంకట్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, జోన్ చైర్మన్ మల్లికార్జున్, రిజియాన్ చైర్మన్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ : కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహ పురోగతిని బుధవారం కలెక్టర్ పరిశీలించారు. విగ్రహ నిర్మాణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిపాదించిన నమూనాలో, అత్యంత నాణ్యంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పన జరగాలన్నారు. నిర్ణీత గడువులోగా విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కార్తీక మాసోత్సవాలు ప్రారంభం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి..

రుద్రేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు..



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):బుధవారం.వేయి స్తంభాల దేవాలయం,హనుమకొండ లొ పరమశివుడి ఎంతో ప్రీతి పాత్రమైన కార్తీక మాసోత్సవ వేడుకలు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వేయి స్తంభాల దేవాలయంలో జ్యోతి వెలిగించి ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించారు.అంతకముందు ఎమ్మెల్యే నాయిని దంపతులు రుద్రేశ్వర స్వామి వారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజల అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించి,ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్తీక మాసం అనేది శైవ భక్తులకే కాదు, ప్రతి హిందువుకూ ఒక పవిత్రమైన కాలం అన్నారు. పరమశివుని ఆరాధనకు ఈ మాసం ఎంతో అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగిస్తూ, శివాలయాలకు వచ్చి పూజలు చేయాలని కోరుతున్నాను అన్నారు. మన సంస్కృతిని, సంప్రదాయాలను మరింత బలంగా నిలబెట్టే కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని మాట్లాడారు. ఈ కార్తీక మాసం అందరికీ శాంతి, సౌభాగ్యం, ఆరోగ్యాన్ని తీసుకురావాలి అని ఆకాంక్షించారు.కార్తీక మాస పూజ కార్యక్రమాలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్,ఆలయ కార్యనిర్వాహక అధికారి అనిల్, ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్ర శర్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమార్ యాదవ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళా శక్తి భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

నాణ్యత తో చేపట్టాలి.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ : లోకల్ గైడ్ : నిర్మల్ గ్రామీణ మండలంలోని నాగ్నాయిపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనం పనులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవన నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భవన నమూనా మ్యాపులను పరిశీలించి, అవసరమైన సవరణలపై సూచనలు చేశారు.భవన నిర్మాణం నాణ్యవంతంగా, సమయానికి పూర్తి కావాలని, సరిపడినంతమంది కూలీలను నియమించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ప్రదేశం కేటాయించాలన్నారు. భవనం చుట్టూ హద్దుల గుర్తులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఇందిరా మహిళా శక్తి భవనాలు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతను పెంపొందించేందుకు చేపట్టిన ప్రాధాన్యమైన కార్యక్రమమనికలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు నిర్మాణ పనుల పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ పట్టణంలోని బంగాల్‌పేట్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతోందని, పనులను నాణ్యవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. దశలవారీగా నిధులు విడుదల చేయడం జరుగుతుందని, అధికారులు పర్యవేక్షణను క్రమం తప్పకుండా కొనసాగించాలని కలెక్టర్ అన్నారు. నిరుపేద లబ్ధిదారుల తమ సొంత ఇంటి కలను నెరవేర్చినందుకు ప్రభుత్వానికి, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ చందు జాదవ్, డీఈ తుకారం రాథోడ్, ఏఈఈ చందన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్లు ప్రభాకర్, రాజు, ఎంపీడీవో గజానన్, హౌసింగ్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబాలకు పీఎస్ఆర్ ట్రస్ట్ సాయం



ఏదులాపురం : లోకల్ గైడ్ :మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల మరణించిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఈ సాయం అందించారు.గత నెల సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 20 వరకు మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున సహాయం బుధవారం పంపిణీ చేశారు.జలగం నగర్, కేబీఆర్ నగర్, ఆర్టీసీ కాలనీ, పెద్దతండా, వరంగల్ క్రాస్ రోడ్, గుర్రాలపాడు, ఇందిరమ్మ కాలనీ, గుదిమళ్ల, తెల్దారుపల్లి, మద్దులపల్లి, బారుగూడెం, ఏదులాపురం, సూర్యనగర్, చిన్నతండా, సత్యనారాయణపురం, రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాల్లో మొత్తం 37 కుటుంబాలు లబ్ధి పొందాయి.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## శరవేగంగా బంధం కొమ్ము రహదారి విస్తరణ పనులు

-త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశాలు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో రవాణా సౌకర్యాలను మెరుగు పరచాలనే లక్ష్యంతో చేపట్టిన బంధం కొమ్ము రహదారి విస్తరణ పనులు శరవేగంగా సాగుతున్నాయని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. చందానగర్ శ్రీదేవి థియేటర్ నుండి బంధం కొమ్ము మీదుగా మహాత్మా గాంధీ విగ్రహం వరకు 150 అడుగుల వెడల్పుతో రూ.45 కోట్ల వ్యయంతో రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి.బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, నీటిపారుదల శాఖ డి.ఈ రామస్వామి, జిహెచ్ఎంసి ఏ.ఈ సౌమ్య తదితరులతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రహదారి విస్తరణలో తలెత్తుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. రహదారి పూర్తయిన వెంటనే ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ : కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహ పురోగతిని బుధవారం కలెక్టర్ పరిశీలించారు. విగ్రహ నిర్మాణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిపాదించిన నమూనాలో, అత్యంత నాణ్యంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పన జరగాలన్నారు. నిర్ణీత గడువులోగా విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## " నాట్య శ్రీ ఉదయశ్రీకి ప్రతిష్టాత్మక "వృంద్రాణి అవార్డు "



(లోకల్ గైడ్ మహబూబాబాద్) చెన్నైకి చెందిన ప్రముఖ సాంస్కృతిక సంస్థ "ది లాస్య ఆర్గనైజేషన్" ప్రతీ సంవత్సరం భారతీయ శాస్త్రీయ నృత్య కళారంగంలో విశిష్ట ప్రతిభ చూపిన కళాకారులను గుర్తించి, వారికి ప్రతిష్టాత్మక లి"వృంద్రాణి అవార్డు"లిను ప్రదానం చేస్తుంది. ఈ అవార్డు భారతీయ నాట్య సంప్రదాయాలను నిలబెట్టేందుకు, ప్రపంచ వేదికలపై భారతీయ నాట్య ప్రాముఖ్యతను ప్రతిష్ఠించేందుకు సేవలందిస్తున్న కళాకారులను సత్కరించేందుకు ప్రతి ఏడాది అందజేయబడుతుంది. అందుకు గాను ఈ ఏడాది సీజన్-5లో, కూచిపూడి నృత్య విభాగంలో మహబూబాబాద్‌కు చెందిన ప్రముఖ నృత్య కళాకారిణి, తాండవ కృష్ణ నృత్యాలయ డైరెక్టర్ శ్రీమతి నాట్య శ్రీ ఉదయశ్రీ ని ఈ అవార్డుకు ఎంపిక చేశారు.అక్టోబర్ 19న -20 చెన్నైలోని చారిత్రాత్మక ఎగ్మోర్ ఆడిటోరియంలో జరిగిన ఘనమైన వేడుకలో ది లాస్య ఆర్గనైజేషన్ అధినేత రాజ్ మరియన్ చేతుల మీదుగా నాట్య శ్రీ ఉదయశ్రీ ఈ అవార్డును స్వీకరించారు. కార్యక్రమానికి ప్రముఖ నృత్య గురువులు, కళాకారులు, మరియు కళాభిమానులు హాజరయ్యారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో భారత దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల కళ కారులు. పాల్గొన్నారు. జాతీయ స్థాయి ఛానెల్స్ లో ఇంటర్వ్యూ ఎంతో ఉత్సాహంగా,ఈ అవార్డు ఎంపిక ప్రక్రియలో కళాభిమానుల ఓట్లతో పాటు నిపుణుల కమిటీ అభిప్రాయాలు కూడా పరిగణనలోకి తీసుకోబడ్డాయి. ఇది నాట్య శ్రీ ఉదయశ్రీ గారి కృషికి ప్రజా మరియు నిపుణుల స్థాయిలో లభించిన విశేష గుర్తింపు.ఈ సందర్భంగా నాట్య శ్రీ ఉదయశ్రీ మాట్లాడుతూ ,"ఈ ప్రతిష్టాత్మక అవార్డు నాకు గౌరవం మాత్రమే కాదు, మరింత బాధ్యతను కూడా గుర్తుచేస్తోంది. కూచిపూడి కళా సంప్రదాయాన్ని ఆధునిక తరం దగ్గరికి తీసుకురావడమే కాకుండా, అది తన ప్రామాణికతను కోల్పోకుండా భవిష్యత్ తరాలకు అందించాలనే సంకల్పంతో ఉన్నాను అని ,రాబోయే రోజుల్లో తాండవ కృష్ణ నృత్యాలయ పరిశోధన కేంద్రం ద్వారా కూచిపూడి, పేరిణి, ఆదివాసీ, గిరిజన మరియు తెలంగాణ ప్రాంతీయ నాట్యాలపై లోతైన పరిశోధన కొనసాగిస్తాను అని ఈ పరిశోధనలు భారతీయ నృత్యరూపాల విలువను ప్రపంచస్థాయిలో మరింత వెలుగులోకి తేవడంలో తోడ్పడతాయి," అని తెలిపారు.

# అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం సరైన తేమ, నాణ్యత ప్రమాణాలు కలిగి ఉన్నట్లయితే తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని చెప్పారు.బుధవారం ఆమె దాన్యం సేకరణ పై పౌర సరఫరాలు, సంబంధిత శాఖల అధికారులతో తన ఛాంబర్ లో సమీక్షించారు.ఎక్కువ రోజులు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం ఉండడం వల్ల వర్షానికి తడిసిపోయే ప్రమాదం ఉందని, అందువల్ల వచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేసి, తేమను చూసి సరైన ప్రమాణాలతో ఉంటే తక్షణమే కొనుగోలు చేసి అప్పటికప్పుడే మిల్లులకు పంపించాలని చెప్పారు.వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతులు పూర్తి నాణ్యతతో కూడుకున్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని,తాలు,తరుగు ,చెత్త,చెదారం లేకుండా, అలాగే సరైన తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తెచ్చినట్లయితే తక్షణమే కొనుగోలు చేసేందుకు అవకాశం ఉంటుందని, లేనట్లయితే వర్షం వల్ల ధాన్యం తడిసిపోతుందని, దానివల్ల రైతులకు ,నిర్వాహకులకు ఇబ్బందులు ఏర్పడతాయని తెలిపారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్ ,నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ధాన్యం సేకరణ నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,జిల్లా సహకార అధికారి పత్యా నాయక్,ఆర్టీవో అధికారులు, తదితరులు ఉన్నారు.

## పాఠశాలల్లో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ

పనుల పురోగతిపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



ఖమ్మం : లోకల్ గైడ్ :పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల పురోగతిపై బుధవారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో 44 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. పెండింగ్ పనులు పూర్తి చేసి ఎంబీ రికార్డులు వివరాలు నమోదు చేస్తే వెంటనే బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. 44 పాఠశాలల్లో పనుల పురోగతి వివరాలను పాఠశాలల వారిగా రివ్యూ చేసి అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. అక్టోబర్ నెలాఖరు వరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలలో పాఠశాలకు నీరు సరఫరా లేని పక్షంలో సమీపంలో మిషన్ భగీరథ పైప్ లైన్ నుంచి కనెక్షన్ అందించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల సకాలంలో పూర్తి కాని పక్షంలో సంబంధిత పాఠశాల సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారుల వేతనంలో కోత విధించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, ఎంపీడీఓలు, ఎం.ఈ.ఓ. లు, సంబంధిత పాఠశాలల హెడ్ మాస్టర్ లు, ఏఈలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి. - కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు

- పెద్దేముల్ ఎస్సై వేణు కుమార్ వెల్లడి.



లోకల్ గైడ్/ తాండూర్: అనుమానాస్పద స్థితిలో ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు, ఎస్సై వేణు కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం ఘాజీపూర్ గ్రామానికి చెందిన కురువ చంద్రమ్మ(73) కొడుకు, కోడలితో నివసిస్తుంది.మంగళవారం కొడుకు రాములు గ్రామంలో ఓ వ్యక్తి అంత్యక్రియలకు వెళ్లాడు. కోడలు పొలం పనులకు వెళ్ళింది.మధ్యాహ్నం సమయంలో రక్తం గాయాలతో పడి ఉన్న చంద్రమను చూసి స్థానికులు కొడుకు, కోడలికి సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న కోడలు నర్సమ్మ హుటాహుటిన ఇంటికి చేరుకొని రక్తపు మడుగులో పడి ఉన్న చంద్రమ్మను చూసి, వైద్యం నిమిత్తం తాండూర్ లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 6 గంటలకు చంద్రమ్మ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వేణు కుమార్ వెల్లడించారు.

## పంచాయతీ కార్యదర్శి పై దాడి.

- చంపుతానంటూ కార్యదర్శికి బెదిరింపులు.

- బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు.



లోకల్ గైడ్/ తాండూర్: పంచాయతీ కార్యదర్శి పై ఓ వ్యక్తి దాడికి పాల్పడిన ఘటన వికారాబాద్ జిల్లా పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై వేణు కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... బాసుపల్లి గోపాల్ తట్టేపల్లి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే అదే గ్రామానికి చెందిన లాల్ సింగ్,అనే వ్యక్తి వారం క్రితం కార్యదర్శి గోపాల్ దగ్గరకు వచ్చి గ్రామంలోని భవాని మందిర్ దగ్గర గల బోర్ మోటార్ మరమ్మత్తు గురించి అడగగా, అట్టి విషయాన్ని పరిశీలిస్తానని అతనికి చెప్పడం జరిగింది. ఈ నేపథ్యంలో ఈ నెల 21తేదిన గోపాల్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఉండగా ఉదయం 11 :00 గంటలకు లాల్ సింగ్ తన దగ్గరకు వచ్చి బోర్ మోటార్ విషయమై ఇష్టం వచ్చినట్లు బూతు మాటలు తిట్టడమే కాకుండా, చేతులను మెలివేసి, తనపై దాడి చేశాడు. అంతే కాకుండా నువ్వు మా గ్రామంలో ఉద్యోగం ఎలా చేస్తావో చూస్తా నిన్ను చంపేస్తా అని బెదిరించి, విధులకు ఆటంకం కలిగించినట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలో బాధితుడు గోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వేణు కుమార్ వెల్లడించారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com

గురువారం -23- అక్టోబర్,- 2025

## అమరవీరుల దినోత్సవం రక్త దాన శిబిరం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్). 12వ బెటాలియన్ అన్నెపర్తి లో పోలీస్ అమరవీరుల దినోత్సవం సంధర్భంగా రెండవ రోజు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి నల్గొండ వారికి బ్లడ్ డొనేషన్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ కె . వీరయ్య కమాండెంట్ సార్ గారు మాట్లాడుతూ పోలీస్ అమర వీరుల,దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం బ్లడ్ డొనేషన్ నిర్వహించడం జరుగుతుంది. పోలీస్ అమరవీరుల త్యాగాలనకు గుర్తుగా రక్తదానం చేసుతున్నాము మనము వేరే వారికి బ్లడ్ ఇవ్వటం వలన శరీరంలోకి కొత్త రక్తము ఉత్పత్తి అవుతుంది.అదేవిధంగా నిరుపేద ప్రజలకు ప్రతి సంవత్సరం జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ కి బ్లడ్ ని అందిస్తున్నామనీ తద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడగలుగుతున్నామని వారు ఉద్యోగ బాధ్యతతో పాటు సమాజ సేవ చేయడం అభినందనీయమని బ్లడ్ కొనే పరిస్థితిలో లేనివారికి ఆ పద సమయంలో ప్రజలకు రక్తదానం చేయడం కోసం మా బెటాలియన్ సిబ్బంది అందరం ఎప్పుడూ అందుబాటులో ఉంటామని అదే విదంగా వారు చెప్పడం జరిగింది. ఇంకా ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ కమండెంట్ శ్రీ అంజనేయరెడ్డి , నర్సింగ్ వెంకన్న సార్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ శ్రీమతి ఆర్. షర్మిలాదేవి ,యూనిట్ సిబ్బంది రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ గోలి అమరేందర్ రెడ్డి ఆర్ ఐ లు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## విద్య జీవిత గమనాన్నే మార్చేస్తుంది




చర్ల : లోకల్ గైడ్ :విద్య జీవిత గమనాన్నే మార్చి వేస్తుందని హైదరాబాద్ సాఫ్ట్ వేర్ ఉద్యోగిని నల్లూరి అభినయ అన్నారు. చర్లకు చెందిన నల్లూరి మురళీ – సుబద్రకుమారిల మనుమడు, నల్లూరి రంజిత్ – అభినయల కుమారుడు శ్రేయాన్స్ జన్మదినం సందర్భంగా వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయం విద్యార్ధులకు దుస్తులు, బిస్కెట్స్, చాక్లెట్స్ ను అందచేసారు. ఈ సందర్భంగా వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు అద్యక్షతన జరిగిన సమావేశంలో అభినయ విద్యార్ధులను ఉద్దేసించి మాట్లాడారు. చదువుతోనే సార్ధకత ఉంటుందని, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టిసారించి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ కంపెనీ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇక్కడి నిలయ స్దితిగతులు తమను ఆకట్టుకున్నాయని తెలిపారు. వనవాసీ సంస్ద అవసరాలను తీర్చేందుకు తాము సిద్దంగా ఉంటాలని వెల్లడించారు. వనవాసీ జిల్లా సంఘటనా కార్యదర్శి కోరం సూర్యనారాయణ మాట్లాడుతూ తమ సంస్ద గిరిజనుల అభ్యున్నతి కొరకు పని చేస్తుందని ఇందుకు గాను దేశ వ్యాపితంగా బాల, బాలికలకు అనేక వసతి గృహాలను ఏర్పాటు చేసి విద్యాబుద్ధులు నేర్పిస్తోందని వెల్లడించారు. తమ వసతి గృహాలలో విద్యతో పాటు వినయ విధేయతలు నేర్పుతారన్నారు. నిలయ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నర్సింహారావు మాట్లాడుతూ సంస్ద ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం తీసుకోదని కేవలం దాతల ద్వారా నడుస్తుందని తెలిపారు. దేశభక్తులను తయారు చేసే సంస్దకు సహకారమందించాలని పిలుపు నిచ్చారు. గిరిజన పోరాట యోధుడు కొమరం భీం జన్మదినం రోజున కొమరం భీం విద్యార్ది నిలయం విద్యార్ధులకు వితరణ అందచేయడం హర్షనీయమని పేర్కొన్నారు. గిరిజనుల అభ్యున్నతి కొరకు సంస్ద అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఇందులో బాగంగా ఈ నెల 26 న అచ్చంపేట లో రూ. 25 లక్షల వ్యయంతో 111 జంటలకు వివాహాలను చేస్తోందని వెల్లడించారు. కార్యక్రమంలో నిలయ కమిటీ అద్యక్షులు తాటి పాపారావు, కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, సభ్యురాలు పోలిన రమాదేవి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

-పట్టణ రోడ్ల గుంతలు పూడ్చివేత,

స్కూల్ జోన్ భద్రతపై దృష్టి-కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఖమ్మం జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమగ్ర కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..పట్టణ ప్రాంతాలలో రోడ్ల గుంతలను గుర్తించి వెంటనే పూడ్చి వేయాలని, నాణ్యతతో పనులు చేయాలని సూచించారు. వైరాలో రోడ్డు మీదకు సీవరేజ్ రాకుండా సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. అక్టోబర్ 24న బైపాస్ నుండి కలెక్టరేట్ వరకు అధికారులు ఫీల్డ్ విజిట్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై అక్టోబర్ 29నాటికి నివేదిక సమర్పించాలని తెలిపారు. పాఠశాలల వద్ద స్కూల్ జోన్ బోర్డులు, గోస్లో సూచనలు, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని, స్కూల్ యాజమాన్యాలు విద్యార్థుల రాకపోకల సమయంలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. నగరంలోని బస్ బేలను పాదచారులకు అనుకూలంగా మార్చాలని, ట్రాఫిక్ నియంత్రణలో ఏఐ సాంకేతికతను ఉపయోగించి రాంగ్ సైడ్ డ్రైవింగ్, ఉల్లంఘనలను గుర్తించి జరిమానాలు విధించాలని తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ.. ఎన్‌హెచ్ జంక్షన్‌ల వద్ద రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని, పార్కింగ్ సదుపాయం లేని కొత్త పాఠశాలలకు అనుమతులు ఇవ్వవద్దని సూచించారు. మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ..నగరంలో ఏర్పడిన 470 గుంతలలో 350 పూడ్చివేశామని, నేషనల్ హైవే తరహాలో లైన్ మార్కింగ్, జీబ్రా క్రాసింగ్ పనులు ప్రారంభమయ్యా యని తెలిపారు. ఫుట్‌పాత్ లను పాదచారులకు అనుకూలంగా మార్చి విద్యాసంస్థల సమీపంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలు పై హైదరాబాద్ లో పలువురు ఓ ఎస్ డి అధికారులను కలిసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.



ఖమ్మం జిల్లా సత్తుపల్లి: లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ అద్దులూరి లక్ష్మణ్ గారు మరియు వాకిటి శ్రీహరి గారి ఇరువురు ఓ ఎస్ డి అధికారులను కలిసి సత్తుపల్లి నియోజకవర్గం లో అభివృద్ధి కార్యక్రమాలు పై వారికి పత్రాలు అందించిన.... సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు. వివరాలు సత్తుపల్లి అర్బన్ పార్క్ లో మరియు సత్తుపల్లి నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ పాఠశాల, కళాశాల లో మరియు అన్ని మండలాల హెడ్ క్వాటర్స్ లో నూతన జిమ్ సెంటర్ లు ఏర్పాటు చెయ్యాలి అని కోరారు. ఎస్సీ ఎస్టీ నూతన కమ్యూనిటీ హాల్ లు సత్తుపల్లి నియోజకవర్గం లో పలు గ్రామాల్లో ఏర్పాటు చెయ్యాలి అని కోరారు. సత్తుపల్లి నియోజకవర్గం లో పలు గ్రామాల్లో నూతన ఖబరిస్తాన్ లు ఏర్పాటు చెయ్యాలి అని కోరారు... సత్తుపల్లి నియోజకవర్గం పలు అభివృద్ధి కార్యక్రమాలు పై అధికారులతో చర్చించిన మట్టా రాగమయి దయానంద్ గారు , ఎమ్మెల్యే సత్తుపల్లి నియోజకవర్గం

## వరంగల్ ఉర్సు బొడ్రాయి లో పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగుల మీద నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలి...

అదే ప్రదేశంలో పూలే కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం,స్థానిక నాయకులు వెంటనే పనులను చేపట్టాలివిగ్రహ రక్షణ కోసం తగు చర్యలు తీసుకోవాలి వరంగల్ బీసీ జాక్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్) :తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి వరంగల్ జిల్లా మీడియా మిత్రులకు నమస్కరించి మాట్లాడుతూ, మన దేశానికి తొలి విద్య గురువు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని దౌసన్ చేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ తెలంగాణ కొమురయ్య మాట్లాడుతూ వరంగల్ ఉరుసు బొడ్రాయి దర్గా దగ్గర మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రము రోడ్డు పక్కన సైడి డ్రైనేజీ కాలువలో పెట్టినారు విగ్రహం పెట్టిన నాయకులకు మానవత్వం ఉన్నదా ఆత్మ పరిశీలించుకోండి ఒక దేశ విద్య గురువుది డ్రైనేజీ కాలువలో విగ్రహం పెడతారా ఎంత అవమానపరిచినట్టు మెయిన్ రోడ్డు జంక్షన్ లు ఎన్నో ఉన్నాయి సెంటర్ పాయింట్లు, మెయిన్ రోడ్ సెంటర్ కూడలి మీద పెట్టే విగ్రము సైడి డ్రైనేజీ కాలువలో మూత్రా విసర్జన చేసే కాడ చాటుగా పెట్టారు, ఇప్పటికీ రెండుసార్ల విగ్రహాన్ని దంసం చేసినా అదే ప్లేస్ లో బీసీలపై కుట్ర పూర్వ కాంగానే రాజకీయ కుట్రలతోనే బీసీ రిజర్వేషన్ కోసం పోరాటం చేస్తుంటే బందులు పాటిస్తుంటే బీసీలకు రిజర్వేషన్ రావద్దని అగ్రవర్ణాల బ్రాహ్మణిజం రాజకీయ కుట్రలతోనే జ్యోతిరావు పూలే విగ్రహాన్ని దౌసం చేస్తున్నారు, విగ్రహాన్ని దౌసం చేసిన వ్యక్తి దొరికిన అతనిపై చర్య తీసుకొని జైల్లో పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం, పూలేను ఆవమనపరిస్తే బీసీ ఎస్సీ ఎస్టి ప్రజలను అవమానపరిచినట్టే ఇప్పటికైనా బిసి రాజకీయ నాయకుల్లారా బీసీ ప్రజలారా అందరూ పోరాటానికి రోడ్డు ఎక్కండి బీసీ అన్యాయాలపై ఎదురించండి బీసీ కులాలు 130 ఉన్నాయి బీసీ జనాభా 60 శాతం ఉన్నాము మనమెంతో మనకంత వాటా శాతం రిజర్వేషన్ కోసం బీసీ లో పుట్టిన కుల సంఘాలు కులస్తులు ప్రతి ఇంటి నుండి పోరాటానికి, ధర్నాలు, ప్రతి ఒక్క బీసీ పోరాటం చేయాలి మన బీసీ రాజకీయ పార్టీకి మనం ఓట్లు వేసుకొని మన రాజ్యాధికారాన్ని సాధించుకోవాలి అప్పుడే మన బీసీలకు మనమెంత ఉన్నామో మనకంత వాటా రిజర్వేషన్ సాధించుకుంటాం అన్నారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే.

- ఘనంగా సన్మానించిన మాజీ జడ్పిటీసి దంపతులు.



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని నర్సపూర్ గ్రామంలో పెద్దేముల్ మాజీ జడ్పీటీసీ ఉప్పరి స్వరూప మల్లేశంల యొక్క నూతన గృహప్రవేశంలో బుధవారం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ క్రమంలో మల్లేశం దంపతులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మల్లేశం కుటుంబ సభ్యులను ఆశీర్వదించి వారు ఏర్పాటు చేసిన విందు భోజనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ జయంతి వేడుక



చర్ల : లోకల్ గైడ్ :తుడుం దెబ్బ ఆఫీస్ ప్రాంగణంలో ఘనంగా కొమురం భీం 124 వ జయంతి ఉత్సవాలు ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ తాటి రామకృష్ణ పాల్గొని మాట్లాడారు. గోండు బెబ్బులి ఆదివాసుల ఆరాధ్య దైవం కొమరం భీమ్ చేసిన నినాదంతోనే మన జాతి ఉద్యమాల కొనసాగాలని, కొమరం భీం స్ఫూర్తితో రాబోయే కాలంలో జరిగే ప్రతి ఒక ఉద్యమాన్ని యువత కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరైన నూగురు తాలూకా(చర్ల) వ్యవసాయ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీను, జెండా ఎగరేసి కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి కొమరం భీమ్ చేసిన పోరాటాన్ని తలుచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క సమస్య ఉద్యమంతోనే సహకారం అవుతుందని, ఆదివాసి సంఘాలకు ఎప్పుడూ కూడా మా తోడ్పాటు ఉంటుందని అన్నారు. ఆదివాసి నాయక్ పోడ్ సంఘం రాష్ట్ర నాయకులు పున్నం రామకృష్ణ మాట్లాడుతూ ఆదివాసి 9 తెగలు ఒక్కతాటిపైకి వచ్చి ఉద్యమం చేస్తుందంటే దానికి మూలం గోండు బెబ్బులి కొమరం భీమ్ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ మడకం పద్మ కొమరం భీమ్ జయంతికి హాజరై ఏజెన్సీలో ఆదివాసులకి పదవులు రావడానికి కొమరం భీమ్ అని గుర్తు చేశారు. ఆదివాసి హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు ఇర్ప రాజు హాజరై మాట్లాడుతూ ఇప్పుడు 5వ షెడ్యూల్ 6వ షెడ్యూల్ 1/59,1/70 చట్టాలు పెస చట్టం ఆదివాసి రిజర్వేషన్లు ఆదివాసి హక్కులు అటవీ హక్కు చట్టాలు ఉన్నాయంటే దానికి మూలం స్వర్గస్తులైన కొమరం భీం దాదా అని అన్నారు. అదేవిధంగా ఏజెన్సీలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లు అమలు చేయకూడదని అన్నారు. ఏజెన్సీలో ఆదివాసి హక్కులకై యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు గొంది లీలా ప్రసాద్, మాజీ ఎంపీటీసీ గొంది ముయ్యన్న, గోండ్ వాన సంక్షేమ పరిషత్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, తుడుం దెబ్బ మండల నాయకులు సోడి అనిల్, తాటి శ్రీను, కనితి శ్రీను, తిప్పాపురం మాజీ సర్పంచ్ కారం కన్నారావు, రాజ్ కుమార్, అనిల్ కుమార్, యాలం నరసింహారావు, వేల్పుల శివ, ఆదివాసి అడ్వకేట్ ఫోరం పర్షిక సోమరాజు, సున్నం రమేష్, సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా బిసీ రిజర్వేషన్ల సాధన సమితి పిలుపు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద రేపు శుక్రవారం బిసి ఇంటలెక్చువల్ ఫోరం నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ బుధవారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన వాగ్దానం మేరకు బీసీలకు 42% విద్యా, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం రెండు వేర్వేరు బిల్లులను ఆమోదించి గవర్నరుకు పంపగా, దానిని కేంద్రానికి పంపడం జరిగిందని అన్నారు. అక్కడ రెండు బిల్లులు పెండింగులో ఉన్నాయి. ఈ లోపు రాష్ట్ర ప్రభుత్వం కేవలం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడానికి ప్రత్యేకంగా పంచాయతి రాజ్ చట్ట సవరణ బిల్లును ఆమోదించి గవర్నరుకు పంపగా దానిని ఆమోదించకుండా పెండింగ్ పెట్టడం జరిగింది అన్నారు. చివరగా జిఓ. తీసుకొచ్చిఎన్ని కలను 42, శాతం రిజర్వేషన్లతో నిర్వహించాలని ప్రయత్నించగా హైకోర్టులో కేసువేసి అడ్డుకోవడమైందని తెలిపారు. దాంతోప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్ ఎల్ పి వేయగా డిస్మిస్ చేసి హైకోర్టులో తేల్చుకోమని చెప్పడం జరిగిందని తెలిపారు ఈ క్రమంలో విద్యా, ఉద్యోగాలు, స్థానిక సంస్థల రిజర్వేషన్లు సాధించడానికి ఏకైక పరిష్కారం ఉద్యమమే అనే నిర్ణయాని కొచ్చిన బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు చిరంజీవులు, చీఫ్ జస్టిస్ ఈశ్వరయ్య, బాలరాజ్ గౌడ్, డాక్టర్ విశారదన్ లు కలిసి 42% రిజర్వేషన్ల సాధన సమితిని స్థాపించి అక్టోబర్ 24 న ఇందిరాపార్క్ వద్ద ఒక రోజు మహ ధర్నా చేపట్టాలని నిర్ణయించామన్నారు. ఈ ధర్నాను బీసీ సమాజమంతా విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం తరపున రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు ప్రొఫెసర్ విజయబాబు, ప్రొఫెసర్ సిహెచ్. రాములు, ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ కె. వీర స్వామి, డాక్టర్ ఎ. తిరుపతి, కొలిపాక ప్రకాష్, కె. విక్రమ్, బీసీ, ఎస్సీ, ఎస్టీ జాక్ తరపున ఉమ్మడి జిల్లా చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య, కో ఆర్డినేటర్లు పొదలసాయి బాలు, మేకల సుమన్, చక్క సురేష్, కె. నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా యాదవుల సదర్ ఉత్సవాలు

-పాల్గొన్న..రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివిధ బస్తీలలో ఘనంగా జరిగిన సదర్ ఉత్సవాలలో పాల్గొన్న బీజేపీ ఎమ్మెల్యే కాంటెస్టెంట్ అభ్యర్థి, ఇంచార్జి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలకు దీపావళి, సదర్ శుభాకాంక్షలు తెలిపారు. సదర్ ఉత్సవాలు యాదవుల సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతను ప్రతిబింబిస్తాయి. పశువులను పూజించడం ఆనందకరమైనది. 1956 నుంచి ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకునే ఈ వేడుక మన జీవితాలలో ఆనందం, ఐక్యతను నింపాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, స్థానిక ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొని సదర్ ఉత్సవాలు విజయవంతం చేసారు.

## ఫుట్ పాత్ వ్యాపారాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదు - రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసిపి బాలాజీ






రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ): రోడ్లు, ఫుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తూ ట్రాఫిక్ సమస్యను సృష్టిస్తే ఏమాత్రం సహించేది లేదని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసిపి బాలాజీ హెచ్చరించారు. బుధవారం అత్తాపూర్ లా అండ్ ఆర్డర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజు ఇతర పోలీస్ సిబ్బంది కలిసి అత్తాపూర్ నుంచి ఆరాంఘర్ వైపు సర్వీస్ రోడ్డు లో ఫుట్ పాత్ వ్యాపారాలు చేసే తోపుడు బండ్లు, ఇతర చిరు వ్యాపారాలను తొలగించారు. అసలే ట్రాఫిక్ రద్దీగా ఉండే ఈ సర్వీస్ రోడ్డులో అక్రమ వ్యాపారాలతో ఈ రోడ్డు మార్గంలో వెళ్లే వాహనదారులు పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయని ఏసిపి బాలాజీ తెలిపారు. అందుకోసం రోడ్డు ను ఆక్రమించిన వాటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అట్టిబండ్లకు చలాన్లు వేయడంతోపాటు తొలగించడం జరిగింది అన్నారు. వీటిపై చట్టపరమైన చర్యలు మోటార్ వెహికల్ చట్టప్రకారం తీసుకోవడం జరిగిందన్నారు. ఇక మీదట ఎవరైనా అక్కడ వాహనాలు గాని తోపుడుబల్లు గాని పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించినచో అట్టి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంద ఏసిపి హెచ్చరించారు.

## హరోం హర -కార్తీక్ దామోదర

## శివ, కేశవుల నామస్మరణ తో మార్మోగిన శివాలయాలు



శంషాబాద్ , అక్టోబర్ 22: (లోకల్ గైడ్): కార్తీక మాసం తొలిరోజు బుధవారం పర్వదినం పురస్కరించుకుని శంషాబాద్ , షాబాద్ షాబాద్ పరిధిలోని శివాలయాలు, వైష్ణవాలయాలు భక్తుల శివ, కేశవ నామ సంకీర్తనలతో, స్మరణతో మారు మ్రోగినవి. ఆయా ఆలయాల అర్చకులు తెల్లవారుజామున రుద్రాభిషేకం , కైంకర్యములు నిర్వహించారు. సిద్దేశ్వరాలయము, అమ్మపల్లి దేవాలయం, శ్రీ శ్రీ చిన్న జీయర్ ఆశ్రమం భక్తులతో కిటకిటలాడినవి. జనం రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఆలయాలలో నిర్వహించిన తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదాన్ని స్వీకరించి కృతర్థులైనారు.

## రామచంద్రాపురం సదర్ లో పాల్గొన్న

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): రామచంద్రపురం యాదవ్ సంఘం సదర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ, సండే మార్కెట్ లో ఏర్పాటు చేసిన సదర్ ఉత్సవాలలో పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యాదవు లందరికి సదర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యాదవ సోదరులు దున్నపోతులను అందంగా అలంకరించి వాటితో విన్యాసాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ ను యాదవుల సంప్రదాయ పద్ధతిలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ్ సంఘం సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమరం భీమ్ జయంతి!



అశ్వరావుపేట ఆర్సి/ కొమరం భీమ్ 124 వ జయంతి సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో దమ్మపేట మండల కేంద్రంలో కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి కొర్సా వెంకటేష్ దొర మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం ఉద్యమించిన కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు చేస్తామని ఆదివాసీల హక్కులు చట్టాలను రక్షించాలని అందుకు ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘ నాయకులు కురసం చిన్నరాజు కొర్సా వీధరాజు పెనుబల్లి రమేష్ తాటి సాయి ధారబోయిన నాగబాబు మీడియం కృష్ణ కూరం శ్రీను నాయక పోడు సంఘ నాయకులు గుళ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షుని సన్మానించిన ఎమ్మెల్యే జిఎంఆర్..



దేవరకద్ర తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి బుధవారము మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపి శలువతో ఘనంగా సన్మానం చేశారు. అలాగే బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని మరింత పరుగులు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓబిసి నుంచి అడిషనల్ ఇంచార్జిగా శ్రీనివాస్ నియమకం



వచ్చే నెలలో జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా సోమాజిగూడ ప్రాంతానికి కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నుంచి అడిషనల్ ఇన్చార్జిగా టిపిసిసి రాష్ట్ర ఓబిసి వైస్ ప్రెసిడెంట్ టీ సి శ్రీనివాస ముదిరాజును నియమించినట్లు రాష్ట్ర ఓబిసి చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ బుధవారము ఒక ప్రకటనలో ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా నన్ను నియమించినందుకు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి అభ్యర్థి గెలుపు కోసం తాను నిరంతరంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. నాపై నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించినందుకు శ్రీకాంత్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఎంపీడీవో కార్యాలయంలోని పిఐఓ అధికారులు అండగా నిలుస్తున్న డిపిఓ అధికారి




సిర్పూర్ టి :కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ టి నియోజకవర్గంలోని కొన్ని మండలాలకు చెందిన ప్రజలు తమ ఎంపీడీవో కార్యాలయాలలో ఆర్టిఐ దరఖాస్తులు పెట్టుకుంటే సంబంధిత పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులు ఆ దరఖాస్తుదారులు కోరిన పూర్తి అంశాలకు సంబంధించిన సమాచారం పంపకుండా అసంపూర్తిగా సమాచారం పంపించి చేతులు దులుపుకుంటున్నారు చింతలమానపల్లి మండలంలోని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి పెంచికల్పేట్ మండలంలోని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి కాగజ్నగర్ మండలంలోని ప్రజా సమాచార అధికారులు అ దరఖాస్తుదారులకు తప్పుడు సమాచారం పంపించడంతో ఒకటవ అప్పిలేట్ అధికారి కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని పంచాయతీరాజ్ ఆఫీస్ డిపిఓ అధికారికి సెక్షన్ (19)(1) ను అనుసరించి గత తేదీ (22)(19)(2025) నాడు ఆర్టిఐ దరఖాస్తు పెట్టుకోగా ఒక నెల గడిచిన కూడా డిపిఓ ఆఫీస్ నుండి ఎలాంటి స్పందన లభించడం లేదు అనె అనుమానం ప్రజలల్లో ఏర్పడింది. ఎంపీడీవో కార్యాలయంలోని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులకు డిపిఓ అధికారి అండగా నిలుస్తున్నారా అనే అనుమానం ప్రజలలో ఉన్నది ఇప్పటికైనా కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని డిపిఓ ఆఫీస్ అధికారి స్పందించి ఆర్టిఐ దరఖాస్తుదారులు కోరిన పూర్తి సమాచారం ఇవ్వాలని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులకు నోటీసులను జారీ చేసి తన ఆఫీసులో విచారణ చేసి పూర్తి సమాచారం ఇప్పించాలని ఆర్టిఐ దరఖాస్తుదారులు కోరుకుంటున్నారు

# గోదావరిఖని పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

## సమాజాభివృద్ధికి, నేరా నియంత్రణ కి యువత పోలీస్ తో భాగస్వామ్యం కావాలి: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్.



అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ ల ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, ఏసీపీ గోదావరిఖని ఎం. రమేష్ లతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... రక్తం అనేది జీవితాలను కాపాడడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అక్టోబర్ 21 పోలీసు వారోత్సవాల సందర్భంగా ప్రజల గురించి పోలీసు వ్యవస్థ ఏ విధంగా పనిచేస్తుంది, ఏ విధంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తు కలిసి పనిచేస్తున్నారు అనేది ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రాణాలు అరిప్పించిన వారి త్యాగాలను గుర్తు చేస్తూ రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు తమ విధి నిర్వహణలో ప్రజల రక్షణతో పాటు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా, పండగల సమయంలోనైనా ఎల్లవేళలా 24 గంటలు ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకై పోలీసులు విధులను నిర్వర్తిస్తారని దానితో పాటు ప్రజలకు అత్యవసర సమయంలో, ప్రమాద, ఆపద సమయంలో ప్రాణాల రక్షణ కొరకు, తల సేమియా వ్యాధిగ్రస్తులకు అవసరమైన రక్తం కోసం ఇలాంటి కార్యక్రమంలను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు. భవిష్యత్తులో ఇక్కడున్న చాలామంది యువత పోలీస్ శాఖ లో పనిచేయడానికి ఇష్టం తో, ఆసక్తి తో ప్రయత్నించే వారున్నారు. మీలాంటి యువతను ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత పోలీస్ తో కలిసి శాంతిభద్రత పరిరక్షణలో భాగస్వామ్యం అయ్యేలాగా అందరు కలిసి ఒక నిర్ణయం తీసుకోవాలని, అదేవిదంగా యువత ఎల్లప్పుడూ సమాజ శ్రేయస్సు, రక్షణ, నేరాల నియంత్రణ లో పోలీస్ కి సహకరిస్తూ సమాజాభివృద్ధికి బాధ్యతగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల లో భాగంగా కమీషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల ను స్పూర్తిగా తీసుకొని యువత బాధ్యత గా వ్యవహరిస్తూ ముందుకు వచ్చి పోలీస్ కి సహకరించాలని సూచించారు. ఈ రక్తదాన శిబిరం లో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి రమేష్, సిఐలు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్ఐ రమేష్, రామగుండం ఎస్ ఐ సంధ్యారాణి, పోలీస్ స్టేషన్ సిబ్బంది తో పాటు నగరానికి చెందిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువకులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా తల సేమియా వ్యాధిగ్రస్తులకు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఎస్సైలు రమేష్, అనూష, రామగుండం ఎస్సై సంధ్యారాణి, అంతర్గం ఎస్ఐ వెంకట్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, జోన్ చైర్మన్ మల్లికార్జున్, రిజియాన్ చైర్మన్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపాక గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా రేపాక లక్ష్మణ్



రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు లసూచన మేరకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆదేశానుసారం మంథని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంథని మండల పరిధిలోని పుట్టపాక గ్రామంలో యూత్ కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో అధ్యక్షునిగా రేపాక లక్ష్మణ్, ఉపాధ్యక్షులు కన్నూరి జగదీష్, ప్రధాన కార్యదర్శి ఐలి సతీష్, కార్యదర్శి ఇల్లుటం శివమణి, కోశాధికారి కన్నూరి సదయ్యా, అధికార ప్రతినిధి కల్వల యశ్వంత్, ప్రచార కమిటీ కన్వీనర్ ఎండి ఫయాజ్ , కార్యవర్గ సభ్యులు రొడ్డ నరేష్, కన్నూరి సాయికుమార్, పవన్ కళ్యాణ్, బాబు, మునిగళ్ళ ప్రదీప్, కన్నూరి సుదర్శన్, రొడ్డ రాము, వెంకటేష్, ఆవుల సంపత్, మామిడి ఆదిత్య, చట్లపల్లి మణిదీప్, కొండపర్తి రాజేందర్ లను ఎన్నుకోవడం జరిగింది. మంథని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ ఐలి శ్రీనివాస్ మాట్లాడుతూ... గత పది సంవత్సరాలు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, అనేక పార్టీ కార్యక్రమలలో పాల్గొని ఎంతో విజయవంతం చేసుకుంటూ ముందుకు వచ్చారని వారి యొక్క సేవలను కొనియాడుతూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆదేశానుసారం నూతన కమిటీలను ఏర్పాటుకు నిర్ణయం చేయడం జరిగింది. గడిచిన 20 నెలల్లో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వేల కోట్లు మంథని నియోజకవర్గానికి తీసుకువచ్చారని మంథని నియోజకవర్గంలో హాస్పిటల్స్, స్కూల్లో, రోడ్లు, భవనాలు లు అన్ని కులాల సంఘాలకు భవనాలు, కమ్యూనిటీ హాలు, రింగ్ రోడ్లు మౌలిక సదుపాయాలను కల్పించడంలో వారు ఎంతో కృషి చేశారని వారు సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. శ్రీనుబాబు నిత్యం ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని కార్యకర్తను వెన్నుతట్టి ప్రోత్సహించి ఆర్థికంగా, రాజకీయంగా ముందుకు పోయే విధంగా వారు పాటుపడుతున్నారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకత్వం ఏ అభ్యర్థిని నిర్ణయిస్తారో అభ్యర్థికి విజయం కోసం యువజన కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరు కృషి చేస్తూ అభ్యర్థి విజయానికి సపోర్ట్ గా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి పథకాలను ప్రజలకు వివరిస్తూ, పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ ప్రజల మన్ననలు పొంది కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని యువజన కాంగ్రెస్ మిత్రులకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కోసం అవకాశాలు కల్పించడం కోసం నాయకత్వం తోటి మాట్లాడి వారి అవకాశం కల్పించి వారి యొక్క విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చాట్లపల్లి సంతోష్, ఉపాధ్యక్షులు ఎడ్ల శ్రావణ్, నాయకులు కాల్వల రాజేశం, పోరెడ్డి తిరుపతి రెడ్డి, కన్నూరి రాజబాబు, శ్రీనివాస్, మిట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టంతో చదువుకొని మంచి ఫలితాలు సాధించండి.. జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర యి అన్నారు. బుధవారం మండల పరిధిలోని డోకూరు గ్రామ శివారులో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆమె ఆకస్మికంగా చేశారు. పాఠశాలలో మంచి వసతులు కనిపిస్తున్నారా లేదా అని విద్యార్థులను ఆమె అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడకుండా ఇష్టంతో మంచిగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆటు పాఠశాలకు ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు సంపాదించాలని ఆమె కోరారు. అలాగే భోజన పథకాన్ని ఆమె పరిశీలించారు. విద్యార్థులకు మంచిగా నాణ్యమైన భోజనం అందించాలని ఆమె అక్కడ ఉన్న సిబ్బందిని కోరారు. అదేవిధంగా పాఠశాలలో ఉన్న స్టాక్ ను కూడా ఆమె పరిశీలించారు. అలాగే ఫిజిక్స్ విద్యార్థులతో మాట్లాడారు. కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ సేవేంద్ర ప్రతాప్, ప్రిన్సిపల్ అనురాధ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇసుక, మట్టి దందాలపై పెట్టిన శ్రద్ధ రోడ్డుపై పెట్టాలి...

ప్రాణాలు పోయేదాకా పట్టించుకోరా?

రహదారులు తీరుపై మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు ఆగ్రహం!



అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు , బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ములకలపల్లి మండలంలోఓ కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో అంకంపాలెం దాటిన తరువాత అడవి నుంచి రోడ్డు మార్గంలో అడుగడుగున గుంతలతో రోడ్డు దర్శనం ఇవ్వడంతో గంగారం వద్ద కారు దిగి పరిశీలించి స్థానికంగా ఉన్న వారితో మాట్లాడగా నిన్న రాత్రి కూడా ఈ గుంతల కారణంగా ప్రమాదం జరిగిందని ఎవరికి చెప్పిన పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు ఇచ్చిన పిలుపు మేరకు అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు గుంతలతో సెల్ఫీ దిగి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక మట్టి దందాలపై పెట్టిన శ్రద్ధ రోడ్లపై పెట్టాలని. 22నెలలు అవుతున్నా తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి లేదనిప్రమాదాలు జరుగుతున్నాఎందుకు పట్టించుకోవడం లేదని ప్రాణాలు పోయేదాకా చూస్తూ ఉంటారా అని మండిపడ్డారు. గత బి ఆర్ఎస్ ప్రభుత్వంలో పోసిన రోడ్లు తప్ప కొత్తగా ఈ 22 నెలల్లో కాంగ్రెస్ చేసింది ఏమి లేదని



బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరై మొదలైన పనులను సైతంగాలికి వదిలేశారనిముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యేల వరకు మళ్ళీ గెలవడం కష్టమనే విషయం తెలిసి గెలిపించిన ప్రజలు ఏమైపోతే మాకెందుకు మా కడుపులు నిండాలని అందరూ దోచుకునే పనిలోనిమగ్నమైపోయారని వెంటనే అంకంపాలెం అడవి నుంచి ములకలపల్లి వరకురోడ్డుమరమ్మతులు చేపట్టాలని లేకపోతే రోడ్డు పై ధర్నాకు సిద్ధం అవుతామని కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరించారు

# వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్.....



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ అన్నారు. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం రోజున ఏఎంసి చైర్మన్ భీమా సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలు వరికి రూ.2389, మొక్కజొన్న కు రూ.2400 మద్దతు ధర లభిస్తుందని అన్నారు.కాబట్టి రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, ప్యాక్స్ సీఈఓ సుధాకర్, ఏఎంసీ సెక్రటరీ వరలక్ష్మి, డైరెక్టర్లు అత్తెన శివయ్య, తిరుపతి, మాజీ సర్పంచులు సత్యనారాయణ గౌడ్, అరవింద్ గౌడ్, ఉప సర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్, మరియు కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయంలో ఎమ్మెల్యే జారే!



:అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న పేదకుటుంబాలకు ఆర్థిక చేయూత కోసం గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవ కొనసాగిస్తున్నారు ఈ క్రమంలో హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయం లో ముఖ్యమంత్రి సహాయనిధి కోసం స్వీకరించిన 120 దరఖాస్తులను నేడు సంబంధిత అధికారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి కుటుంబం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఉపశమనాన్ని పొందేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా వైద్య చికిత్స అవసరమున్న ప్రతి అర్హత కలిగిన కుటుంబం తమ వివరాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి అందజేయాలని వారికి ప్రభుత్వ నుంచి ఉచితంగా వైద్య సహాయం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.

# మూతబడ్డ అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు!



Memo No. 1254/E/2024

Sub:- Transport Department- Enforcement- Closure of Check posts in the state with immediate effect- Implementation of Government Orders and certain instructions- Issued - Regarding.

Ref:- GO Ms No 58 of TR&B (Tr. I) Department dated 28.08.2025

***

Attention of all the Deputy Transport Commissioners and all the District Transport Officers is invited to the reference cited, wherein the Government has issued orders to close all the check posts being operated by the Transport Department in the state.

Accordingly, all the Trasport Department check posts shall be closed with immediate effect.

All the District Transport Officers/DTCs having Check posts are directed as follows:

1. Close all operations at all Trasport Department Check Posts immediately.
2. The District Transport Officer/DTC shall in his/ her presence remove all the Boards and barricades of the check post and display a new Board in relevant languages announcing the closure of the Check post and the details of the availability of online services to the vehicle operators
3. Redeploy all staff currently posted at the check posts to the respective Deputy Transport Commissioner ensuring that no personnel remain stationed at the Check posts.
4. Remove all physical barriers, barricades, and signage installed at the check post sites to ensure unobstructed movement of vehicles. The entire removal process shall be video graphed, with the footage preserved and forwarded along with the compliance report.
5. Move all records, furniture, equipment, computers and movable assets from the check post immediately to the DTO Office
6. Reconcile all financial and administrative records, including cash books, receipts, challans, and preserve the record.
7. Ensure adequate public notice at the locations to avoid inconvenience to vehicle operators
8. Furnish a compliance report confirming closure, staff redeployment, reconciliation of records, and inventory details to the Transport Commissioner by 5:00 PM today.

Transport Commissioner

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా చెక్ పోస్టుల వద్ద కొద్ది రోజుల క్రితం జరిగిన ఏసీబీ దాడుల నేపథ్యంలో రాష్ట్రం వ్యాప్తంగా అన్ని బోర్డర్ చెక్ పోస్టుల వద్ద అనాధికార సిబ్బందితో అక్రమ వసూళ్లు చేస్తున్నారని




సమాచారం అందుకున్న ఏసీబీ అధికారులు దాడులు చేసి అక్రమంగా వసూళ్లు చేసిన నగదును పట్టుకోవడం సంచలం సృష్టించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ సంఘటనల పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను మూసి వెయ్యాలని అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అదేశాలు అందడంతో తెలంగాణా ఆంధ్రా సరిహద్దు ప్రాంతం అయిన అశ్వారావుపేట బోర్డర్ చెక్ పోస్ట్ మూసివేతకు అధికారులు సిద్ధం అయ్యారు. సాయంత్రం 5 గంటలకు సమయాని కల్లా మూసివెయ్యాలని తెలియపరచడంతో కార్యాలయం లోని స్టేషనరీ సామాగ్రి, ఫర్నిచర్, రికార్డులు, నగదు రికార్డులను భద్రపరచి జిల్లా కార్యాలయానికి చేర్చాలని అదేశాలు ఇవ్వడంతో చెక్ పోస్ట్ ని మూసివేసి రహదారి పై ఏర్పాటు చేసిన బారికెడ్లను తొలగించి చెక్ పోస్ట్ మూసి వేయబడింది అనే పోస్టర్ ను రావణా శాఖ అధికారులు ఏర్పాటు చేశారు.

# మైనర్ బాలుడి అదృశ్యం!



:ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో స్థానిక రాజీవ్ నగర్ కాలనీ 11వ నెంబర్ రోడ్ లో నివాసముండే గువ్వల సావిత్రి మనవడు గువ్వల రమణ, వయస్సు 15, 8 వ తరగతి విద్యార్థి గత నాలుగు రోజులుగా కనబడడం లేదని ఇంటికి రావడం లేదని పలుచోట్ల ఆరా తీసినా ఎటువంటి ఆచూకీ దొరకలేదు అని సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో గువ్వల రమణ అమ్మమ్మ గువ్వల సావిత్రి ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ నగర్లో నివాసం ఉంటున్న గువ్వల సావిత్రి వయస్సు 65, భర్త నాగేశ్వరరావు (లేటు) రోడ్ నెంబర్ 11, ఆమె కూతురు అల్లుడైన గువ్వల అరుణకుమారి సుజన్ రావు దంపతుల కుమారులు గువ్వల మహేష్ గువ్వల రమణ అనే ఇద్దరు పిల్లలు వారి చిన్నతనంలోనే తమ తల్లిదండ్రులను కోల్పోయి వారి అమ్మమ్మ గువ్వల సావిత్రి సంరక్షణలో చదువుకుంటున్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా రాజీవ్ కాలనీలో డీజే ఏర్పాటు చేసినారు. పండుగ ముగిసిన కొన్ని రోజుల తర్వాత గువ్వల సావిత్రమ్మ ఇంటికి డీజే కి చెందిన చారి మరియు మరి కొంతమంది వ్యక్తులు వచ్చి గువ్వల సావిత్రమ్మ చిన్న మనవడు డీజే బాక్సులు తెచ్చారు 9000 రూపాయలు ఇవ్వవలసి ఉందని తెలిపారు. మైనర్ బాలుడికి అతడి కుటుంబ సభ్యులను సంప్రదించకుండా డీజే బాక్స్ లు ఎలా ఇచ్చారు అని వారిని అడిగితే వారు వెళ్ళిపోయినారు.వారితోపాటు గువ్వల రమణ స్నేహితుడైన సాయి కూడా వెంట వచ్చినాడు ఇద్దరు కలిసి సంతకం పెడితేనే డీజే బాక్స్ లు ఇచ్చామని చారి మరియు అతనితో వచ్చిన వ్యక్తులు తెలిపినారు. డీజే బాక్సులు తెచ్చి ఇవ్వకపోతే హిజ్రాల వద్దకు తీసుకొని వెళ్లి ఇంజక్షన్ చేయించి ఎందుకు పనికిరానివాడిగా చేస్తామని బెదిరించారు. వాళ్లు బెదిరించిన తర్వాత నా మనవడు గువ్వల రమణ భయభ్రాంతులకు గురై గత నాలుగు రోజుల నుండి కనిపించకుండా పోయాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో గువ్వల సావిత్రి పేర్కొన్నారు

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక తెలంగాణ
www.localguidenews.com
గురువారం -23- అక్టోబర్,- 2025

## అక్రమ ఇసుక రవాణా
## 4 ట్రాక్టర్లు పట్టివేత, యజమానులపై కేసు నమోదు.

వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి.






వీణవంక::కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని,కోర్కల్ మానేరు వాగు నుంచి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టీఎస్02 యు డి3614, టి ఎస్02 యు సి8749, టీఎస్02 యు డి8216 మరియు టీఎస్02 యు ఈ1394 నెంబర్లు గల నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు, ట్రాక్టర్లను స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమానులు ఐన అంబాల రాజ్ కుమార్ తండ్రి రాజయ్య, పాశల సతీష్ తండ్రి రాజయ్య, ఎల్కపల్లి రాహుల్ తండ్రి ఓదెలు మరియు బండ అరవింద్ తండ్రి వెంకటేశ్వర్లు నివాసం కోర్కల్ ల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

## 15వ పోలీస్ బెటాలియన్ లో రక్తదాన కార్యక్రమము!



):సత్తుపల్లి మండలం బి.గంగారం గ్రామంలో 22-10-25 వ తేదీ బుధవారం రోజు 15 వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ అధికారులు మరియు సిబ్బంది అధ్వర్యంలో పోలీసు ఫ్లాగ్ డే-2025 దినోత్సవాలను పురస్కరించుకుని బెటాలియన్ లో రక్తదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. బెటాలియన్ సిబ్బంది మరియు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేయటం జరిగినది. అనంతరం ముఖ్య



అతిథి గా విచ్చేసిన 15 వ బెటాలియన్ కమాండెంట్ యన్. పెదబాబు మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా రక్తదానం చాలా గొప్పదని, రక్తదానం చేయటం వలన ఎందరివో ప్రాణాలు కాపాడవచ్చు అని పేర్కొన్నారు. రక్తదానం చేయటం వలన ఆరోగ్యం బాగుంటుందని మరియు సమాజంలోని ఎందరో అనారోగ్యంతో బాధపడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి, డబ్బులు పెట్టి రక్తం కొనలేని పేద రోగులకు సహాయం చేసినవారు అవుతారని వివరించారు.అందుకే రక్త దానం ప్రాణదానం అన్నారు. ఈ కార్యక్రమంలో 15 వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ ఏ.అంజయ్య, డాక్టర్ అవినాష్ 15 వ బెటాలియన్ యూనిట్ డాక్టర్/పిహెచ్ సి గంగారం, డాక్టర్ ఆకాష్ పిహెచ్ సి సత్తుపల్లి ,వారి సిబ్బంది బెటాలియన్ అధికారులు,పోలీసులు ఈ రక్తదాన కార్యక్రమములో పాల్గొన్నారు.

## అశ్వరావుపేట మండలాన్ని మాదక ద్రవ్య రహితంగా మార్చేందుకు
## ప్రతి ఒక్కరూభాగస్వాములు కావాలి...ఎస్.ఐ అఖిల!



)జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు అశ్వరావుపేట పోలీసుల ఆధ్వర్యంలో నెల రోజుల పాటు చైతన్యం పేరుతో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది. దీనిలో భాగంగా అశ్వారావుపేట మండల కేంద్రంలోని వి కే డి వి ఎస్ రాజు డిగ్రీ కళాశాలలో , అశ్వారావుపేట ఎస్.ఐ అఖిల మరియు సిబ్బంది మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదక ద్రవ్యాలు వాటి వల్ల కలిగే అనర్థాలు, యువతపై ప్రభావం అనే అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. అసంఘిక కార్యకలపాల వైపు యువత మొగ్గు చూపకుండా భవిష్యత్తును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకోవాలని తప్పటడుగు వెయ్యకుండా కుటుంబసభ్యుల గురించి ఒకసారి ఆలోచించాలని ఎక్కడైనా మాదక ద్రావ్యాల కు సంబంధించి తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ అఖిల మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణలో చెక్ పోస్టులు ఎత్తివేస్తూ ఉత్తర్వులు....



హైదరాబాద్:తెలంగాణలో రవాణాశాఖ చెక్‌పోస్టులు తొలగిస్తూ రవాణాశాఖ చెక్ పోస్టుల విషయంలో ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ట్రాన్స్ పోర్ట్ చెక్ పోస్ట్ లను తక్షణమే ఎత్తివేయాలని రవాణా శాఖ కమిషన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో చెక్కు పోస్టులు ఎత్తివేస్తూ జీవో జారీ చేశామన్నారు. చెక్‌పోస్టుల రద్దు చేస్తూ ప్రజల్లో అవగాహన కలిగించేందుకు.. ట్రాన్స్‌పరెంట్‌గా ఆన్‌లైన్‌లో జరగడానికి చెక్ పోస్టులను రద్దు చేస్తూ రెండు నెలల కిందట నిర్ణయం తీసుకొని.. ఈ రోజు పూర్తిగా మూసి వేస్తూ అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణలో ఈవీ పాలసీ తీసుకొచ్చిన తర్వాత రూ. 577 కోట్ల టాక్స్ ప్రభుత్వం మినహాయించిందన్నారు. ఇవీ వెహికిల్ అమ్మకాల షేర్ నుంచి 0.03 నుంచి 1.13 షేర్ పెరిగిందన్నారు.ఢిల్లీలో పొల్యూషన్‌లో ఉండే పరిస్థితి లేదని.. ఇక్కడ అలాంటి పరిస్థితి లేకుండా ఉండడానికి ఈవీ పాలసీ తీసుకొచ్చామ న్నారు. గతవారం ఆంటీ కరప్షన్ బ్యూరో అధికారులు చెక్పోస్టులపై నిర్వహించిన మెరుపు దాడుల్లో భారీగా అవినీతి బయటపడడం కొసమెరుపు.

## కార్తీక మాసం ప్రారంభం...



శివ కేశవులకు ప్రీతి పాత్రమైన మాసం కార్తీక మాసం బుధవారం నుంచి ప్రారంభం కానుంది, విశిష్టమైన కార్తీక మాసంలో దీపారాధన చేయడం ద్వారా సర్వ పాపాలు హరించుకుపోతాయని ప్రజల నమ్మకం. సూర్యోదయానికి ముందే గోదావరి నది స్థానం చేసి శివకేశవ పూజలు చేసిన వారికి విశిష్టమైన పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం. హిందూ సాంప్రదాయంలో కార్తీక మాసం అత్యంత పవిత్రమైన కాలంగా పరిగణించబడుతుంది. ఈ మాసం నేడు ప్రారంభమవు తోంది. "న కార్తీక నమో మాసః, న దేవం కేశవాత్పరం! న చ వేద సమం శాస్త్రం, న తీర్థం గంగాయాస్తమమ్!!"లి అని స్కంద పురాణం లో పేర్కొనబడింది. అంటే కార్తీక మాసానికి సమానమైన నెల లేదు, కేశవుడికి సమానమైన దేవుడు లేదు, వేదాలకు సమానమైన శాస్త్రం లేదు, గంగకు సమానమైన తీర్థం లేదు అని అర్థం. ఈ మాసం శివకేశవులిద్దరికీ ప్రీతికర మైన కాలంగా ఉండటంతో, భక్తులు శివాలయాలు, విష్ణు ఆలయాలను దర్శించడానికి, దీపాలు వెలిగించడానికి, వ్రతాలు ఆచరించడానికి ముందుంటారు.కార్తీక మాసం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే సమయం. ఈ కాలంలో శివుడు, కేశవుడు ఇద్దరినీ పూజించడం ద్వారా జన్మజన్మాంతర పాపాలు నశిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. భక్తులు తెల్లవారుజామున నదీ స్నానం చేయడం, దీపారాధన, రుద్రాభిషేకం, తులసి పూజ, విష్ణు సహస్రనామ పారాయణం వంటి ఆచారాలను పాటిస్తారు. ముఖ్యంగా కార్తీక దీపం వెలిగించడం అత్యంత పుణ్యప్రదమని పండితులు సూచిస్తున్నారు. ఈ నెలలో ఉపవాసం, ధ్యానం, భజనల ద్వారా ఆత్మశుద్ధి సాధించవచ్చని విశ్వాసం ఉంది.కార్తీక మాసంలో పూజలు, దానాలు, ఉపవాసాలు చేయడం ద్వారా భక్తుడికి అఖండ పుణ్యం లభిస్తుంది. ఈ నెలలో గంగా స్నానం, అన్నదానం, వస్త్రదానం, గోదానం వంటివి శివకేశవు ల కృపను పొందడానికి మార్గంగా పరిగణించబడతాయి. ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి, తులసి కోట వద్ద దీపారాధన చేయడం భక్తి శ్రద్ధకు సూచిక. ఈ పవిత్ర మాసంలో ప్రతి భక్తుడు తన ఆత్మను దేవుని సన్నిధిలో లయపరచుకునే అవకాశం కలుగుతుంది. అందుకే కార్తీకం భక్తి, శాంతి, పుణ్యానికి ప్రతీకగా నిలిచే ఆధ్యాత్మిక యాత్రగా భావించబడుతోంది.

## యువ కార్యకర్త జహీర్ మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి సోదరుడు

ఆత్మకూరు మండల వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త



జహీర్ అహ్మద్ మరణ వార్తను తెలుసుకొని డాక్టర్ వాకిటి శ్రీహరి(మంత్రి) ఆదేశానుసారం వారి సోదరుడు వాకిటి శేషగిరి జహీర్ మృతదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ పరంగా అండగా ఉంటామని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, ఆర్ పరమేష్ (మండల అధ్యక్షుడు), నల్గొండ శ్రీనివాసులు,(పట్టణ అధ్యక్షులు), తులసిరాజు యాదవ్,(యువజన కాంగ్రెస్ నాయకులు), మక్తల్ నాయకులు, నూరుద్దీన్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నిధులు కేటాయించండి...

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ!




అశ్వరావుపేట ఆర్సీ/:తెలంగాణ సెక్రటేరియట్ నందు రాష్ట్ర గిరిజన ముస్లిం మైనారిటీ వికలాంగులు వృద్ధులు ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను వారి కార్యాలయం నందు కలసి అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి ఇటీవల 13 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ మరిన్ని సమస్యల పరిష్కారం కోసం ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో అంతర్గత రహదారులు బీటీ రోడ్లు అవసరమైన చోట్ల బ్రిడ్జిల నిర్మాణాలకు దరఖాస్తు అందించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## అనాథ బాలుడికి అండగా రాగంపేట పాఠశాల!
## ఉపాధ్యాయులు, విద్యార్థుల కలసి చూపిన మానవత్వం



కరీంనగర్ జిల్లా రాగంపేట ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి దీకొండ స్వాద్విన్ కుమార్ జీవితంలో విషాదం చోటుచేసుకుంది. ఆదివారం రోజున అతని తండ్రి అశోక్ హార్ట్ ఎటాక్‌తో మృతి చెందడంతో, తల్లి, నానమ్మ, తాతయ్య ముందుగానే చనిపోయిన నేపథ్యంలో స్వాద్విన్ పూర్తిగా అనాథగా మారాడు.ఈ పరిస్థితిని గమనించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రవీందర్, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, కే. సాయన్న, కనకయ్య, శశికళతో పాటు విద్యార్థులు మానవతా భావంతో ముందుకొచ్చారు. వీరు అందరూ కలసి రూ.10,000/- (పది వేల రూపాయలు) సేకరించి, స్వాద్విన్ కుమార్ బ్యాంక్ ఖాతాలో జమ చేశారు. అనంతరం ఖాతా పుస్తకాన్ని బాలుడికి అందజేశారు.ఈ సందర్భంలో గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు గసికంటి సోనియా కుమార్, దీకొండ మారుతి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయుల మానవతా కార్యక్రమాన్ని అభినందించారు.

## ఇల్లంతకుంట మండల తాసిల్దారిపై చర్యలు తీసుకోవాలి.

సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెల్పూరి రాము.



వీణవంక: :తేదీ: 2025 అక్టోబర్ 22న విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఇల్లందకుంట మండల తాసిల్దార్ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలి. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెల్పూరి రాము, బుధవారం నాడు డిమాండ్ చేశారు. బుధవారం రోజున తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం మండల కార్యదర్శి రాము మాట్లాడుతూ,ఇల్లందకుంట మండల తాసిల్దార్ మధ్యాహ్నం 12 గంటలు దాటుతున్న సమ యానికి రాకుండా మమ్ములను అడిగే వారు లేరు అని విధంగా తన ఇష్టం వచ్చినట్టు టైం కు వస్తూ తాసిల్దార్ ఆఫీస్ కు వచ్చే ప్రజలు గంటల తరబడి వేచి చూస్తూ ఇబ్బందులకు గురి అవుతున్నారు అని అన్నారు. రిజిస్ట్రేషన్స్ ఉంటే ఉదయాన్నే వస్తున్నారు. రిజిస్ట్రే షన్ లేకుంటే ఆఫీసుకు ఎప్పు డొస్తారొ ఎప్పుడు పోతారు అంతా తన ఇష్టమని అన్నారు. విధుల పట్ల, ప్రజల పట్ల, నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్న తాసిల్దార్ పైన ఉన్నత అధికారులు స్పందించి శాఖపర మైన చట్టపురమైన చర్యలు తీసుకోవాలని లేనియెడల జిల్లా కలెక్టర్ కి మరియు ఉన్నత అధి కారులకు ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా అన్నారు



## స్ట్రీట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే..



నియోజకవర్గ పరిధిలో చిన్నచింతకుంట మండల పరిధిలోని గూడూరు గ్రామ మెయిన్ రోడ్డు నుంచి గ్రామం లో కి వెళ్లే రహదారిపై బుధవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి స్ట్రీట్ లైట్లను ప్రారంభించారు. గ్రామానికి కాంతులు వెలగడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసి విద్యార్థి ఉద్యోగ మహిళా జనరల్ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం!



అశ్వరావుపేట ఆర్సి :అశ్వరావుపేట మండలంలోని స్థానిక గిరిజన భవనంలో సోయం గంగులు ప్రాంగణంలోని నియోజకవర్గ స్థాయి ఆదివాసి విద్యార్థి ఉద్యోగ మహిళ జనరల్ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఊకె రవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలోని అన్ని మండలాలకు సంబంధించిన జనరల్ సంఘాలు విద్యార్థి సంఘాలు మహిళా సంఘాలు మాజీ ప్రజాప్రతినిధులు ఉద్యోగ సంఘాలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని అనేక రకాలైనటువంటి సమస్యల మీద అలాగే తదుపరి ప్రత్యక్ష ఉద్యమంలో పాల్గొనటానికి కార్యచరణ అమలు చేయడానికి రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించి ఈ క్రింది విషయాలను ఆమోదించారు. అనంతరం వారు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్నటువంటి లంబాడ కమ్యూనిటీకి తక్షణమే ఏజెన్సీ హక్కులు ఇవ్వకూడదని 1/70 చట్టం, పెస, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, తదితర చట్టాలు కూడా వర్తించకూడదని ఎందుకంటే ఏజెన్సీ ప్రాంతాన్ని ప్రకటించింది




1950లో గుర్తించినటువంటి ఆదివాసీలకు మాత్రమే దక్కాలని కానీ 1976 లో లంబాడీలను ఎస్టీ జాబితాలో కలుపుతాము కాబట్టి లంబాడా వారికి 1950లో చట్టం చేస్తామని ఎక్కడ కూడా లేదని కావున ఏజెన్సీ హక్కులు తక్షణమే వారికి దక్కకుండా షెడ్యూల్ ప్రాంత వాసులకు మాత్రమే దక్కే విధంగా చేయాలని ఆ రకమైనటువంటి ఉద్యమ కార్యచరణ త్వరలో గ్రామస్థాయిలో చేయడానికి పూనుకున్నామని దీనిమీద ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వెంటనే సుప్రీంకోర్టుకి నోటీసులకు సమాధానం ప్రభుత్వం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆదివాసీల మీద దాడులు జరుగుతున్నాయని వాటిని వెంటనే నిలుపుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కూడా ఏజెన్సీ ప్రాంతం ఎక్కువగా ఉందని కానీ ఈ ప్రాంతంలో రాజకీయ ప్రభావంతో రకరకాల పేరుతో అధికార పార్టీ అని ప్రభుత్వాధికారులు ఎవరు ఒక బడా బాబులు చెప్పిన మాటలు వింటూ చట్టప్రకారంగా ప్రభుత్వ అధికారులు పనిచేయడం లేదని,రాజ్యాంగ మీద ప్రమాణం చేసి వచ్చి ఈరోజు ఎవరైనా రాజకీయ నాయకులు చెబితే పనిచేసే పరిస్థితి నెలకొని ఉన్నదని ఇది తగదని ప్రభుత్వాధికారులు కచ్చితంగా ఎలాంటి ఒత్తిడిలకు తావు లేకుండా చట్ట ప్రకారంగా పేద వారు ఆదివాసీల కోసం పనిచేయాలని వారు కోరారు. ఇటీవల ఏజెన్సీ ప్రాంతంలో భూముల విషయంలో గిరిజనులకు గిరిజనేతరులకు సంబంధించినటువంటి భూముల విషయాలలో పోలీసులు ఒక వర్గం వారికి మాత్రమే సహకరిస్తూ ఎటువంటి చట్టం ప్రొవిజన్ లేకున్నా అమాయక ఆదివాసీల మీద తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని, ఎవరో నాయకులు చెబితే మాటలు విని వారి ప్రకారంగా నడవడం సబబు కాదని ఆదివాసి సమాజం అంతా గమనిస్తుందని,తదుపరి ప్రత్యక్ష ఉద్యమంలో ఖచ్చితంగా చట్ట విరుద్ధంగా పనిచేసిన ఏ ఒక్క అధికారిని ఏ ఒక్క రాజకీయ నాయకుడిని కానీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, అలాగే అనేక కోర్టులు ఉత్తర్వులు ఇచ్చిన వాటిని అమలు చేసే ఉద్దేశంలో ప్రభుత్వ యంత్రాంగం లేకపోవడం అనేది దురదృష్టకరమని గౌరవ కోర్టు మీద కూడా గౌరవం లేకపోతే కోర్టు ధిక్కరణల కిందే అవుతుందని వారు డిమాండ్ చేశారు.షెడ్యూల్ ప్రాంత సమస్యల మీద సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని దీని మీద సమగ్ర విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు సంబంధించినటువంటి ముఖ్య నాయకులు హాజరై తదుపరి ప్రత్యక్ష కార్యచరణకు తేదీలు ప్రకటిస్తామని వారు ఐదు మండలాలకు సంబంధించినటువంటి సమస్యలు ఒక నివేదిక రూపంలో తయారుచేసి గ్రామస్థాయిలో మండల స్థాయిలో చైతన్య సదస్సులు నిర్వహిస్తామని వారు అన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంత భూములు ఆక్రమణ ఉద్యోగ రిజర్వేషన్లు పెదవాగు ప్రాజెక్టు కు సంబంధించినటువంటి విషయం నాన్ ఏజెన్సీ అని కేసులు పెట్టిన విషయం షెడ్యూల్ ప్రాంత చట్టాల అమలు విషయం తదితరకు సంబంధించినటువంటి అనేక విషయాలు మీద చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కురసం రామారావు, మహిళ నాయకులురాలు సరోజిని వెంకటరమణ, ఆదివాసి ఆదిమ తెగల సంఘం నాయకులు సోయం కన్న రాజు, ఆదివాసీ నాయక్ పోడు సేవా సంఘం నాయకులు తాళ్ల దుర్గయ్య, ఆదివాసి అంగన్వాడి యూనియన్ సంఘం నుండి వగ్గల సరోజిని, వెంకటరమణ, లక్ష్మీ, తుడుందెబ్బ సంఘం నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులు దార బోయిన రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తంబళ్ల రవి, దమ్మపేట మండల అధ్యక్షులు సున్నం శ్రీనివాస్, ఆదివాసిసేన వగ్గల వెంకటేష్, సొందేం సుమన్ బాబు, కురుసం బాబూరావు, శెట్టిపల్లి శ్రీను, సోడే శ్రీను, కొడిమే కన్నారావు, తోలెం శ్రీను, ఆదివాసీ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ సంఘం కోర్స లక్ష్మీ, సునీత, ఆదివాసి మహిళ సేన నుండి బేతి నాగలక్ష్మి, కోర్స సునీత, వీరమ్మ, ఆదివాసి ఆయా యూనియన్ నుండి శ్రీదేవి, లక్ష్మి , ఆదివాసి నిరుద్యోగ సంఘం నుండి సోయం మోహన్ భాస్కర్,తెలంగాణ ఆదివాసి ఏజెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ వాసం వెంకటేశ్వర్లు, కారం బొజ్జి, అలాగే జాక్ నాయకులు నరసింహారావు పోడియం ప్రసాద్, చిరుమప్ప కొండ్రు రాములు రామకృష్ణ కారం శివ తదితరులు పాల్గొన్నారు

## సత్తుపల్లి అభివృద్ధి కి తోడ్పాటు అందించండి... ఓ.ఎస్.డిలను కలిసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి!



సత్తుపల్లి ఆర్సి తెలంగాణ రాష్ట్ర మంత్రి అద్దులూరి లక్ష్మణ్ మరియు వాకిటి శ్రీహరి ఇరువురు మంత్రుల ఓఎస్డి అధికారులను కలిసి సత్తుపల్లి నియోజకవర్గం లో అభివృద్ధి కార్యక్రమాల కోసం వారికీ వినతి పత్రాలు అందించారు. సత్తుపల్లినియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ మట్టారాగమయి .సత్తుపల్లి అర్బన్ పార్క్, నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో అన్ని మండలాల ప్రధాన కేంద్రాల్లో



నూతన జిమ్ " సెంటర్ లు ఏర్పాటు చెయ్యాలి అని కోరారు.యస్సీ, యస్టీ నూతన కమ్యూనిటీ హాల్ లు సత్తుపల్లి నియోజకవర్గం లో పలు గ్రామాల్లో ఏర్పాటు చెయ్యాలి అని కోరారు.సత్తుపల్లి నియోజకవర్గం లో పలు గ్రామాల్లో నూతన ఖబరస్తాన్ లు ఏర్పాటు చెయ్యాలి అని కోరారు.ఇంకా సత్తుపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల పై అధికారులతో చర్చించారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి.

## మూడు ఇసుక టిప్పర్లు పట్టివేత...



సత్తుపల్లి ఆర్సి / అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ టిప్పర్లను సీ చేసి వియ్యం మందిర్ పోలీస్ స్టేషన్ తరలించారు. ఏపీ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రానికి మూడు టిప్పర్లను రవాణా శాఖ అధికారులు పట్టుకొని వియ్యం బంజర పోలీసులకు అప్పగించారు. పెనుబల్లి మండలం గణేష్ పాడు వద్ద ఏపీ నుండి తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశిస్తుండగా ఆర్టీవో అధికారుల తనికెల్లో ఇసుక టిప్పర్లను స్వాధీనం చేసుకొని టిప్పర్ డ్రైవర్లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వియ్యం బంజర ఎస్సై కే.వెంకటేష్ తెలిపారు.

## శివాలయం వద్ద ఆకాశదీపానికి పూజలు..



దేవరకద్ర కార్తీక మాసం ప్రారంభం కావడంతో బుధవారం రాత్రి మండల కేంద్రంలో స్థానిక శివాలయం వద్ద అర్చకులు నాగరాజు, నాగభూషణం, ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి ఆకాశ దీపాన్ని పైకి తాడుతో లా గారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూకార్తీక మాసం దేవాలయంలో ఆకాశదీపం దర్శించినవారు , ఆకాశ దీపపూజలో పాల్గొన్న వారు, ఆ దీపానికి అవసరమయ్యే ఆవునెయ్యి లేదా నువ్వుల నూనె సమర్పించినవారికి అఖండమైన భగవంతుని అనుగ్రహం లభిస్తుంది. పుణ్యప్రాప్తి కలిగి, పాపక్షయం జరుగుతుంది. అంత్యంలో మోక్షం కలుగుతుంది. లేదా ఆవునేతిని సమర్పించడం వల్ల నూరు అశ్వమేథ యాగాలు చేసిన ఫలితం లభిస్తుంది . గ్రహ దోషాలు తొలగుతాయి. సర్వ దేవతా అనుగ్రహం లభిస్తుంది . గ్రహ,గృహ దోషాలు తొలగుతాయి. శుభం కలుగుతుంది.అసలు ఈ ఆకాశదీపం అంటే ఏమిటి? కార్తీకంలో ఆకాశదీపం ఎందుకు వెలిగిస్తారో తెలుసా..ఈ కార్తీకమాసం అంటే పుణ్య మాసం అనే చెప్పాలి, ఈనెల శివకేశవులకి ఎంతో ప్రియమైనది. అంతేకాదు ఈ సమయంలో వారికి పూజలు అభిషేకాలు వ్రతాలు చేస్తూ ఉంటారు, కార్తీకమాసం ప్రారంభం కాగానే దేవాలయాల్లో ధ్వజ స్తంభానికి ఆకాశ దీపం వెళాడదీస్తుంటారు. చిన్న చిన్న రంధ్రాలు చేసిన ఓ గుండ్రని ఇత్తడి పాత్రలో నూనెపోసి ఈ దీపాన్ని వెలిగిస్తారు.ఇది ప్రతీ శివాలయంలో వెలిగించడం మనకు కనిపిస్తుంది.గుడికి వెళ్లిన సమయంలో ఆకాశ దీపాన్ని చూసి నమస్కరిస్తారు. అందరూ, ఇలా చేయడం వల్ల పితృదేవతలకు మార్గం చూపుతుంది అని నమ్మకం. దానిని తాడు సాయంతో పైకి పంపించి, ధ్వజస్తంభం పై భాగాన వేలాడదీస్తారు. ఇలా ఆకాశ మార్గాన ప్రయాణించే పితృదేవతల కోసమని వారికి దారి కోసం అని కార్తీకపురాణం చెబుతోంది.ఇలా ఆ దీపాన్ని చూసినా తలచుకున్నా ఎంతో మంచిది మనలో ఉన్న నెగిటీవ్ ఎనర్జీ మొత్తం పోతుంది.. ఆ కాంతిలో ఆ ప్రాంతం అంతా ఆ శివయ్య కాపాడుతాడు అని కూడా నమ్ముతారు. ఇక ఇంట్లో కూడా ఇలా ఆకాశదీపం వెలిగించవచ్చు.ఎత్తుగా ఒక కర్రకట్టి దానికి వేలాడదీయవచ్చు అని పెద్దలు పండితులు చెబుతారు, కొందరు ఇళ్లల్లో కూడా దీనిని కడతారు అని అర్చకు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ నరసింహారెడ్డి, పాలకమండలి సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## పాలకవర్గం సభ్యులుతో భేటీ అయిన ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి!



అశ్వరావుపేట ఆర్సి :అశ్వారావుపేట నియోజకవర్గంలోని అశ్వారావుపేట, ములకలపల్లి మండలాల రైతు వేదికలలో ఆత్మకమిటీ ఛైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు పాలకవర్గ సభ్యులు మరియు వ్యవసాయ శాఖ అధికారులతో వివిధ అభివృద్ధి అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పని చెయ్యాలని అధికారులకు సూచనలు చేశారు. నూతనంగా చైర్మెన్ గా ఎన్నికైనా సుంకవల్లి వీరభద్రరావు ను అధికారులు స్థానిక నాయకులు కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ములకపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు మాజీ సర్పంచ్ కారం సుధీర్ , ములకలపల్లి ఆత్మ కమిటీ డైరెక్టర్ కోడిమె వెంకటేష్, సురభి రాజేష్, పాలకుర్తి సుమిత్, జగదీష్, బండారి వెంకటేష్, ఈర్ల సంజయ్, ఉట్లపల్లి గ్రామశాఖ అధ్యక్షులు ఉపాధ్యాయులు కోదూరి శ్రీనువాసు, ఆళ్ల నాగేశ్వరావు,మరియు రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# భూ భారతి చట్టంపై జీపివోలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి ..జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

### కలెక్టరేట్లో 218 మంది నూతన జీపివోలకు విధులు, బాధ్యతలపై శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం...




జగిత్యాల జిల్లా బుధవారం జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జీపివోలకు భూ భారతి చట్టంపై శిక్షణ మరియు అవగాహన విధి నిర్వహణ బాధ్యతల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూప్రతి రెవిన్యూ క్లస్టర్ కు ఒక గ్రామ పాలనాధికారి ( జీపివో ) ఉంటారని తెలిపారు. గ్రామ పాలనాధికారులు రికార్డుల నిర్వహణ, భూమి హక్కుల రికార్డు (ఆర్.ఓ.ఆర్), వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ మరియు మ్యూటేషన్, వారసత్వంగా వచ్చిన భూములను మ్యూటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యూటేషన్, సాదా బైనామాల క్రమబద్దీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, వివిధ రకాల రెవెన్యూ సర్వీసుల గురించి నూతన జీపివోలకు శిక్షణ మరియు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.భూ భారతి చట్టంలోని ముఖ్యమైన సెక్షన్ల గురించి జీపివోలకు వివరించారు.అదేవిధంగా జీపివోలు గ్రామ పటం, ప్రాథమిక సమాచారం, నీరు, ఇసుక, ఇతర మైనింగ్ కార్యకలాపాలపై నియంత్రణతో పాటు,కులం, నివాసం,ఆదాయం, లోకల్ ఏరియా మరియు ఇతర ధృవీకరణ పత్రాల మంజూరు కొరకు



విచారణ నివేదిక లో క్రియాశీలంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.విలేజ్ మ్యాప్ ఖచ్చితంగా విధి నిర్వహణలో వెంట ఉండాలని,సెత్వార్, ఖాస్రా వంటి రికార్డులపై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు, మరియు అసాధారణ సంఘటనలు జరిగినప్పుడు స్థానికంగా ఉండాలని,ప్రాథమిక సమాచారం మండల తహసీల్దార్, మరియు ఉన్నతాధికారులకు తెలియజేయాలని తెలిపారు.శిఖం భూములు, ప్రభుత్వ భూముల ఆక్రమణ జరగకుండా నెలలో కనీసం రెండుసార్లు సందర్శించాలని తెలిపారు.గ్రామాల్లోని ఇసుక, మట్టి అక్రమ రవాణా అరికట్టాల్సిన బాధ్యత జీపివోలదేనని తెలిపారు.జిల్లాలో టిప్పర్ లతో మట్టి, ఇసుక రవాణాకు అనుమతులు లేవని,స్థానిక తహసీల్దార్ అనుమతులతోఉదయం 8 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ట్రాక్టర్ లలో ఇసుక కానీ మట్టి కానీ రవాణా చేయవచ్చని తెలిపారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత మాట్లాడుతూ..రేవన్యూ వ్యవస్థ ప్రభుత్వ పాలనలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రెవిన్యూ చట్టాలపై సమగ్రంగా అవగాహన కలిగి ఉండాలని నూతన జీపివోలకు సూచించారు.గ్రామాల్లోని ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో ముఖ్య భూమిక వహించాలని కోరారు.అలసత్వం చూపకుండా నిబద్ధత, క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని తెలిపారు.గ్రామభివృద్ధిలో గ్రామ పాలనాధికారుల బాధ్యత కీలకం కాగా ప్రలోబాలకు లొంగకుండా అర్జీదారుల అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించాలని కోరారు. రెవిన్యూ సెక్షన్లపై పూర్తి పట్టుండాలని ఏవైనా సందేహాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ మాట్లాడుతూ...గ్రామంలోని భూ సమస్యలపై క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలి.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేయాల్సిన బాధ్యత జీపివోలదే అని పేర్కొన్నారు.భూ భారతి చట్టం, సర్టిఫికేట్ వెరిఫికేషన్ లాంటి ముఖ్య పనులను జీపివోలు నిర్వర్తించాలని అందుకు పూర్తి అవగాహన తప్పనిసరిగా ఉండాలని కోరారు.రెవిన్యూ చట్టంలోని పలు ముఖ్య సెక్షన్ల గురించి వివరించారు.గ్రామ సభల్లో నిర్వహించిన భూ భారతి సదస్సుల్లో వచ్చినటువంటి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించలన్నారు.గ్రామాల్లోని ఇసుక, మట్టి అక్రమ రవణాలను నిలువరించాల్సిన బాధ్యత జీపివోలదే అని తెలిపారు.చట్టాలను ఉపయోగించే సందర్భంలో రూల్స్ పాటించాలని,సమస్యలను పరిష్కరించే విషయం లో ఏవైనా సందేహాలుంటే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.వో హకీమ్, సంబంధిత అధికారులు, జీపివోలు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆఫీసులో భూ సమస్య కాపీలను ఎక్కడ పారేస్తున్నారు

### భూ బాధితులకు అండగా నిలిచే అధికారులు ఎక్కడ ఏ ఆఫీస్ లో విధులు నిర్వహిస్తున్నారు అని గుమాస రాజలింగు అడుగుతున్న



కసిపెట్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి దుర్గం శరత్ చంద్ర :మంచిర్యాల జిల్లాలోని కాసిపేట మండలంలోని అదే గ్రామానికి చెందిన గుమాస రాజలింగు తన తండ్రి భూమి మంచిర్యాల జిల్లాలోని కన్నెపల్లి మండలంలోని జనకాపూర్ శివారులోని సర్వేనెంబర్ (52) లో 12 ఎకరాల 60 సెంట్లు భూమి ఉండేది ఆ భూమిని కొంతమంది భూకబ్జాదారులు రాజకీయ నాయకుల అండదండలతో పలుకుబడితో ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి ఆ కన్నెపల్లి మండలంలోని రెవెన్యూ ఆఫీసులో ఇల్లీగల్ పట్టాలు చేసుకున్నారు అని ఆ మంచిర్యాల జిల్లాలోని కలెక్టర్ ఆఫీసులో ఆ కన్నెపల్లి మండలంలోని రెవెన్యూ ఆఫీసులో తన భూమి సమస్యపై ఎన్ని దరఖాస్తులు పెట్టిన కూడా ఏ అధికారులు స్పందించకపోవడంతో గత తేదీ (26)(11)(2024) నాడు హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆఫీసులో ఇన్వార్డ్ సెక్షన్ లో తన భూమి సమస్యపై దరఖాస్తు పెట్టుకోగా ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆఫీసులో విధులు నిర్వహిస్తున్న అధికారులు స్పందించడం లేదు మంచిర్యాల జిల్లాలోని కలెక్టర్ అధికారికి తన లెటర్ ను ఫార్వర్డ్ చేయకుండా ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆఫీసులోనే ఉంచుకున్నారు అని భూ.బాధితుడు బాధపడుతున్నారు తన సమస్యపై ఆ ఆఫీస్ లోని అధికారులకు ఎన్నిసార్లు ఫోన్లు చేసిన కూడా మీ ఫైల్ కనిపించడం లేదని ఆ అధికారులు సమాధానం చెబుతున్నారు అని అ బూ బాధితుడు ఏడుస్తున్నారు




ఇప్పటికైనా హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆఫీసులో విధులు నిర్వహిస్తున్న అధికారులు స్పందించి తన భూమి సమస్యపై పెట్టుకున్న కాపీలను పరిశీలించి సంబంధిత అధికారులకు ఆ లెటర్ ను ఫార్వర్డ్ చేయాలని బాధితుడు ఆరోపిస్తున్నారు న్యాయం చేసే విధంగా సంబంధిత అధికారులకు ఫార్వర్డ్ చేయాలని మంచిర్యాల జిల్లాలోని కాస్పేట్ మండలంలోని గుమాస రాజలింగు హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆఫీసులో విధులు నిర్వహిస్తున్న అధికారులను వేడుకుంటున్నారు

## జగిత్యాల జిల్లా స్థాయి క్రీడ పోటీలను ప్రారంభించిన డి ఆర్ డి ఏ పిడి రఘువరన్




జగిత్యాల జిల్లా ప్రతినిధి: మై భారత (మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతున్నాయి. మైభారత్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియం మైదానంలో నిర్వహిస్తున్న డిస్టిక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ హెూరా హెూరీగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లాలోని వివిధ మండలలో చుట్టుపక్కల గ్రామాలలో నుండి క్రీడాకారులు దాదాపుగా 300 మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా డి ర్ డి ఏ ,పిడి రఘువరన్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి పోటీలను ప్రారంభించారు. పోటీలో భాగంగా కబడ్డీ విభాగంలో బీర్పూర్ మరియు నక్కలపేట జట్లు ఫైనల్లోకి చేరుకున్నాయి, వాలీబాల్ సెమీస్ , ఫైనల్స్ మరియు అతలిటిక్స్ ఇతర ఈవెంట్లు రేపు యధావిధిగా కొనసాగుతాయి అని అన్నారు.క్రీడా పోటీలకు వాలీబాల్ 20 జట్లు మరియు కబడ్డీ 14 జట్లు, మరియు మహిళా విభాగంలో కబడ్డీ 8 జట్లు ,వాలీబాల్ 6 జట్లు పాల్గొన్నాయి, ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ రవికుమార్ మరియు డివైఓ రాంబాబు,ఎక్సైజ్ సీఐ సర్వేశ్వరరావు, చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ భూమేష్,మై



భారత్ జగిత్యాల యువజన వాలంటరీ మారం గణేష్ మరియు ప్రోగ్రాం ఆర్గనైజర్,రవితేజ,చందు, హరీష్,సాయి,ఆదిత్య,లహరి, శ్యామల,లత మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## అబద్ధపు ప్రచారాలను ఆపండి మా ఎమ్మెల్యే పై బురద చల్లాలని అనుకుంటే సహించం....

### జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిలి జ్యోతి కౌంటర్!



అశ్వరావుపేట ఆర్సి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ఇటీవల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై, శాసన సభ్యులు జారే ఆదినారాయణ పై విమర్శలు చేయడం చాలా హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవ చేశారు. 10 సంవత్సరాల బి ఆర్ఎస్ పార్టీ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని, అభివృద్ధి కాకుండా ప్రజలను మోసం చేయడం, మభ్యపెట్టడం, అధికార దుర్వినియోగం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కార్యదర్శి పోదిలి జ్యోతి అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న మా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురించి మాట్లాడే నైతిక హక్కు మెచ్చ నాగేశ్వరరావుకు లేదని అన్నారు. మా శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రజల్లో మమేకమై, ప్రతి సమస్యను అడిగి తెలుసుకుని, ప్రభుత్వ పథకాల ద్వారా సహాయం చేసే నాయకుడని అలాంటి నాయకులు పై విమర్శలు చేయడం అనేది ప్రజలు ఇచ్చిన తీర్పునే అవమానపరచడం అని అన్నారు. అయ్యా మెచ్చా నాగేశ్వరరావు మీ పాలనలో పేదల కోసం మీరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటో ప్రజలకు ఇప్పుడు ప్రశ్నిస్తున్నారు, మీరు గతంలో కాంగ్రెస్ ఓట్లతో గెలిచి ఆ తర్వాత అధికార ఆశతో బిఆర్ఎస్ పార్టీలో చేరిన మీరే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలల్లో అశ్వారావుపేట నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసింది. రోడ్లు, విద్య, వైద్యం, నీటి పథకాలు, మహిళా సంక్షేమం కోసం ప్రతి రంగంలో కృషి జరిగింది. సోషల్ మీడియాలో గుంతలు ఉన్నాయంటూ విమర్శించడం సులభమే కానీ ప్రజల్లోకి వెళ్లి వారికి ఎదురుగా నిలబడే ధైర్యం చూపండి మెచ్చ నాగేశ్వరరావు అని కౌంటర్ ఇచ్చారు. మా ఎమ్మెల్యే మీద, మా కాంగ్రెస్ ప్రభుత్వం మీద అబద్ధపు ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోమని పొదిలి జ్యోతి హెచ్చరించారు.

## రిటైర్మెంట్ డబ్బులు రాక మనోవేదనతో మృతి చెందిన వారికి నివాళి!




సత్తుపల్లి ఆర్సి /ఉద్యోగ విరమణ చేసినప్పటికీ ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక ప్రయోజనాలు అందక బలవన్మరణం చెందిన విశ్రాంత ఉద్యోగులకు నివాళి ఘటించారు .బుధవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ లో కొవ్వత్తులు వెలిగించి మరణించిన వారి కుటుంబాలకు తమ సంతాపాన్ని తెలియచేసారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష,కార్యదర్శులు కేశవరెడ్డి, ప్రకాశరావులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విశ్రాంత ఉద్యోగులకు బకాయిలు చెల్లించక పోవడంతో విశ్రాంత ఉద్యోగులు మనోవేదనకు గురౌతున్నారని అన్నారు.ఈ కారణంగా ఏళ్ళ తరబడి అవసరాలకు డబ్బులు అందక అనారోగ్యాలకు గురౌతున్న వారు,ఇళ్ళు వదిలి వెళుతున్న వారు,బలవన్మరణాలకుపాల్పడుతున్నవారు ఎంతోమంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం లోని21 చట్టం ప్రకారం ప్రతివ్యక్తి జీవించే హక్కు కలిగి ఉన్నారని తెలిపారు.న్యాయస్థానాలు అనేక పర్యాయాలు విశ్రాంత ఉద్యోగులకు వెంటనే వారి ఆర్థిక ప్రయోజనాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తూ తీర్పులు ఇచ్చినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో కోర్టు తీర్పులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు కేశవరెడ్డి, ప్రకాశరావులతో పాటు సంఘ నాయకులు రామిశెట్టి సుబ్బారావు, డి.కృష్ణయ్య, బి.దాసు,నర్సయ్య,సాంబశివరెడ్డి, మల్లికార్జునరావు,జి.కృష్ణయ్య,ఎం.అప్పారావు, ఆంజనేయశాస్త్రి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం. అమ్మ చారిటబుల్ ట్రస్ట్. అధ్వర్యంలో.

### రేగుంట. వాసి బాల్క రాజేందర్.




జగిత్యాల జిల్లా. కోరుట్ల నియోజక వర్గం. మెట్పల్లి పట్టణంలోని అమృత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పల్లవి అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం లిబి పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారిని సంప్రదించగా మెటపల్లి పట్టణంలోని 13వ వార్డు (రేగుంట) లో నివాసం ఉంటున్న బాల్క రాజేందర్ సమాచారం తెలుపగా రాజేందర్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.అత్యవసర సమయంలో ఫోన్ చేసిన వెంటనే స్పందించి రక్తదానం చేసిన బాల్క రాజేందర్ (11వ సారి రక్తదానం) లిఅమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.

## చలికాలంలో మీ ఇమ్యూనిటీ పవర్‌ను ఇలా పెంచుకోండి.. ఇంట్లోనే చ్యవన్ ప్రాశ్‌ను ఇలా తయారు చేయండి..!



చిన్నతనంలో చాలా మంది చ్యవన్‌ప్రాశ్ లేహ్యాన్ని తినే ఉంటారు. ఈ రోజుల్లో చాలా మంది దీన్ని తినడం లేదు కానీ ఇమ్యూనిటీని పెంచడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. మార్కెట్‌లో మనకు పలు రకాల కంపెనీలకు చెందిన చ్యవన్ ప్రాశ్‌లు అందుబాటులో ఉన్నాయి. అయితే మార్కెట్‌లో ఉన్న చ్యవన్ ప్రాశ్‌లు వద్దనుకుంటే మీరు ఇంట్లోనే సులభంగా దీన్ని తయారు చేసుకోవచ్చు. ఇందులో అనేక రకాల ఆయుర్వేద మూలికలు కలుస్తాయి. దీన్ని రోజూ తింటే శరీర రోగ నిరోధక శక్తి పెరగడంతోపాటు అనేక లాభాలు కలుగుతాయి. ఇక చ్యవన్ ప్రాశ్ లేహ్యాన్ని ఎలా తయారు చేయాలి, దీని తయారీకి కావల్సిన పదార్థాలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

### చ్యవన్ ప్రాశ్ ప్రధాన ఉద్దేశం ఇదే..

అనేక రకల ఆయుర్వేద మూలికలను వేసి తయారు చేసే చ్యవన్ ప్రాశ్ అనేక బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. చ్యవన్ అంటే ఒక ముని పేరు. ప్రాశ్ అంటే ప్రత్యేకమైన ఆహారం అని అర్థం. చ్యవన్ అనే ముని దీన్ని తయారు చేసినందున దీనికి చ్యవన్ ప్రాశ్ అనే పేరు వచ్చింది. చ్యవన్ ప్రాశ్‌ను చలికాలంలో కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో అనేక ఆరోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు చ్యవన్ ప్రాశ్‌ను ఎవరైనా సరే తినవచ్చు. చ్యవన్ ప్రాశ్ ప్రధాన ఉద్దేశం రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేయడమే. దీంతో శరీర సహజసిద్ధమైన శక్తి ఉత్తేజితం అవుతుంది. శరీరం ఎర్ర రక్త, తెల్ల రక్త కణాలను మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేసుకుంటుంది. అలాగే చ్యవన్ ప్రాశ్‌ను తినడం వల్ల గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే శ్లేష్మం పోతుంది. దీంతో శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. కనుక చలికాలంలో చ్యవన్ ప్రాశ్‌ను తప్పనిసరిగా తినాల్సి ఉంటుంది.

### కావల్సిన పదార్థాలు..

చ్యవన్ ప్రాశ్ లేహ్యం తయారీకి గాను కంపెనీలు పొటాషియం సార్బేట్‌ను ఉపయోగిస్తాయి. ఇది ఒక ప్రిజర్వేటివ్. కానీ మనం ఇంట్లో తయారు చేసే చ్యవన్‌ప్రాశ్‌కు ఇది అవసరం లేదు. మనకు కావల్సినప్పుడు చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసుకుని వాడవచ్చు. చ్యవన్ ప్రాశ్ తయారీకి గాను తురమిన బెల్లం వాడాల్సి ఉంటుంది. అలాగే తేనె, ఇతర ఆయుర్వేద మూలికలు కూడా ఇందుకు అవసరం అవుతాయి. చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసేందుకు ఉసిరికాయలు 750 గ్రాములు, చక్కెర 750 గ్రాములు, తేనె 85 గ్రాములు, వెన్న పావు కిలో, నువ్వుల నూనె 75 ఎంఎల్, యాలకులు 25 గ్రాములు, త్రిఫల చూర్ణం 12 గ్రాములు, గుడుచి సత్వ 12 గ్రాములు, వంశలోచన్ 12 గ్రాములు, చందనం 10 గ్రాములు, పిప్పళ్లు 10 గ్రాములు, అల్లం (పొడి) 10 గ్రాములు, దశమూలం 5 గ్రాములు, బిర్యానీ ఆకులు 5 గ్రాములు, జాజికాయ 5 గ్రాములు, లవంగాలు 5 గ్రాములు, చైనీస్ దాల్చిన చెక్క 5 గ్రాములు, మిరియాలు 5 గ్రాములు, ప్రవాల భస్మం 2.5 గ్రాములు, మృగశృగ భస్మం 2.5 గ్రాములు, నాగకేసరం 2.5 గ్రాములు కావల్సి ఉంటుంది.

### ఎలా తయారు చేయాలి..?




అన్ని పదార్థాలకు చెందిన పొడులను కలిపి ఒక గాజు పాత్రలో వేసి పక్కన పెట్టాలి. ఉసిరికాయలను బాగా కడిగి పొడిగా అయ్యే వరకు ఉంచాలి. ఉసిరికాయల్లోంచి గింజలను తీసేయాలి. ఉసిరికాయలను కుక్కర్‌లో వేసి 2 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. తరువాత వాటిని పేస్ట్‌లా చేసి పక్కన పెట్టాలి. అనంతరం నాన్‌స్టిక్ పాన్ తీసుకుని అందులో వెన్న, నూనె, చక్కెర వేయాలి. అందులో ముందు సిద్ధం చేసుకున్న ఉసిరికాయ పేస్ట్‌ను వేసి బాగా కలపాలి. తరువాత స్టవ్‌ను చిన్న మంటపై పెట్టి ఉడికించాలి. దీంతో అందులో ఉన్న తేమ అంతా బయటకు పోతుంది. తరువాత ముందుగా సిద్ధం చేసి పెట్టుకున్న పొడులను వేసి బాగా కలపాలి. తరువాత స్టవ్ ఆఫ్ చేసి మిశ్రమం బాగా చల్లగా అయ్యే వరకు ఉంచాలి. అనంతరం ఆర్గానిక్ తేనె వేసి బాగా కలపాలి. తరువాత ఈ మిశ్రమాన్ని పొడిగా ఉండే గ్లాస్ బాటిల్‌లోకి తీసుకోవాలి. దీంతో చ్యవన్ ప్రాశ్ రెడీ అయినట్లే. దీన్ని మీరు కావల్సినప్పుడు తినవచ్చు. పెద్దలు దీన్ని రోజుకు ఒక టీస్పూన్ తినవచ్చు. పిల్లలకు అర టీస్పూన్ నుంచి పావు టీస్పూన్ సరిపోతుంది. ఎక్కువగా తింటే వేడి చేస్తుంది. ఇక చ్యవన్ ప్రాశ్‌ను తినడం వల్ల శరీరంలో వేడి పుడుతుంది కనుక దీన్ని కేవలం చలికాలంలోనే తినాలి. ఎండాకాలంలో తినకూడదు. ఇలా ఇంట్లోనే మీరు చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసి వాడవచ్చు.

## పురుషులకే ఎక్కువ ముప్పు

ప్రొస్టేట్ క్యాన్సర్‌తోపాటు మరికొన్ని క్యాన్సర్ల బారినపడుతూ పురుషులు ప్రాణాలు కోల్పోతున్నారు. క్యాన్సర్‌కు ఆడ, మగ, చిన్న పెద్ద తేడా లేదు. కానీ, మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పొగాకు ఉత్పత్తుల వాడకం, జన్మపరమైన సమస్యల కారణంగా మగవాళ్లు అధికంగా క్యాన్సర్ రోగాల బారినపడుతున్నారు. మగవాళ్లని వెంటాడుతున్న క్యాన్సర్‌లపట్ల వాళ్లకు అవగాహన ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. పురుషులకు ఎలాంటి క్యాన్సర్లు ఎక్కువగా వస్తున్నాయి? వాటికి కారణాలు, చికిత్సతోపాటు ఆ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు నేటి ఊపిరిలో తెలుసుకుందాం.



క్యాన్సర్.. అత్యంత ప్రమాదకరమైన వ్యాధి. దీని బారినపడుతున్నవాళ్లు ఏటా పెరుగుతున్నారు. ఈ వ్యాధి సోకే సగటు వయసు కూడా తగ్గిపోతున్నది. ఆధునిక వైద్య విధానాలు, సాంకేతిక పద్ధతుల్లో ఎంతో అభివృద్ధి జరిగింది. వీటి ద్వారా క్యాన్సర్‌ని గుర్తించడం, చికిత్స చేయడంలో ఎంతో మార్పు వచ్చింది. అయినా అవగాహనారాహిత్యం వల్ల క్యాన్సర్ మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి. ప్రొస్టేట్ క్యాన్సర్‌తోపాటు నోటి క్యాన్సర్, పెద్దపేగు క్యాన్సర్, చర్మ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడుతున్నవాళ్లలో పురుషులే ఎక్కువగా ఉంటున్నారు.

### సిగ్గుపడితే సమస్యే

క్యాన్సర్ బారినపడిన పురుషుల్లో ప్రొస్టేట్ క్యాన్సర్లే ఎక్కువ. సాధారణ క్యాన్సర్లతోపాటు పురుషులకు మాత్రమే వచ్చే ప్రొస్టేట్ క్యాన్సర్ బారినపడేవాళ్లు పెరగడం ఆందోళన కలిగించే పరిణామం. పురుష జననేంద్రియ వ్యవస్థలో ప్రొస్టేట్ అనే గ్రంథి ఉంటుంది. ఇందులో వీర్యం ఉత్పత్తి అవుతుంది. అలాగే మూత్ర విసర్జన, వీర్యస?లనాలను ఇది నియంత్రిస్తుంది. ఈ గ్రంథి మూత్రం రావడం, మూత్ర విసర్జన ఆపడం వంటి (స్విచ్చింగ్) నియంత్రణలకు ప్రేరణనిస్తుంది. మూత్రాశయానికి కింద, పురష నాళానికి పైన ప్రొస్టేట్ గ్రంథి కడుపులో అమరి ఉంటుంది. ఇది పురుష జననాంగాలకు సమీపంలో ఉంటుంది. ఈ గ్రంథికి క్యాన్సర్ సోకితే దానిని ప్రొస్టేట్ క్యాన్సర్ అంటారు. ప్రొస్టేట్ గ్రంథి క్యాన్సర్ బారినపడినప్పుడు మూత్రం విసర్జనలో తేడాలుంటాయి. మంట లేదా నొప్పి, మూత్ర విసర్జన పూర్తయిన భావన కలగకపోవడం లాంటి మార్పులుంటాయి. అలసట ఉంటుంది. ఈ లక్షణాలను చాలామంది పట్టించుకోరు. పరీక్షలు చేయించుకోరు. అందువల్ల ప్రొస్టేట్ క్యాన్సర్‌ని చాలా ఆలస్యంగా గుర్తిస్తున్నారు. తొలి దశల్లో గుర్తిస్తే ఏ క్యాన్సర్‌ని అయినా తేలిగ్గా నివారించవచ్చు. కానీ, ప్రొస్టేట్ క్యాన్సర్ లక్షణాలు తొందరగా బయటపడకపోవడం, బయటపడినా గుర్తించకపోవడం వల్లనే చివరి దశల్లో ఎక్కువ మంది వైద్యులను సంప్రదిస్తున్నారు. కాబట్టి మరణాలు కూడా పెరుగుతున్నాయి. ఈ వ్యాధి బారినపడకుండా మగవాళ్లు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

### పరీక్షలే పరిష్కారం

పురుషుల్లో.. కడుపులో జననాంగాలకు సమీపంలో నొప్పి కలిగితే ఇతర నొప్పి అనుకుని వదిలేస్తుంటారు. కొంతమంది ఆ నొప్పి గురించి అవగాహన లేక, ఉన్నా చెప్పుకోవడానికి సిగ్గుపడతారు. అదే తగ్గిపోతుందిలే అనే భావనతో ఉంటారు. కొన్నాళ్ల తర్వాత సమస్య తీవ్రంగా ఉంటే వైద్యులను సంప్రదిస్తారు. ఇలాంటి సమస్యలు వస్తే నిర్లక్ష్యం చేయకుండా ప్రొస్టేట్ క్యాన్సర్‌ని గుర్తించే ప్రొస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ (పీఎస్ఏ) రక్త పరీక్ష చేయించుకోవాలి. ఈ పరీక్ష క్యాన్సర్‌ని నిర్ధారించలేదు. కాబట్టి ప్రొస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ స్థాయిని బట్టి తర్వాత ఎం.ఆర్.ఐ., బయాప్సీ పరీక్షలు కూడా చేయించుకోవాలి. సాధారణంగా 50 ఏళ్లు దాటిన పురుషులు ఏడాదికి ఒకసారి ప్రొస్టేట్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవాలి. ప్రొస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ రక్తపరీక్ష, డిజిటల్ రెక్టల్ పరీక్ష ద్వారా ప్రొస్టేట్ ఆరోగ్యాన్ని నిర్ధారిస్తారు. ఒకవేళ తండ్రి, తల్లి వైపు రక్తసంబంధీకుల్లో ఎవరైనా ప్రొస్టేట్ క్యాన్సర్ బారినపడితే 40 ఏళ్ల వయసు నుంచే ఏడాదికి ఒకసారి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష చేయించుకోవాలి.

### పుట్టుమచ్చలతో పొంచి ఉన్న ముప్పు

స్త్రీ, పురుషుల్లో చర్మంపై ఏర్పడే పుట్టుమచ్చలు కొన్ని సందర్భాల్లో చర్మ క్యాన్సర్‌లకు దారితీయొచ్చు. అందుకని చర్మంపై ఏర్పడే పుట్టుమచ్చలు పరిమాణంలో, ఆకారంలో మార్పులు గుర్తిస్తే వైద్యులను సంప్రదించాలి. చర్మంపై ఉన్న పుట్టుమచ్చలు సాధారణమైనవా లేక క్యాన్సర్ మచ్చలో నిర్ధారించేందుకు ఏబీసీడీఈ పద్ధతిని అనుసరించాలి. ఏబీసీడీఈ పద్ధతి అంటే

ఏ- ఒక పుట్టుమచ్చను రెండు అర్ధ భాగాలుగా విభజించి చూసినప్పుడు రెండు భాగాలు ఒకేలా ఉండకూడదు. బీ- పుట్టుమచ్చ అంచులు లేత రంగులో లేదా గరుకుగా ఉండకూడదు. సీ- పుట్టుమచ్చ రంగులో మార్పు రాకూడదు. డీ- పుట్టుమచ్చ వ్యాసం 1/4 అంగుళం కన్నా ఎక్కువగా ఉండకూడదు. ఈ- పుట్టుమచ్చ చర్మం మీద ఉబ్బెత్తుగా, వాచినట్లుగా ఉండొద్దు. పుట్టుమచ్చను పరిశీలించినప్పుడు పై లక్షణాలు ఉన్నట్లయితే వైద్యుణ్ని సంప్రదించాలి.

### పెద్దపేగు క్యాన్సర్

పెద్దపేగులో తొలుత చిన్న గుల్లలు ఏర్పడి, అవి క్రమంగా క్యాన్సర్ కణుతులుగా మార్పుచెందే ప్రమాదం ఉంది. ఈ లక్షణాలు తరచుగా ఎదుర్కొంటుంటే పెద్దపేగు క్యాన్సర్‌గా అనుమానించాలి. ఆలస్యం చేయకుండా వైద్యులతో నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలి. డయేరియా, మలబద్ధకం సమస్యలు దీర్ఘకాలంగా ఉండటం. పొత్తికడుపు భాగంలో నొప్పి లేదా పట్టేసినట్లు ఉండటం. ఆకస్మికంగా బరువు తగ్గడం. మలద్వారం వద్ద రక్తస్రావం కావడం, మలంలో రక్తం పడటం. వీరు అప్రమత్తంగా ఉండాలి గతంలో క్యాన్సర్ వచ్చి తగ్గిన వారు. అల్సరేటివ్ కొలైటిస్ ఉన్నవారు. రక్త సంబంధీకుల్లో (తల్లిదండ్రులు, తోడబుట్టినవారు, పిల్లలు)ఎవరికైనా క్యాన్సర్ ఉన్నట్లు తేలితే అప్రమత్తంగా ఉండాలి. ఈ తరహా ఇబ్బందులు ఉన్నట్లయితే ప్రతి మూడేండ్లకు ఒకసారి ఎఫ్ఓబీటీ, ఫ్లెక్సిబుల్ సిగ్మాయిడో స్కోపి వంటి పరీక్షలు చేయించాలి.

### ఓరల్ క్యాన్సర్

భారత దేశంలో రోజురోజుకు పెరుగుతున్న పెరుగుతున్న క్యాన్సర్ కేసుల్లో నోటి (ఓరల్) క్యాన్సర్‌లు ఎక్కువగానే నమోదవుతున్నాయి. ఈ రోగుల్లోనూ పురుషులే అధికంగా ఉన్నారు. అందుకని ప్రతి వ్యక్తికీ నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ ఎంతో అవసరం. సాధారణంగా నోటిలో కలిగే ప్రాథమిక మార్పుల వల్ల కూడా ఈ రుగ్మతను ఆరంభ దశలో గుర్తించవచ్చు. పొగాకు ఉత్పత్తులు తినడం, పొగతాగడం, మద్యపానం తదితర కారణాల వల్ల ఈ నోటి క్యాన్సర్ వస్తుంది.

### చికిత్సా పద్ధతులు

క్యాన్సర్ సోకిన భాగం, వ్యాధి ఉన్న దశ, రోగి వయసు, మెడికల్ హిస్టరీ ఆధారంగా చికిత్సా పద్ధతులు ఆధారపడి ఉంటాయి. సర్జరీ, రేడియేషన్, కీమో, టార్గెటెడ్ థెరపీతోపాటు కొన్నిరకాల సమ్మేళన థెరపీలను కూడా అవసరానికి అనుగుణంగా ఇవ్వడం జరుగుతుంది. తొలి దశలోనే వ్యాధిని గుర్తిస్తే స్టేజ్-1, స్టేజ్-2లో కూడా కేవలం సర్జరీతోనే వ్యాధిని శాశ్వతంగా నయం చేయవచ్చు. సర్జరీ తర్వాత పునర్నిర్మాణ శస్త్రచికిత్స అవసరం ఎక్కువగా ఉంటుంది. స్టేజ్-3, 4లో ఉన్న రోగులకు కీమో, రేడియేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. 3 డీసీఆర్‌టీ, వీఎంఏటీ, ఐజీఆర్‌టీ, ఐజీకేటీ, బ్రాకీథెరపీ, బీమ్ థెరపీలాంటి ఆధునిక పద్ధతులతో రేడియోథెరపీ ద్వారా చికిత్స అందించవచ్చు. సాధారణంగా ఈ క్యాన్సర్లకు కీమో థెరపీ పాత్ర తక్కువగా ఉంటుందని చెప్పవచ్చు. కొన్ని సందర్భాలలో కీమోను మిశ్రమ చికిత్సగా అందిస్తారు.ఉపశమనం కోసం పాలియేటివ్ కేర్‌నూ ఉపయోగించాల్సి వస్తుంది.

## చలికాలంలో మెంతి ఆకులను తప్పక ఉపయోగించాల్సిందే.. ఎందుకంటే..?



మన వంట ఇంటి సామగ్రిలో ఒకటైన మెంతుల గురించి అందరికీ తెలిసిందే. మెంతులను పోపు దినుసులుగా ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. మెంతులను నీటిలో నానబెట్టి కూడా తాగుతుంటారు. మెంతులు కొందరికి పడవు. ఇవి వికారాన్ని కలగజేస్తాయి. కనుక మెంతులను తినేందుకు చాలా మంది వెనకడుగు వేస్తుంటారు. అయితే మెంతులను తినలేని వారికి మెంతి ఆకు ఎంతో మేలు చేస్తుందని చెప్పవచ్చు. మెంతి ఆకు మనకు చలికాలంలో పుష్కలంగా లభిస్తుంది. ఈ సీజన్‌లో మెంతి ఆకులను తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు మెంతి ఆకుల్లో ఉంటాయి. మెంతి ఆకులను నేరుగా కూరగా చేసుకుని లేదా పచ్చడి, పప్పుతో కలిపి తినవచ్చు. మెంతి ఆకులను జ్యూస్‌లా చేసుకుని కూడా 30 ఎంఎల్ మోతాదులో తాగవచ్చు. మెంతి ఆకులను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

### సీజనల్ వ్యాధులకు చెక్..

మెంతి ఆకుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి, అవసరమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. చలికాలంలో మనకు దగ్గు, జలుబు, ఫ్లూ జ్వరం వస్తుంటాయి. అయితే మెంతులను తినడం వల్ల ఈ సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ వ్యాధులతో బాధపడుతున్నవారు మెంతి ఆకులను తింటే త్వరగా వీటి నుంచి ఉపశమనం లభిస్తుంది. మెంతి ఆకుల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. సుఖ విరేచనం అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. అలాగే కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. చలికాలంలో మనకు వచ్చే జీర్ణ సమస్యలను తగ్గించడంలో మెంతి ఆకులు ఎంతో పనిచేస్తాయి. కనుక ఈ సీజన్‌లో మెంతి ఆకులను కచ్చితంగా తినాల్సి ఉంటుంది.

### చర్మ సంరక్షణకు..

మెంతి ఆకుల్లో అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ ఎ, సిలతోపాటు ఇతర మినరల్స్ కూడా మెంతి ఆకుల్లో సమృద్ధిగా ఉంటాయి. మెంతి ఆకుల్లో ఉండే విటమిన్ సి చర్మాన్ని సంరక్షిస్తుంది. చర్మం కాంతివంతంగా మారేలా చేస్తుంది. చలికాలంలో మన చర్మం పగులుతుంది. అయితే మెంతి ఆకులను తింటే చర్మం పగలకుండా చూసుకోవచ్చు. అలాగే చర్మం కాంతివంతంగా మారి మృదువుగా, తేమగా ఉంటుంది. మెంతి ఆకులను తినడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్‌ను సైతం తగ్గించుకోవచ్చు. ఈ ఆకుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తాయి. మెంతి ఆకులను తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. దీంతో డయాబెటిస్ అదుపులోకి వస్తుంది. షుగర్ ఉన్నవారికి ఈ ఆకులు వరమనే చెప్పవచ్చు.

### అధిక బరువు తగ్గుతారు..

మెంతి ఆకుల్లో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ ఆకులను తింటే గొంతు నొప్పి, గొంతు సమస్యలు తగ్గుతాయి. అలాగే దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. ముక్కు దిబ్బడ తగ్గిపోతుంది. జలుబు నుంచి కూడా ఉపమశనం పొందవచ్చు. చలికాలంలో బరువు తగ్గడం చాలా కష్టంగా ఉంటుంది. కానీ మెంతి ఆకులను తింటే బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. ఈ ఆకులను తినడం వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. చలికాలంలో సహజంగానే శిరోజాల సమస్యలు వస్తుంటాయి. వెంట్రుకలు చిట్లిపోతుంటాయి. అలాగే చుండ్రు ఇబ్బందులకు గురి చేస్తుంది. కానీ మెంతి ఆకులను తినడం వల్ల ఐరన్, ప్రోటీన్లు లభిస్తాయి. ఇవి శిరోజాలు రాలడాన్ని తగ్గిస్తాయి. జుట్టును కాంతివంతంగా మారుస్తాయి, జుట్టు పెరిగేలా చేస్తాయి. దీంతోపాటు చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా మెంతి ఆకుల వల్ల మనం ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు.

## ఉసిరికాయల జ్యూస్‌ను ఇలా తయారు చేయండి.. ఈ సీజన్‌లో రోజూ తాగితే ఎన్నో లాభాలు..!



ఉసిరికాయలు.. వీటినే హిందీలో ఆమ్లా అని.. ఇంగ్లిష్‌లో గూస్‌బెర్రీ అని పిలుస్తారు. వీటిని పోషకాలకు గనిగా చెబుతారు. ఆయుర్వేదంలో ఎంతో పురాతన కాలం నుంచి ఉసిరికాయలను ఉపయోగిస్తున్నారు. ఆయుర్వేదం చెప్పిన త్రిఫలాల్లో ఉసిరికాయలు కూడా ఒకటి. దీంతో అనేక ఔషధాలను కూడా తయారు చేస్తారు. ఈ సీజన్‌లో మనకు ఉసిరికాయలు ఎక్కువగా లభిస్తాయి. ఉసిరికాయల్లో విటమిన్ సితోపాటు యాంటీ ఆక్సిడెంట్లు, అవసరమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఉసిరికాయలను తింటే శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది. ఉసిరికాయలను ఏ విధంగా అయినా సరే తీసుకోవచ్చు. దీన్ని జ్యూస్‌లా చేసి చాలా మంది తీసుకుంటారు. ఉసిరికాయ జ్యూస్ అయితే మనకు ఎప్పుడు కావాలంటే అప్పుడు మార్కెట్‌లో లభిస్తుంది. దీన్ని ఎప్పుడైనా సరే తెచ్చి తాగవచ్చు.

### రోగ నిరోధక శక్తికి..

ఉసిరికాయ జ్యూస్‌ను తాగడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అందుకనే ఈ జ్యూస్‌ను సూపర్‌ఫుడ్‌గా కూడా చెబుతారు. ఉసిరికాయ జ్యూస్‌ను తాగితే చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. వయస్సు మీద పడిన లక్షణాలు కనిపించవు. ఉసిరికాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌తో పోరాడి వాటిని నాశనం చేస్తాయి. దీంతో వృద్ధాప్య ఛాయలు అంత త్వరగా రావు. యవ్వనంగా కనిపిస్తారు. కాబట్టి యవ్వనంగా కనిపించాలంటే ఉసిరికాయ జ్యూస్‌ను తాగాల్సి ఉంటుంది. ఈ జ్యూస్‌ను తాగడం వల్ల తీవ్రమైన వ్యాధుల నుంచి కూడా బయట పడవచ్చు.

### సహజసిద్ధంగా శక్తి..

ఉసిరికాయ జ్యూస్ మనకు సహజసిద్ధంగా శక్తిని అందిస్తుంది. దీన్ని తాగితే శరీర శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. గుండె పనితీరు మెరుగు పడి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హైబీపీ తగ్గుతుంది. అనేక పోషకాలు కూడా లభిస్తాయి. ఉసిరికాయ జ్యూస్‌ను మనం ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. అందుకు గాను తాజా ఉసిరికాయలను అరకిలో తీసుకోవాలి. నీళ్లు 2 కప్పులు, తేనె లేదా చక్కెర (అవసరం అనుకుంటేనే) 2 నుంచి 3 టేబుల్ స్పూన్లు, నల్ల ఉప్పు చిటికెడు తీసుకోవాలి.

### ఇలా జ్యూస్‌ను తయారు చేయాలి..

ముందుగా ఉసిరికాయలను బాగా కడిగి దుమ్ము, ధూళి, మట్టి లేకుండా శుభ్రం చేసి బాగా ఆరబెట్టాలి. తరువాత విత్తనాలను తీసేసి కాయలను చిన్న ముక్కలుగా కట్ చేయాలి. తరువాత ఉసిరికాయ ముక్కలను బ్లెండర్‌లో వేసి అందులో ఒక కప్పు నీళ్లను పోసి మెత్తని పేస్ట్‌లా బ్లెండ్ చేయాలి. తరువాత ఒక శుభ్రమైన వస్త్రంలో పోసి వడకట్టాలి. వస్త్రాన్ని బాగా పిండుతూ జ్యూస్ తీయాలి. అందులో మిగిలిన కప్పు నీళ్లను పోసి బాగా కలపాలి. దీంతో రుచి బాగా స్ట్రాంగ్‌గా ఉండకుండా ఉంటుంది. ఇలా తయారు చేసిన జ్యూస్‌లో కావాలనుకుంటే కాస్త నల్ల ఉప్పు, తేనె లేదా చక్కెర కలిపి తాగవచ్చు. ఇలా తయారు చేసిన జ్యూస్‌ను మీరు రోజులో ఎప్పుడైనా సేవించవచ్చు. కానీ ఆయుర్వేద చెబుతున్న ప్రకారం ఉసిరికాయ జ్యూస్‌ను ఉదయం పరగడుపునే తాగితే మంచిది. దీంతో శరీర మెటబాలిజం పెరిగి బరువు తగ్గుతారు. అలాగే శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి. రోజంతా మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఇలా ఉసిరికాయల జ్యూస్‌ను తాగడం వల్ల మనం అనేక లాభాలను పొందవచ్చు.

## రోజూ పరగడుపునే మెంతుల నీళ్లను తాగడం అలవాటు చేసుకోండి.. ఎన్నో లాభాలను పొందవచ్చు..!

మెంతులను మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తుంటాం. మెంతులను వేసి చాలా మంది ఊరగాయ పచ్చళ్లను పెడుతుంటారు. మెంతులను పోపు దినుసులుగా ఉపయోగిస్తుంటారు. అయితే మెంతుల వల్ల మనకు అనేక ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయి. మెంతులను రాత్రి పూట నీటిలో నానబెట్టి మరుసటి రోజ ఉదయం ఆ నీళ్లను తాగాలి. అనంతరం ఆ మెంతులను తినాలి. ఇలా రోజూ పరగడుపునే చేయాల్సి ఉంటుంది. తరువాత 30 నిమిషాల వరకు ఎలాంటి ఆహారం కానీ, ద్రవాలను కానీ తీసుకోరాదు. ఈ విధంగా మెంతులను రోజూ తీసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. మెంతుల్లో అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. వీటి వల్ల శరీరానికి పోషణ లభిస్తుంది.

### బ్లడ్ షుగర్ లెవల్స్..

మెంతుల నీళ్లను తాగడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ సమస్య ఉన్నవారు మెంతుల నీళ్లను కనీసం వారం రోజుల పాటు తాగితే కచ్చితంగా మార్పును గమనించవచ్చు. షుగర్‌ను తగ్గించడంలో మెంతుల నీళ్లు అద్భుతంగా పనిచేస్తాయి. మెంతుల వాసన కొందరికి నచ్చదు. కనుక మెంతులను తినకపోయినా వాటిని నానబెట్టిన నీళ్లను తాగవచ్చు. దీంతో షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. మెంతుల నీళ్లను సేవించడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా శోషించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి.

### జీర్ణవ్యవస్థ పనితీరుకు..



ఈ నీళ్లను తాగడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం, కడుపులో మంట, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ క్లీన్ అవుతుంది. పేగుల్లో ఉండే మలం, చెత్త, వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. దీంతో పెద్దపేగు కూడా ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెంచుతుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. రోగకారక క్రిములను నాశనం చేస్తుంది.

### అధిక బరువును తగ్గించడంలో..

అధిక బరువును తగ్గించడంలోనూ మెంతుల నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. ఉదయాన్నే ఈ నీళ్లను తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. అలాగే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్ లేదా గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. మెంతుల నీళ్లను తాగడం వల్ల చర్మానికి సైతం ఎంతగానో మేలు జరుగుతుంది. చలికాలంలో చర్మం పగలకుండా చూసుకోవచ్చు. చర్మం పొడిబారకుండా ఉంటుంది. చర్మం మృదువుగా మారి తేమగా ఉంటుంది. చర్మం ప్రకాశిస్తుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. ఇలా మెంతుల నీళ్లను తాగడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు.

# షాలిని సరికొత్త 'అందాలు' చూడతరమా?



హీరోయిన్స్ భాషతో సంబంధం లేకుండా ప్రతి భాషా సినిమాలో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు.. అందులో భాగంగానే నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ.. ఇటు ఫాలోవర్స్ ని కూడా పెంచుకునే పనిలో పడ్డారు..గ్లామర్ ఫోటోలతో పాటు బికినీ ఫోటోలను కూడా షేర్ చేస్తూ తెగ రచ్చ చేస్తున్న వీరు.. ఈ మధ్యకాలంలో షేర్ చేస్తున్న ఫోటోలు చూస్తే మాత్రం నిజంగా ఆశ్చర్యం వేయక మానదు. అందాలను చూపిస్తూ షేర్ చేస్తున్న ఫోటోలు అటు కుర్ర కారులో కూడా హీట్ పుట్టిస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ లోనే స్టార్ హీరోయిన్గా పేరు సొంతం చేసుకున్న షాలిని పాండే షేర్ చేసిన ఫోటోలు అభిమానులను ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురిచేశాయని చెప్పవచ్చు. మధ్యాహ్నం సమయంలో సూర్యుడి కిరణాలు పడుతున్న వేళ.. అప్పుడే నిద్రలేచినట్టుగా కొన్ని ఫోటోలు షేర్ చేసింది. ఇందులో ఈమె బోల్డ్ నెస్ చూసి కుర్రకారు సైతం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తాజాగా ఇంస్టాగ్రామ్ వేదికగా షాలిని పాండే షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ గా మారుతున్నాయి. %కాశ్రీంశీ =ఝుం% - కాంతార చాప్టర్ 1.. నెవ్వర్ బిఫోర్ రికార్డు షాలిని పాండే విషయానికి వస్తే తెలుగు, హిందీ, తమిళ్ చిత్రాల ద్వారా భారీ పాపులారిటీ అందుకుంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన అర్జున్ రెడ్డి సినిమాతో తొలిసారి ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ సినిమాతో భారీ పాపులారిటీ అందుకున్న ఈమె.. తమిళ చిత్రం 100% కాదల్ సినిమాలో కూడా నటించింది..అలాగే మహానటి , 118 చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన షాలిని పాండే హిందీలో 2022లో జయేష్ భాయ్ జోర్దార్ తోపాటు 2024లో మహారాజు అనే చిత్రంలో కూడా నటించింది. 1993 సెప్టెంబర్ 23న మధ్యప్రదేశ్లోని జబల్పూర్ లో జన్మించిన షాలిని పాండే నటన రంగ ప్రవేశం చేయడానికి ముందు జబల్పూర్ లోనే థియేటర్ ఆర్టిస్ట్ గా పనిచేసింది. అర్జున్ రెడ్డి చిత్రం ద్వారా ప్రేక్షకులను పలకరించిన ఈమె తెలుగులో ఇద్దరి లోకం ఒకటే.. నిశ్శబ్దం వంటి చిత్రాలు చేసింది. ఇటీవల ఇడ్లీ కడై చిత్రంలో కూడా నటించిన ఈమె.. హిందీలో రాహు కేతువు అనే చిత్రంలో కూడా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతున్నట్లు సమాచారం. ఇకపోతే సినిమాలలోనే కాదు టెలివిజన్ సిరీస్ లో కూడా నటించింది ఈ ముద్దుగుమ్మ. 2016లో మన్ మే హై విశ్వాస్ అనే సిరీస్ లో నటించిన ఈమె.. ఆ తర్వాత క్రైమ్ పెట్రోల్, డబ్బా కార్టెల్ వంటి వెబ్ సిరీస్ లలో కూడా నటించింది. అంతేకాదు 2022లో అర్మాన్ మాలిక్ పాడిన మ్యూజిక్ వీడియోలో కూడా కనిపించింది షాలినీ పాండే. ఏదేమైనా ఒకవైపు సినిమాలు మరొకవైపు వెబ్ సిరీస్ లలో నటిస్తూ బిజీగా మారిన షాలిని పాండే ఇప్పుడు ఇలా గ్లామర్ అందాలతో కూడా అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తోందని చెప్పవచ్చు.



# శెట్టిబ్యూటీకి సక్సెస్ కలిసొచ్చిన వేళ!

- కేజీఎఫ్ - తో పాన్ ఇండియా సక్సెస్ అందుకున్నా కన్నడ బ్యూటీ శ్రీనిధి శెట్టికి పెద్దగా అవకాశాలు రాని మాట వాస్తవం. %-%కేజీఎఫ్%-% మొదటి భాగం రిలీజ్ అనంతరం మళ్లీ నాలుగేళ్ల గ్యాప్ అనంతరం - కేజీఎఫ్ 2 , కోబ్రా - లో నటించింది. ఆ తర్వాత మళ్లీ మరో అవకాశం రావడానికి ఏకంగా మూడేళ్లు సమయం పట్టింది. అదీ కన్నడలో కాదు. ఆ అవకాశం కూడా తెలుగులో వచ్చింది. అదే రీసెంట్ రిలీజ్ %-%హిట్ 3%-%. నాని హీరోగా నటించిన సినిమాలో శ్రీనిధి శెట్టి సరైన పాత్ర పోషించి బాగానే ఫేమస్ అయింది. సినిమా విజయం అమ్మడికి కలిసొచ్చింది. గ్లామర్ కు తావు లేకుండా డీసెంట్ రోల్ పోషించి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తాను అందాలు ఎరగా వేసి నటించే దాన్ని కాదు..పెర్ఫార్మర్ మాత్రమేనని ప్రూవ్ చేసింది. టాలీవుడ్ లో మంచి భవిష్యత్: తనలో ఆ ట్యాలెంట్ నేడు కొత్త అవకాశాలకు దారి తీసింది. ఇటీవలే రిలీజ్ అయిన %-%తెలుసు కదా%-%లో కూడా నటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా రిలీజ్ కు ముందే వెంకటేష్-త్రివిక్రమ్ సినిమాలో ఛాన్సు అందుకుందనే ప్రచారం జరిగింది. మొన్నటి వరకూ అది ప్రచారమే అయినా నేడు అదే నిజమైంది. సినిమాలో వెంకీకి జోడీగా శ్రీనిధి ఫైనల్ అయింది. ఈ నేపథ్యంలో శ్రీనిధి శెట్టికి ఇంకా మంచి భవిష్యత్ ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రతిభతో పాటు గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండటం వంటి కొన్ని లక్షణాలు మిగతా బ్యూటీల నుంచి వేరు చేస్తున్నాయి. నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు మాత్రం ఎంచుకుంటూ ముందుకు సాగుతుంది. గ్లామర్ పాత్రలకు దూరంగా: గ్లామర్ గేట్లు ఎత్తేస్తానంటే? అవకాశాలివ్వడానికి చాలా మంది సిద్దంగా ఉంటారు. కానీ ఆ ఛాన్స్ ఇవ్వకుండా శ్రీనిధి వచ్చిన అవకాశాలతో సంతృప్తి చెందుతుంది. అందులో ది బెస్ట్ సెలక్ట్ చేసుకుంటుంది. అమ్మడు డిజైనర్ దుస్తులకు కూడా దూరంగా ఉంటుంది. సింపుల్ డిజైన్స్ లో ముస్తాబవుతుంది. అందాల ఆరబోతకు ఎంత మాత్రం ఛాన్స్ ఇవ్వదు. సినిమా ప్రచార కార్యక్రమాల్లోనూ పద్దతైన దుస్తులు ధరించి కనిపిస్తుంది. అవన్నీ శ్రీనిధికి తెలుగులో ఓ రకంగా కలిసొచ్చేవే అయినా? మరో రకంగా కొన్ని రకాల ఛాన్సులు కోల్పోయే అవకాశం లేకపోలేదు. ఈ బ్యూటీ తీరు చూస్తుంటే? ఆ బ్యూటీ జర్నీలా శ్రీనిధి: సాయి పల్లవి విధానంలో కనిపిస్తోంది. సాయి పల్లవి ప్రయాణం ఎలా సాగిందన్నది చెప్పాల్సిన పనిలేదు. కెరీర్ ఆరంభం నుంచి గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటూ కేవలం నటనకు ఆస్కారం ఉన్న సినిమాలు మాత్రమే చేసు కుంటూ వచ్చింది. మధ్యలో పారితోషికం ఆఫర్లు ఎన్ని వచ్చినా? నో ఛాన్స్ అంటూ గీసుకున్న గీత దాట లేదు. తక్కువ పారితోషికం అయినా? నచ్చిన పాత్రలే చేస్తానంటూ ముందుకు సాగుతుంది. తనలో ఆ క్వాలిటీనే బాలీవుడ్ లో రామాయణం వరకూ దారి తీసింది. రామాయణంలో అమ్మడు సీత పాత్ర పోషిస్తోన్న సంగతి తెలిసిందే. శ్రీనిధి శెట్టి ప్రయాణం కూడా అలాగే సాగుతుందా? అన్నది చూడాలి.

# సింగిల్ కాదు మంచి గర్ల్ ఫ్రెండ్ ను -రష్మిక



: టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో గత కొన్ని రోజులుగా రూమర్డ్ జంటగా పేరు సొంతం చేసుకున్నారు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న. 'గీతాగోవిందం' సినిమాలో తొలిసారి కలిసి నటించిన ఈ జంట.. ఆ తర్వాత 'డియర్ కామ్రేడ్' సినిమా చేసి.. తమ పరిచయాన్ని కాస్త ప్రేమగా మార్చుకున్నట్లు సమాచారం. అప్పటినుంచి పలు వెకేషన్ లకి వెళ్లడం.. సినిమా పార్టీలకు హాజరవ్వడం.. పలు ప్రదేశాలలో తిరుగుతూ ఫోటోలకు ఫోజులిచ్చారు. కానీ ఎప్పుడూ కూడా తమ బంధాన్ని బయట పెట్టలేదు. ఇదిలా ఉండగా ఇటీవల విజయ్ దేవరకొండ - రష్మిక మందన్న రహస్యంగా నిశ్చితార్థం చేసుకున్నారు. కానీ ఈ విషయాన్ని కూడా అభిమానులతో పంచుకోలేదు. కానీ నిశ్చితార్థం తర్వాత విజయ్ దేవరకొండ పుట్టపర్తి సత్యసాయి మహా సమాధిని సందర్శించడానికి వెళ్ళినప్పుడు అక్కడి స్థానికులు ఆయనను గౌరవంగా ఆహ్వానించారు. ఆ సమయం లో కొన్ని ఫోటోలు బయటకు రాగా.. ఆయన చేతి వేలికి ఉన్న ఉంగరంతో నిశ్చితార్థ విషయం కాస్త నిజమయింది. అలాగే మొన్నామధ్య రష్మిక మందన్న షేర్ చేసిన కొన్ని ఫోటోల ద్వారా కూడా ఆమె చేతికి ఉన్న డైమండ్ ఉంగరం బయటపడింది. దీంతో వీళ్ళిద్దరూ నిశ్చితార్థం చేసుకున్నట్లు అటు అభిమానులే కాదు సినీ సెలబ్రిటీలు కూడా నిర్ధారణకు వచ్చేశారు. ఇకపోతే ఈ జంట ఎప్పటికప్పుడు హింట్ ఇస్తున్నారే తప్ప తమ బంధాన్ని అధికారికంగా ప్రకటించలేదు. ఇదిలా ఉండగా తాజాగా రష్మిక నటించిన చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'. నవంబర్ 7వ తేదీన విడుదల కాబోతున్న నేపథ్యంలో ఈ సినిమాకు సంబంధించి ప్రమోషనల్ కార్యక్రమాలను చేపట్టారు చిత్ర బృందం. అందులో భాగంగానే ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన రాహుల్ రవీంద్రన్, రష్మిక మందన్న లను రాహుల్ రవీంద్రన్ భార్య, ప్రముఖ సింగర్, డబ్బింగ్ ఆర్టిస్ట్ చిన్మయి ఇంటర్వ్యూ చేశారు. అందులో భాగంగానే రష్మికను మీరు సింగిలే కదా అని రాహుల్ అడగడంతో ఆమె ఇచ్చిన సమాధానం అందరికీ ఒక క్లారిటీ వచ్చేసింది. ది గర్ల్ ఫ్రెండ్ ప్రమోషన్స్ లో భాగంగా రాహుల్ రవీంద్రన్ మాట్లాడుతూ.. "మీరు సింగిలే కదా అని రాహుల్ అడగగా.. మొదట సిగ్గు పడిపోయిన రష్మిక.. నవ్వుతూ నేను మంచి గర్ల్ ఫ్రెండ్ ని అంటూ చెప్పుకొచ్చింది. మొత్తానికైతే తాను సింగిల్ కాదని తాను కూడా రిలేషన్ లో ఉన్నానని ఈ విధంగా చెప్పేసింది రష్మిక. ఏది ఏమైనా రష్మిక.. విజయ్ దేవరకొండ రిలేషన్ ఇప్పుడు మళ్లీ వార్తల్లో నిలిచింది. ఇకపోతే ఈ జంట వచ్చే ఏడాది ఫిబ్రవరిలో వివాహం చేసుకోబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

కనీసం ఆ రోజైనా ఈ జంట అధికారికంగా ప్రకటిస్తారో లేదో తెలియాల్సి ఉంది. రష్మిక విషయానికి వస్తే.. ఇటీవల ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా విడుదల చేసిన చిత్రం థామా.. ఈ చిత్రంలో బేతాళ పాత్రలో అదరగొట్టేసింది రష్మిక. అక్టోబర్ 21న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా.. మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ది గర్ల్ ఫ్రెండ్ సినిమా విడుదలకు సిద్ధం కాబోతోంది.

# ధగధగా మెరిసిపోతున్న రకుల్.. వ్వాటే లుక్!



టాలీవుడ్, బాలీవుడ్? లలో స్టార్ హీరోయిన్?గా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకుంది రకుల్ ప్రీత్ సింగ్. నటనతోనే కాకుండా, తన ఫ్యాషన్ సెన్స్, ఫిట్?నెస్?తో ఎప్పుడూ సోషల్ మీడియాలో ట్రెండింగ్?లో ఉంటుంది. తాజాగా ఓ అవార్డుల వేడుకలో పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రముఖ మ్యాగజైన్ నిర్వహించిన ఈవెంట్?లో రకుల్ స్టైలిష్ లుక్?లో ధగధగా మెరిసిపోయింది. సిల్వర్ క్రిస్టల్ వర్క్ ఉన్న బ్లాక్ కలర్ డిజైనర్ డ్రెస్?లో ఎంతో గ్లామరస్?గా కనిపించింది. స్లీక్ హెయిర్?స్టైల్, మినిమల్ యాక్సెసరీస్?తో తన లుక్?ను హైలెట్ చేసింది. ఈ వేడుకలో ఆమె "ఎల్లే ప్యూర్ ప్రజెన్స్" అవార్డును కూడా అందుకుంది. కెరీర్ ప్రారంభంలో టాలీవుడ్?లో వరుస విజయాలతో టాప్ హీరోయిన్?గా ఎదిగింది రకుల్. 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్', 'నాన్నకు ప్రేమతో', 'సరైనోడు' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. ఆ తర్వాత బాలీవుడ్?పై ఫోకస్ పెట్టి, అక్కడ కూడా సక్సెస్?ఫుల్ హీరోయిన్?గా నిలదొక్కుకుంది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ దక్షిణాది, ఉత్తరాది భాషల్లో పలు క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. కమల్ హాసన్ నటిస్తున్న ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ 'ఇండియన్ 3'లో కీలక పాత్ర పోషిస్తోంది. దీంతో పాటు మరికొన్ని హిందీ సినిమాలకు కూడా సైన్ చేసింది. ఒకవైపు సినిమాలు, మరోవైపు బిజినెస్?లతో రకుల్ తన కెరీర్?ను పక్కాగా ప్లాన్ చేసుకుంటోంది. నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూనే, గ్లామర్?లోనూ ఏమాత్రం తగ్గకుండా ఫ్యాన్స్?ను అలరిస్తూ కెరీర్?లో ముందుకు సాగుతోంది. అలాగే హిందీలో హిట్టయిన దేదే ప్యార్ దే సీక్వెల్ తో పాటు పతి పత్నీ ఔర్ వో పార్ట్ 2లో కూడా నటిస్తోంది. సక్సెస్ రేటు గతంలో కంటే కాస్త తగ్గినా కూడా మార్కెట్ లో తన క్రేజ్ ఏమాత్రం తగ్గడం లేదు. ఇక రాబోయే సినిమాలు అమ్మడికి ఎలాంటి ఫలితాన్ని అందిస్తాయో చూడాలి.



# ఫ్యాషన్ ఐకాన్ లా మారిపోయిన ఐశ్వర్య రాజేష్..



ఒకప్పుడు టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో తెలుగమ్మాయిలకు అవకాశం ఇవ్వడం లేదు అనే వార్తలు ఎప్పటికప్పుడు వినిపించేవి. ముఖ్యంగా చాలామంది తెలుగు హీరోయిన్స్ తెలుగులో అవకాశాలు లేక పక్క భాషల వైపు మొగ్గు చూపి అక్కడ తమ సత్తా చాటి స్టార్ హీరోయిన్లుగా గుర్తింపు సంపాదించుకున్నారు కూడా.. అయితే ఇప్పుడు కాలం మారింది. ప్రేక్షకుల అభిరుచిలో మార్పులు వచ్చాయి. అందుకే కాలానికి తగ్గట్టుగా తెలుగు హీరోయిన్లు కూడా ట్రెండ్ ఫాలో అవుతూ.. తమను తాము ప్రూవ్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి వారిలో వైష్ణవి చైతన్య, కాకినాడ శ్రీదేవి, శివాని నాగారం ఇలా ఎంతోమంది కొత్త తెలుగు హీరోయిన్లు ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి.. మొదటి సినిమాతోనే ఊహించని పాపులారిటీ అందు కుంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే ఇప్పుడు మన తెలుగు హీరోయిన్ల టాలెంట్ ను గుర్తించి అటు దర్శక నిర్మాతలు కూడా ఇండస్ట్రీలో వారికి అవకాశాలు కల్పిస్తున్న విషయం తెలిసిందే. ఇది ఇలా ఉండగా చైల్డ్ ఆర్టిస్ట్ గానే ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఒక తెలుగమ్మాయి.. తెలుగులో అవకాశాలు లేక కోలీవుడ్ కి వెళ్ళిపోయింది. అక్కడే సత్తా చాటి స్టార్ హీరోయిన్గా పేరు దక్కించుకుంది. ఇప్పుడు మళ్లీ టాలీవుడ్ లోకి రీ ఎంట్రీ ఇచ్చి వరుస సినిమాలతో బిజీ అవ్వాలనే ప్రయత్నం చేస్తోంది.. ఆమె ఎవరో కాదు ఐశ్వర్య రాజేష్. దివంగత హీరో రాజేష్ కూతురిగా, ప్రముఖ సీనియర్ నటీమణి శ్రీ లక్ష్మి మేనకోడలిగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఐశ్వర్య రాజేష్.. తెలుగులో రాంబంటు అనే సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించి ఆకట్టుకుంది. తర్వాత కోలీవుడ్లో పలు సినిమాలు చేసిన ఈమె.. తెలుగులో రాజేంద్రప్రసాద్ లీడ్ రోల్ పోషించిన కౌసల్య కృష్ణమూర్తి సినిమాతో నటిగా తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత వరల్డ్ ఫేమస్ లవర్, టక్ జగదీష్ ఇలా పలు చిత్రాలలో నటించి.. ఈ ఏడాది అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో వెంకటేష్ భార్యగా భాగ్యం పాత్ర పోషించి, మరింత పాపులారిటీ అందుకుంది.. ఈ ఒక్క సినిమా ప్రాంతీయంగా ఏకంగా రూ.300 కోట్ల కలెక్షన్స్ వసూలు చేసి రికార్డు సృష్టించింది. ఈ సినిమా సక్సెస్ తో పలు అవకాశాలు అందుకుంటుందని అందరూ అనుకున్నారు. కానీ ఎందుకో మళ్లీ అవకాశాలు తలుపు తట్టలేదు.. దీంతో పలు షాపింగ్ మాల్స్ ఓపెనింగ్ కి వెళ్తూ బిజీగా మారిన ఈమె అందులో భాగంగానే రకరకాల దుస్తులతో ఫాలోవర్స్ ను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. నిన్న మొన్నటి వరకు సాంప్రదాయంగా చీరకట్టులో కనిపించిన ఈమె ఇప్పుడు అందాలు ఆరబోస్తూ ఫ్యాషన్ కనబరుస్తూ అభిమానులను సైతం అలరిస్తోంది. తాజాగా బ్లాక్ అవుట్ ఫిట్ లో కనిపించిన ఐశ్వర్య రాజేష్ అందాలు ఆరబోస్తూ ఫోటోలు షేర్ చేయడంతో అమ్మడి అందానికి అభిమానులు ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా మన తెలుగు అమ్మాయిలు కూడా ఇప్పుడు ట్రెండ్ ఫాలో అవుతున్నారు అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఏది ఏమైనా ఐశ్వర్య రాజేష్ తాజాగా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.





# అమ్మ లుక్ ను రీ క్రియేట్ చేసిన నభా నటేష్.. ఎంత క్యూట్ గా ఉందో!







ప్రస్తుత కాలంలో హీరోయిన్లు చాలామంది తమ తల్లులకు సంబంధించిన చీరలను మళ్లీ రీ క్రియేట్ చేసి ధరిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా పెళ్లిళ్లకు తమ తల్లులు వారి పెళ్లిళ్లలో కట్టుకున్న చీరలకు.. ఇప్పటి ఆధునికతను జోడిస్తూ మరింత ట్రెండింగ్ గా మార్చేస్తున్నారు. ఇప్పటికే సమంత, నిహారిక ఇలా ఎంతోమంది హీరోయిన్స్ తమ పెళ్లిళ్ల సమయంలో తమ తల్లులు కట్టుకున్న చీరలను మళ్లీ రీ డిజైన్ చేయించి అందరినీ ఆకట్టుకున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు దివాళి సెలబ్రేషన్స్ లో భాగంగా ప్రముఖ హీరోయిన్ నభా నటేష్ కూడా తన తల్లి కట్టుకున్న చీరను మళ్లీ డిజైన్ చేయించి కట్టుకోవడం స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తోంది. ముఖ్యంగా తన తల్లి లుక్ ను రీ క్రియేట్ చేస్తూ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. అసలు విషయంలోకి వెళ్తే.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈమె.. ఈమధ్య పలురకాల ఫోటోలను షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా దీపావళి సందర్భంగా తన తల్లి కట్టుకున్న చీరను ఆమె కూడా ధరించి మరింత అందంగా ముస్తాబయింది. ఆధునికతకు తగ్గట్టుగా బ్లౌజ్ డిజైన్ చేయించుకున్న నభా నటేష్.. సింపుల్ జువెలరీతో అందంగా ముస్తాబయింది. జుట్టును ముడిపెట్టి.. దానికి పువ్వులు పెట్టి తన స్టైల్ ను మరింత అందంగా మార్చుకుంది. చేతిలో దీపాలు పట్టుకొని చాలా స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిచ్చింది నభా నటేష్. ఈ ఫోటోలను షేర్ చేయడమే కాకుండా ఈ దీపావళికి అమ్మ చీరను కట్టుకున్నాను.. అందరికీ హ్యాపీ దీపావళి అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. ఈ చీరలో తన అందంతో మరింత గ్లామర్ గా కనిపిస్తోంది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం నభానటేష్ షేర్ చేసిన ఫోటోలపై నెటిజన్స్ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది దీపావళి శుభాకాంక్షలు చెబుతుంటే.. మరికొంతమంది సూపర్ అని.. ఇంకొంతమంది నన్ను పెళ్లి చేసుకో అని ఇలా పలు రకాల కామెంట్లతో కామెంట్ బాక్స్ నింపేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో బాగా ఆకట్టుకుంటున్నాయి.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499